ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
30-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 272 పేజీలు: 14 వెల: 6.50

'మహా' ఎన్నికల్లో రాజుకుంటున్న అసమ్మతి
హెజ్బుల్లా అధినేతగా నయీం ఖాసిమ్ 5లో

# 'అక్రమ ఇసుక'పై కొరడా

### మద్యం ధరలు పెంచి అమ్మినా క్షమించం

## ఈ వ్యవహారాల్లో రాజకీయ జోక్యాన్ని సహించం

### ప్రజాప్రతినిధులు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మద్యం ధరలు పెంచి అమ్మినవారిపై ,ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు ఉంటాయని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఈ విషయంలో రాజకీయ జోక్యాలను సహించేది లేదన్నారు.ప్రజా ప్రతినిధి,మంత్రులు,ఇతర నాయకులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.మద్యం ధరలు, ఇసుక లభ్యత సరఫరాలపై అధి కారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్షను నిర్వహించారు. కొత్త మద్యం పాలసీ అమలు విధానాన్ని ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు. మద్యం ధరల విషయంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి. మద్యం షాపుల్లో ఎవరైనా ఎంఆర్‌పి ధరలకు మించి ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా ఉపేక్షించవద్దని అధికారులకు సీఎం ఆదేశించారు. ఎంఆర్పికి మించి మద్యం అమ్మకాలు జరిపినట్లు రుజువైతే మొదటిసారి అయితే రూ.5 లక్షలు ఫైన్ వేయాలని తురువాత కూడా తప్పు చేస్తే సదరు షాపు లైసెన్స్ రద్దు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్ట్ షాపులను అనుమతించవద్దని అధికా రులకు తెలిపారు. లిక్కర్ షాపుల యజమానులు ఎవరైనా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ వారిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. బెల్ట్ షాపులకు మద్యం అమ్మే లిక్కర్ షాపులకు మొదటిసారి తప్పు చేస్తే రూ.5లక్షలు అపరాధ రుసుము విధించాలని మళ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే వారి లైసెన్స్ రద్దు చేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మద్యంపై కఠినంగా ఉండాలన్న సీఎం ఎన్‌డిపిఎల్ రాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశం. ఆదేవిధంగా ఐడి లిక్కర్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి . ప్రతి షాపులో సిసి కెమేరాలు ఉండేలా చూడాలని ఫిర్యాదుల కోసం ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశం. ఈ రెండు వ్యవస్థల పర్యవేక్షణకు సెంట్రల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం. ప్రతి షాపు వద్ద మద్యం ధరల పట్టిక తప్పకుండా ఉండేలా చూడాలని ఆదేశం. మదనయం షాపుల వద్ద ఆకిస్మిక తనిఖీలు, మద్యం అక్రమ నిల్వలపై దాడులు చేయాలని సూచన. అనంతరం ఇసుక లభ్యత సరఫరా అంశాలపై తాజా పరిస్థితిని వివరించిన అధికారులు. ఇసుక లభ్యత పెంచాలని, అన్ని రీచ్‌ల నుంచి ఇసుక సులభంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం. పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక కూడా తరలిపోవడానికి వీల్లేదని అధికారులకు స్పష్టం చేసిన సీఎం. ఇసుక విషయంలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే మొదటగా సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్న సీఎం. ఇసుక విషయంలో తప్పులు జరిగితే ముందుగా అధికారులపైనే చర్యలు ఉంటాయని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి. మద్యంపాలసీ ఇసుక విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉందని, దాన్ని క్షేత్ర స్థాయి వరకు సక్రమంగా అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధి >>2




మంగళవారం న్యూఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ కొత్తపథకాన్ని ప్రారంభించి లబ్ధిదారుకు కార్డు అందచేస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో ఆరోగ్యమంత్రి జెపి నడ్డా తదితరులు

### వృద్ధుల ఆరోగ్యానికి

## రూ.5లక్షల కొత్తపథకం

### ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యబీమా పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

### 70యేళ్లు పైబడిన వారికి వర్తింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయుష్మాన్‌భారత్ హెల్త్ బీమా పథకాన్ని ఢిల్లీ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు అమలు చేయడం లేదనిప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆక్షేపణ వ్యక్తం చేసారు.ఆయుష్మాన్‌భారత్ స్కీమ్‌ను 70 యేళ్ల వయో పరిమితికి తాము విస్తరించిన >>2




అటవీ శాఖ యాంటీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం విడుదల చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తదితరులు

# వేటాడితే కఠిన చర్యలు

### వన్య ప్రాణులను కాపాడుదాం

### అటవీ అధికారులు నిఘా పెంచాలి

### డిప్యూటీ సీఎం పవన్

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వన్య ప్రాణులను వేటాడడం చంపడం అక్రమ రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల హెచ్చరించారు. అడ వులను సంరక్షించడం, వన్యప్రాణులను కాపా డటం మనందరి బాధ్యత. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుధైక కుటుం బమన్నారు. భూమ్మీద మనతో పాటు సహజీ వనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదుల పట్ల కరుణ చూపాలని, వాటికి మన లాగే బతికే హక్కు ఉందన్నారు. తన క్యాంపు కార్యాలయంలో వన్యప్రాణాల సంరక్షణ కోసం అటవీశాఖలోని యాంటీ పోచింగ్ సెల్ రూపొం దించిన పోస్టర్‌ను విడుదల చేశారు. వన్య ప్రాణుల వేట, అక్రమ రవాణా సమాచారం ఉంటే యాంటీ పోచింగ్ సెల్‌కు తెలిపేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్య ప్రాణులను వేటా డడం, చంపడం, అక్రమ రవాణా చేయడం నిషేదం, ఎవరైనా వన్యప్రాణులను వేటాడటం. అటవీ సంపదన నాశనం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇది మంచి ప్రభుత్వం బాధ్యతగల ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నుంచి ప్రభుత్వం తో పాటు బాధ్యత గల ప్రభుత్వం. ముఖ్యంగా అటవీశాఖ అధికారుల విధులకు కట్టుబడి ఉన్నారు. చిత్తూరు జిల్లాకౌండిన్య అభయారణ్యంలో ఇటీవల >>2

### 32 మంది డిప్యూటీ

## కలెక్టర్ల బదలీ

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో భారీగా డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభు త్వం బదిలీ చేసింది. ఈ మేరకు 32 మందిని బదిలీ చేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్త ర్వులు జారీ చేశారు. మొత్తం ఏడుగురు డిప్యూ టీ కలెక్టర్లకు ఏపీ సీఆర్డీఏలో పోస్టింగ్ ఇచ్చారు. ప్రోటోకాల్ డైరెక్టర్‌గా టి.మోహన్ రావును నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పి. రచనను నియమిం చారు. శ్రీకాళహస్తి దేవాలయం ఈవోగా టి.బాపిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏపీ శిల్పారామం సొసైటీ సీఈఓగా వి.స్వామినాయుడును నియమించారు. సీసీ ఎల్‌ఏ సహాయ కార్యదర్శిగా డి.లక్ష్మా రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

### విజయవాడలో ఈవెంట్ డ్యాన్సర్

## అనుమానాస్పద మృతి

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** నగరంలోని అజిత్ సింగ్‌నగర్‌లో ఈవెంట్ డ్యా న్సర్ అనుమానస్పద స్థితిలో మృతిచెందారు. మృతురాలిని బంటుపల్లి వెంకటలక్ష్మిగా గుర్తించారు. ఆమె కాకినాడ నుంచి వచ్చి గత కొంతకాలంగా విజయవాడలో ఉంటున్నారు. అద్దెకు ఉంటున్న ఇంట్లోనే ఉరి వేసు కున్న స్థితిలో వెంకటలక్ష్మి మృతదేహం కనిపించింది. శరీరంపై గాయాలు ఉండ >>2



మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# గవర్నర్‌తో ముఖ్యమంత్రి భేటీ

### రేపటి నుంచి అమలయ్యే దీపం పథకం, బడ్జెట్ సమావేశాలపై గవర్నర్‌తో చర్చించిన సిఎం చంద్రబాబు

### గవర్నర్ సతీమణి ఆరోగ్యంపై పరామర్శించిన సిఎం దంపతులు

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నగర శివారుల్లోని ఉండవల్లి నుంచి రాజ్‌భవన్‌కు ఈ సాయంత్రం తరువాత సీఎం చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరితో కలిసి చేరుకున్నారు. ఆ సందర్భంలో రాజ్‌భవన్ అధికారులు వారికి స్వాగతం పలికారు. అనం త రం వారిని గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సం దర్భం గా గవర్నర్ సతీమణి సమీరా ఆరోగ్యపరి స్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు అడిగి తెలుసుకున్నారు.ఆమె తర్వగా కొలుకోవా లని ఆకాంక్షించారు.ఆ తరువాత ఇరువురు బేటీ అయ్యారు. ఈ క్రమంలో వారిద్దరి నడుమ పలు అంశాల ప్రస్తావనకు వచ్చాయి. ఏపీలో ఈ నెల 31 నుంచి దీపం పథకం ఆరంభమవుతుంది. వచ్చేనెల 2వ వారంలో ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి.ఈ సమావేశాల్లో పూర్తి స్దాయి ఆర్ధిక ప్రణాళికను ప్రభుత్వం ప్రవే శపెట్టడంతోపాటు పలు కీలక నిర్ణయాలు తీసు కోనున్నది.రాష్ట్రంలో ఉచిత ఇసుక, మద్యంపాలసీ అమలుల్లోకి వచ్చాయి. వీటితోపాటు పలు కీలక నిర్ణయాలు ప్ర >>2



అమెరికాలో సత్యనాదెళ్లతో మంత్రి నారా లోకేశ్

# మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్లతో మంత్రి నారా లోకేశ్ భేటీ

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్ మైక్రోసాఫ్ట్‌సీఈవో సత్యనాదెళ్లతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ నైపుణ్యాబివృద్ధి అం శాలపై ఆయనతో చర్చించారు. రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు సాంకేతిక సహకారం అం దించాలని లోకేశ్ కోరారు. అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తీర్చి దిద్దేందుకు సహకరించాలని ప్రతిపాదించారు. ఏపీని సందర్శించాలని ఈ సందర్భంగా సత్య నాదెళ్లను లోకేశ్ ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లా డుతూ సాఫ్ట్‌వేర్‌తో పాటు క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ రంగాల్లో మైక్రోసాఫ్ట్ సంస్థ గ్లోబల్ లీడర్‌గా ఉందన్నారు. ఈ ఏడాది అక్టోబర్‌కు మైక్రోసాఫ్ట్ 3.1 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఉందని తెలిపారు. 2023లో మైక్రో సాఫ్ట్ 211.9 బిలియన్ డాలర్ల ఆదాయం ఆర్జిం చిందన్నారు.

# ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభం

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కోసం బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఆధార్, రేషన్ కార్డు ఉన్న ప్రతి గ్యాస్ వినియోగ దారుకు రూ.851 రాయితీ రానుంది.

నాలుగు నెలలకొక సిలిండర్ చొప్పున ఏటా 3 ఉచిత సిలిండర్లు పంపిణీ చేయనున్నారు. వినియోగ దారుడు చెల్లించిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ అవుతుంది. నవంబర్, డిసెంబర్ , జనవరి , ఫిబ్రవరి, మార్చి నెలలకు మొదటి సిలిండర్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం ఈ నెల 31 నుంచి ప్రారంభం కానుంది.

# సమస్యను నాబిడ్డలే పరిష్కరించుకొంటారు..

### వారిని రెచ్చగొట్టకండి.. అన్యాయం జరిగిన బిడ్డ వైపు ఉండడం తల్లిగా నా ధర్మం, సామాజిక మాధ్యమాల్లో కల్పిత కథలు రాయకండి

### వైఎస్సార్ అభిమానులకు విజయమ్మ బహిరంగలేఖ



**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** "రెండు చేతులు ఎత్తి మనవి చేస్తున్నా మీ అం దరికి, మీ ఆడబిడ్డగా విజ్ఞప్తి చేస్తున్నా, దయ చేసి ఈ కుటుంబం గురించి,నా పిల్లల గురించి తక్కువ చేసి మాట్లాడవద్దని కోరుతున్నా, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో కల్పిత కథలు రాయవద్దు,దూషణలు చేయవద్దు,ఈ కుటుంబం మీద నిజమైన ప్రేమ ఉంటే, ఇం తకంటే ఎక్కువ మాట్లాడవద్దు, నీటి కన్నా రక్తం చిక్కనైనది" అంటూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సతీమణి వైఎస్సార్ అభిమానులకు బహిరంగ లేఖ రాసారు. నా కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో అర్ధం కావట్లేదని లేఖలో విజ యమ్మ పేర్కొన్నారు, జరుగుతున్న సంఘట నలు చూస్తుంటే చాలా చాలా బాధవేస్తోం దన్నారు.జరగకూడనివన్నీ నా కళ్ళ ముందే జరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఎవ్వరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు మాట్లాడుతు న్నారు. రాజశేఖర్‌రెడ్డిని ప్రేమించే ప్రతి హృద యానికి,ఈ కుటుంబాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రతి ఒక్కరికి మీ విజయమ్మ చేస్తున్న అభ్యర్ధన,ఇప్పుడు జరుగుతున్న సంఘటలను చూస్తుంటే మనసుకు చాలా,చాలా బాదేస్తుంది. ఇంటిగుట్టు,వ్యాధి రట్టు అని పెద్దలంటారు. తెరిచిన పుస్తకం అని రాజశేఖరరెడ్డి ఎప్పుడు అనే వారు. అయితే ఇలా కాదు, చెప్పాలంటే రాజశే ఖరరెడ్డి,నేను,నా పిల్లలు చాలా సంతోషంగా ఉండే వాళ్ళం.,నా కుటుంబానికి ఏ దిష్టి తగి లిందో నాకు అర్ధం కావడం లేదు.నేను అడ్డు కోవడానికి ఎంత ప్రయత్నించినా, జరగకూడనివి అన్ని నా కళ్ళ ముందే జరిగిపోతున్నాయి. మా కుటుంబం గురించి ఎవ్వరికి తోచింది వాళ్ళు మా ట్లాడుతున్నారు. అబద్దాల పరంపర కొనసాగు తుంది. తెలిసి కొంత,తెలియక కొంత మాటా డుతున్నారు.అవి ఎక్కడెక్కడికోపోతున్నాయి, ఇవి కొనసాగకూడదు, నా పిల్లలిద్దరికి కాదు,చెప్పా లంటే రాష్ట్రానికి కూడా ఇది మంచిది కాదు, నేను మీ ముందుకు ఈ విషయంగా రాకూడదను కున్నా,అయినా రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కుటుంబం గురించి తప్పుగా మాట్లాడే వారందరిని ఒకటి అడుగుతున్నా,ఈ కుటుం బాన్ని ప్రేమించిన వారు మీరు,మా జీవితంలో మీరందరూ భాగమనుకుం టున్నాను,ఇది రాజశేఖరరెడ్డి కుటుంబం >>2

# వెలిగొండ త్వరలో పూర్తి

### ప్రాజెక్టు మొదటి, రెండు టన్నెల్స్‌ను పరిశీలించిన మంత్రి రామానాయుడు



మంగళవారం వెలిగొండ ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, తదితరులు

**పెద్దదోర్నాల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** వెనుకబ డిన ప్రాంతాల జీవనాడి, దుర్భిక్ష ప్రాంత వరప్ర సాదిని శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి సాగు, తాగునీరంది స్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం కొత్తూరు సమీపంలోని వెలి గొండ ప్రాజెక్టు మొదటి, రెండు టన్నల్స్‌ను మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒం గోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట >>2

### ఎంపి మిధున్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**విజయవాడ.అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నేత,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పుంగనూరు అల్లర్ల కేసులో ఆయన కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిం ది. రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన మిథున్‌రెడ్డి పిటిషన్ లను హైకోర్టు విచారించింది.ఈ రెండు కేసుల్లో ఆయనతోపాటు మరో అయిదుగురికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పును వెలువరిం చింది.ఇకవారిపై ఎటువంటి చర్యలకు ఉపక్రమిం చవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

**ముంబాయి నటి జత్వాని కేసులో నిందితుడు విద్యాసాగర్‌ను కస్టడీ కోరిన పోలీసులు:** ముం బాయి నటి జత్వాని కేసులో కీలక నిం దితునిగా ఉన్న కుక్కల విద్యాసాగర్‌ను >>2



మంగళవారం వెలిగొండ ప్రాజెక్టు వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంత్రి రామానాయుడు

# వెలిగొండ త్వరలో పూర్తి

>> శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, మార్కాపురం, సంతనూతలపాడు, కనిగిరి, గిద్దలూరు, కందుకూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, కందుల నారాయణరెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఏపీ టూరిజం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ పర్యాటక అభివృద్ధి శాఖ సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకరన్, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల టీడీపీ ఇన్‌ఛార్జీలు లక్ష్మీ, గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, చీఫ్ ఇంజనీరింగ్ శ్యాంప్రసాద్, ఎస్ఈఈ అబూతాలింలు కలిసి మంగళవారం వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి పర్యటించారు. అక్కడ నుండి నేరుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, కలెక్టర్ తీవ్రమైన ఎండలో మోటారు సైకిళ్లపై రెండున్నర కిలోమీటర్లు ప్రయాణించి ఇటీవల కురిసిన వర్షాలకు కడప రాజుపాల్లె వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ గట్టు వద్ద కోతకు గురైన ప్రదేశం వద్దకు చేరుకున్నారు. కోతకు గురైన ఫీడర్ మెయిన్ కాలువను పరిశీలించి మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తయినట్లు రైతులను మోంస చేశారని, వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేస్తున్నామన్న భ్రమ కల్పించిన రోజును చూస్తే నిర్వాసితులను ప్రారంభోత్సవం రాకుండా నిర్వాసితులకు నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేసి వెలిగొండ ప్రాజెక్టును నిర్వీర్యం చేశాడన్న దానికి ఉత్తుత్తి ప్రారంభోత్సవమే నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం లాగా మోసం, దగా లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వెలిగొండ ప్రాజెక్టును త్వరలో పూర్తి చేసి సాగు నీరు, తాగునీరు అందించేందుకు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఒక రోడ్ మ్యాప్‌ను తయారు చేసుకుని ఎన్ని రోజులకు పనులు పూర్తి చేసుకోగలుగుతాం, ఎన్ని నిధులు అవసరమవుతాయి అనే విషయాలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాడుకి నివేదించి పనులు ఎంత త్వరగా పూర్తి చేయాలో అంత త్వరగా పూర్తి చేసి సాగు, తాగునీరు అందించడానికి సిద్దంగా ఉన్నామని మంత్రి వివరించారు. ఫీడర్ కాలువ ఏడు ఎనిమిది ప్రదేశాల్లో గండ్లు పద్దాయని, నిర్వాసితులకు సుమారు 900 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉన్న గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిర్వాసితులకు చెల్లించలేదని మాయమాటలతో ప్రాజెక్టు పూర్తయిందని ప్రారంభోత్సవం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ పనులను మిగిలిపోయిన పనులు పెండింగ్ పనులు పూర్తి చేయాలంటే మరో రెండు సంవత్సరాలు కూడా పడుతుందని, ఈ పనులు పూర్తి చేయకుండానే నీరు వదిలితే ఫీడర్ కాలువ మరి కొన్ని గండ్లు పడటమే కాక దిగువ భాగం నున్న గ్రామాలకు ప్రమాదం ఏర్పడుతుందని, అందుకే వెలిగొండ ప్రాజెక్టులో ఉన్న అన్ని పెండింగ్ పనులు, ఫీడర్ కాలువ పనులు, స్ట్రక్చర్ పనులు గురించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామని ఉద్ఘాటించారు. ఐదేళ్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వెలిగొండ ప్రాజెక్టు అడుగు ముందుకు వేయలేదని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏటికేడు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని ప్రజలను నమ్మబలికిస్తూ తన ఐదేళ్ల పాలనను వెల్లదీసుకొనిపోయాడని, పనులు మాత్రం చేయకుండా యధాతథంగా ఉంచి పోయాడని వివరించారు.

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజ నేయస్వామి మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రజల రైతుల ఆశాజ్యోతి అయిన వెలిగొండ ప్రాజెక్టును పోలవరం తర్వాత ప్రాజెక్టుగా గుర్తించడం జరిగిందని, మొన్న వరదలప్పుడు బుడమేరు వద్ద స్వయంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గర ఉండి గండ్లు పూడ్చారు. ఈ ప్రాజెక్టును కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

# 'అక్రమ ఇసుక'పై కొరడా

>> కారులపై ఉందన్న ముఖ్యమంత్రి. ప్రజల జేబులు గుల్ల చేసేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించాల్సిన పనిలేదని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఈ ఇసుక,మద్యం అంశాలపై నిఘా ఉంచాలన్నారు.వీటిపై సమీక్షలకు అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. ఇసుక విషయంలోతప్పులు జరిగితే అధికారుల పైనే ముందుగా చర్యలు తీసుకుంటామని ఉల్లంఘనలకు వారే బాధ్యత వహించాలని చంద్రబాబు తేల్చిచెప్పారు. ఇసుక లభ్యత పెంచండి రీచ్‌ల వద్దకు సులభంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయండి. పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక కూడా వెళ్లడానికి వీల్లేదు. ఇసుక, మద్యం విధానాల్లో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉంది. ఇది క్షేత్రస్థాయి వరకు సక్రమంగా అమలయ్యేలా చూడాలి. ప్రజల జేబుల్ని గుల్ల చేసేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించొద్దు అని చంద్రబాబా సూచించారు. వీటి పర్యవేక్షణకు త్వరలో సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు.

## వృద్ధుల ఆరోగ్యానికి రూ.5లక్షల కొత్తపథకం

>> ప్పటికీ ఉచిత చికిత్స అందనందుకు ఢిల్లీ, బెంగాల్ వయోవృద్ధులకు ప్రధాని క్షమాపణలు చెప్పారు. 70 ఏళ్లపైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్యబీమా సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా మంగళవారం ఈపథకాన్ని ప్రధానిమోడీప్రారంభించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను చిన్నారుల వ్యాక్సినేషన్‌కు ఉద్దేశించినయూవిన్ పోర్టల్‌కూడా మోడీప్రారంభించారు. ఆయుష్మాన్ భారత్‌లో బెంగాల్, ఢిల్లీ ప్రభుత్వాలుచేరలేదని, రాజకీయ వృత్తికి సంబంధించి, అడ్డుగోడల కారణంగా ఆరాష్ట్రాల్లో అనారోగ్యంతో ఉన్నవారికితాను సేవచేయలేకపోతున్నట్లు తెలిపారు. సొంతప్రజల ప్రయోజనాలను రాజకీయాలకోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవుపలికారు. వైద్యచికిత్సలకోసం ఇళ్లు,భూములు నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేదప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యంచేయించుకోలేని నిస్సహాయతనుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచననుంచే ఆయుష్మాన్‌భారత్ పథకం పుట్టిందని చెప్పారు. ఈ పథకం ద్వారా పేదలకు ఐదు లక్షలవరకూ ఉచి తవైద్యం అందుతున్నదని ఆరుకోట్లకుపైగా దేశప్రజలు ప్రయోజంన పొందుతారని వివరించారు. కుటుం బంలో 70కి పైబడిన వారు ఇద్దరుంటే వారికి 50శాతం చొప్పున ప్రయోజనం అందుతుందని అన్నా రు. సిజిహెచ్‌ఎస్,ఎక్స్‌సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ, హెల్త్‌స్కీం, ఆయుష్మాన్ సెంట్రల్‌ఆర్మ్‌డ్ పోలీస్ ఫక్షర్స్ పథకాలకింద ఉన్నవయోవృద్ధులు వాటిని కానీ ఎబిపిఎంజెఏవైనిగాని ఎంచుకోవచ్చని ప్రైవేటు వైద్య ఆరోగ్యబీమా, కార్మికరాజ్యబీమా కిందప్రయోజనంపొందుతున్నవారు ఈప్రయోజనం పొందవచ్చన్నారు.

## వేటాడితే కఠిన చర్యలు

>> చిరుత పులిని చంపిన నిందితులను మూడు రోజుల్లో పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. అలాగే పల్నాడు జిల్లాలో అరుదైన జంతువును చంపిన నిందితులను వ్యవధిలో అదుపులోకి తీసుకున్నారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా వన్యప్రాణులను వేటాడినా, చంపినా, అక్రమ రవాణాకు పాల్పడినా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురండి. 18004255909 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించండి. అలాగే అటవీ సంపదను నాశనం చేసినా అక్రమ మైనింగ్‌కు పాల్పడిన అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్, చిరంజీవ్ చౌదరి, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎ.కె. నాయక్, శరవణన్, రాహుల్ పాండే శాంతిప్రియ పాండే తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం సీఎం చంద్రబాబును కలిసిన భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్

# సీఎం చంద్రబాబును కలిసిన కపిల్‌దేవ్

## గోల్ఫ్ కోర్టు ఏర్పాటుపై ఇరువురి మధ్యచర్చ

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ఏపీఊ అధ్యక్షుడు, విజయవాడడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి ఉండవల్లిలో సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ కోర్టు ఏర్పాటుపై చర్చించారు. సమావేశం అనంతరం కపిల్ దేవ్ మీడియాతో మాట్లాడారు. క్రీడలపై సీఎం చంద్రబాబు చాలా ఆసక్తిగా ఉన్నారు. గోల్ఫ్ గురించి ప్రత్యేకంగా చర్చ మా మధ్య జరిగింది. ఇండియన్ గోల్ఫ్‌కు అధ్యక్షుడిగా ఉన్నా. ఎక్కడ భూమి ఇస్తారనేది ప్రభుత్వానిదే నిర్ణయం. స్పోర్ట్స్ సిటీ ఇస్తే చాలా సంతోషిస్తా అని కపిలన దేవ్ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు తమ అభ్యర్ధన పట్ల అత్యంత ఉత్సాహాన్ని చూపించారన్నారు. చంద్రబాబు గోల్ఫ్ విషయంలో తమకు హామీ కంటే ఆశీస్సులు అందించారన్నారు. రాష్ట్రంలో గోల్ఫ్ గురించి ముందుగా విస్తృత ప్రచారం చేస్తామన్నారు.అనంతపురం అమరావతి విశాఖలో గోల్ఫ్‌కోర్సులు పెడతామని కేశినేని చిన్న తెలిపారు. ఏపీ అంబాసిడర్‌గా ఉండాలని కపిల్‌దేవ్‌ను కోరాం. రాష్ట్రంలో గోల్ఫ్ అభివృద్ధి చేయాలనే యోచనలో ఉన్నామన్నారు. గోల్ఫ్ డ్రైవింగ్‌కు రేంజ్ లు సిద్దం చేస్తాం. తదుపరి సమావేశాల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ఏపీ క్రీడాకారులు అంతర్జాతీయంగా ఆడేలా చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాకారులను వెలికి తీస్తాం అని తెలిపారు. అంతకు ముందు ప్రత్యేక విమానంలో విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కపిల్‌దేవ్‌కు విజయవాడ ఎంపి కేశినేని చిన్ని స్వాగతం పలికారు.

## అనుమానాస్పద మృతి

>> ఉండటంతో స్థానికులు హత్యగా భావిస్తున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

## హైకోర్టులో ఊరట

>> వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీ సులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఆ మేరకు వారు కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేసారు.పిటిషన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీకరించింది,.ఈ కేసులో కీలక సమాచారాన్ని నిందితుడి వెల్లడించాల్సి ఉందని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు.అతన్ని కస్టడీలో ఉంచి విచారించేందుకు అనుమతిని కోరారు.

## గవర్నర్‌తో ముఖ్యమంత్రి భేటీ

>> భుత్వం తీసుకుంటుంది.ఈ అంశాలన్నింటిని సీఎం చంద్రబాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.విజయవాడలో దాదాపు పూర్తి వరద సహాయక చర్యలను అందించిన విషయాన్ని వివరించారు.కేంద్రం నుంచి రాజధాని అమరావతి, పునర్ నిర్మాణ పనులకు,పోలవరం ప్రాజెక్టుకు అందుతున్న సహకారాన్ని గురించి సీఎం చంద్రబాబు గవర్నర్ వద్ద ప్రస్తావించారు.సీఎం చంద్రబాబుకు గవర్నర్‌కు జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ దీపావళి శుభాకాంక్షలను తెలిపారు.సీఎం చంద్రబాబుకుడా ఆయనకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.గవర్నర్‌ను సీఎం చంద్రబాబు సముచిత రీతిన సత్కరించి జ్ఞాపికను అందించారు.

# ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలి

## పులికాట్ ముఖద్వారం పూడికతీతకు చర్యలు

## 2025నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు

## తిరుపతిలో మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుపతి,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని, రెండూ అబివృద్ధిచెందాలని సూచనల మేరకు అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్రరెవెన్యూ మంత్రి, తిరుపతిజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ నిర్దేశం చేశారు. తిరుపతి జిల్లాలో పులికాట్ సరస్సుముఖద్వారం పూడికతీత పనులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో గంజాయి అనే పదం వినపడకూడదని, తిరుపతి జిల్లాలో ఇదే నినాదంతో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ అంశంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రజలపై భారం పడిందని, ఇప్పటి ప్రభుత్వం భారం మోపకూడదనే ఆలోచన చేస్తోందన్నారు. 2025నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లుభవనాలశాఖ రోడ్లను తయారుచేయాలని ప్రణాళికలు రూపొందించామన్నారు. తిరుపతి జిల్లాలో అధికారులు సమన్వయంతో, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలన్నారు. ఇన్‌ఛార్జిమంత్రి హోదాలో అనగాని మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, సంయుక్తకలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి నగర కమిషనర్ మౌర్య, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్,జిల్లా



ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా అభివృద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేద్దామని మంత్రి అనగాని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లాను అతిధ్యరంగం, పర్యాటక పరంగా మరింత అభివృద్ధిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక ఇసుక విధానంలో ప్రభుత్వం పారదర్శకంగా ఉందని, లాబాలు వచ్చే అవకాశం ఉన్నా ప్రజలకు ఉచితంగా అందించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమాన్నారు. ఇసుక రవాణాలో ఎవరూ కూడా జోక్యం చేసుకోవద్దని సూచించారు. ఇసుకను తీసుకెళ్ళడానికి ఎలాంటి అభ్యంరాలు లేవని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పనిచేస్తే ముఖ్యమంత్రి ఆశయాలకు మనవంతు సహకారమందిస్తామన్నారు.

## సమస్యను నాబిడ్డలే పరిష్కరించుకొంటారు..

>> రాజశేఖరరెడ్డికి మేము ఎంతో మీరు కుడా అంతే, ఆయన మమ్మల్ని ఏలా ప్రేమించారో .మిమ్మల్ని అంతగానే ప్రేమించారు.మీరు ఇంత కంటే ఎక్కువగా మా కుటుంబాన్ని ప్రేమించారు.ఆదరించి అక్కున చేర్చుకున్నారు.అది నేను ఎన్నటికి మరిచిపోలేను. ఇందుకు జన్మంతా మీకు రుణపడి ఉంటూ,హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.ఇటీవల వైవీ సుబ్బారెడ్డి,విజయసాయిరెడ్డి తదితరులు మాట్లాడుతున్నది,వాళ్ళు ప్రేమించే వైఎస్సార్ గురించేనని మరిచారు.తీస్తున్నది ఆయన కుటుంబ పరువు అనే స్పృహ లేకుండా ఎన్నో అసత్యాలు చెప్పారు.ఆయన బతికి ఉండగానే ఆస్తులు పంచేసారన్నారు.ఇది అవాస్తవం,. వైఎస్సార్ పిల్లలు ఇద్దరు పెరుగుతున్న రోజుల నుంచి ఆస్తులు పాప పేరు మీద, అలాగే కొన్ని ఆస్తులు జగన్ పేరు మీద పెట్టారు, అది ముమ్మాటికి ఆస్తులు పంచడం కాదు,. వైస్సాఆర్ బతికి ఉండగానే షర్మిలకు ఆస్తులు ఇచ్చారంటూ ఓ లిస్ట్ చదివారు.అలాగే జగన్ పేరు మీద పెట్టిన ఆస్తులు లిస్టు చదివి ఉండాల్సిందన్నారు.కొన్ని ఆస్తులు బిడ్డలు ఇద్దరి పేరు మీద పెట్టారు, విజయసాయిరెడ్డి ఆడిటర్‌గా ఉన్నారు.అన్ని ఆయనకు తెలుసు.వైవీ సుబ్బారెడ్డి తమ ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం పెట్టారు.వైఎస్సార్ చివరి రోజుల్లో జగన్ ఆయనకు ఇచ్చిన మాట " నాన్నా, నీ తరువాత ఈ లోకంలో పాప మేలు కోరే వారిలో నేను మొదటి వాడిని, అని చెప్పింది నిజం అన్నారు." నాలో నాతో వైఎస్సాఆర్" అనే పుస్తకంలో ఈ విషయం ఎప్పుడో రాసాను, విజయవాడలో నా సమక్షంలో ఆస్తుల్లో ఇవి జగన్‌కి,ఇవి పాపకు అనుకున్నాం,చ2019లో రాసిన ఒప్పంద పత్రమే ఇది.,ఇది జగన్ నోటితో చెప్పి,రాసిన ఎంవోయునే ఇది అన్నారు.పాపకు హక్కు ఉంది కాబట్టే రూ.200కోట్లు డివిడెంట్లు ఇచ్చాడు.ఒప్పంద పత్రాన్ని అనుసరించి అటాచ్‌మెంట్‌లో లేవు కాబట్కేట సరస్వతి షేర్స్ 100శాతం, ఎలహంక ప్రాపర్టీలో 100శాతం పాపకు వెంటనే ఇస్తానని జగన్ మాట ఇచ్చి సంతకం పెట్టాడు.అటాచ్‌మెంట్‌లో లేని ఆస్తుల విషయంలో పాపకు అన్యాయం జరిగింది.పాప బాగానికి వచ్చిన భారతీ సిమెంట్స్, సాక్షి మీడియా. వైఎస్సాఆర్ ఇల్లు ఇలాంటివి కేసులు తరువాత ఇవ్వాల్సి ఉంది.209 వరకు కలిసే ఉన్నాం.పాపను వ్యాపారంలో ఇన్వాల్వ్ చేయలేదు.తల్లిగా అన్యాయం జరిగిన బిడ్డ వైపు ఉండటం నా విధి,ధర్మం, నా బిడ్డలు ఇద్దరు వారి సమస్యను వారే పరిష్కరించుకుంటారు. 'మీ రేవ్వరు నా బిడ్డలను రెచ్చగొట్టవద్దు., నేను నమ్మిన దేవుడు నా బిడ్డల సమస్యలను పరిష్కరిస్తాడని నమ్ముతున్నారు.నా బిడ్డలిద్దరు సమాధాన పడతారన్న నమ్మకాన్ని విజయమ్మ తన లేఖలో స్పష్టం చేసారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 29/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 351995
2nd Prize Rs.7000/- 08152
3rd Prize Rs.3500/-
12128 16036 43308 44009 49793
55398 67930 69466 85586 99983
4th Prize Rs.200/-
0188 0333 2830 2849 3059
3145 4407 4422 5784 6789
5th Prize Rs.100/-
0491 0879 1637 1702 1713
2621 3152 3957 5969 9742
6th Prize Rs.50/-
0006 1522 3438 4992 6857 8726
0099 1627 3514 5073 6968 8758
0140 1829 3749 5129 6973 8768
0364 2002 3898 5204 6999 8833
0504 2037 4179 5218 7063 8853
0674 2049 4311 5363 7208 8894
0700 2055 4480 5613 7360 8934
0754 2173 4539 5686 7631 8968
0768 2273 4541 5840 7860 9133
1062 2301 4563 6052 7867 9136
1124 2416 4592 6207 7912 9154
1165 2521 4637 6360 8116 9178
1254 2650 4701 6371 8411 9249
1350 2676 4722 6403 8423 9497
1416 2727 4786 6540 8438 9781
1506 2903 4836 6625 8557
1507 3357 4920 6741 8690

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 814124
2nd Prize Rs.7000/- 23326
3rd Prize Rs.3500/-
03664 14046 27921 51537 56063
79145 81210 85410 91760 98858
4th Prize Rs.200/-
0459 0672 1423 2993 3042
4226 6457 6835 7001 7973
5th Prize Rs.100/-
0281 1805 1851 2327 2452
4285 4617 5940 7710 8948
6th Prize Rs.50/-
0220 2118 3415 5574 7620 9026
0235 2304 3505 5603 7657 9072
0365 2316 3547 5608 7669 9153
0375 2345 3774 5732 7691 9396
0455 2448 3949 5819 7845 9474
0473 2500 4239 5845 7877 9493
0668 2541 4502 5933 8124 9532
0690 2627 4518 5942 8175 9570
0910 2672 4638 6090 8198 9682
1045 2685 4741 6164 8254 9794
1186 2742 4743 6418 8339 9818
1240 2899 4794 6788 8369 9830
1252 2953 4926 6802 8428 9882
1297 3050 5089 7134 8551 9936
1469 3083 5114 7262 8676 9938
1547 3199 5431 7394 8717
1822 3214 5486 7513 8950

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 378723
2nd Prize Rs.7000/- 16374
3rd Prize Rs.3500/-
12521 17574 18876 24102 43359
51817 61011 75117 81701 83013
4th Prize Rs.200/-
1124 1736 3250 3676 5216
6029 6580 7352 7389 9084
5th Prize Rs.100/-
0005 1900 5085 5149 6446
7737 7987 8340 8607 9048
6th Prize Rs.50/-
0032 1619 3101 5264 7444 8783
0080 1630 3102 5273 7464 8844
0090 1800 3191 5394 7476 8859
0179 1842 3377 5663 7599 8881
0584 1922 3468 5700 7775 8885
0723 2031 3520 5703 7920 8914
0732 2089 3528 5782 8017 9207
0815 2097 3608 6176 8083 9220
0942 2100 3656 6330 8253 9356
0996 2298 3899 6430 8275 9508
1073 2333 3983 6564 8346 9544
1129 2417 4124 6679 8373 9566
1231 2539 4347 6807 8374 9811
1323 2749 4791 6884 8504 9865
1359 2980 4802 7173 8591 9927
1570 3040 5106 7335 8621
1575 3081 5124 7344 8709

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 763182
2nd Prize Rs.7000/- 60971
3rd Prize Rs.3500/-
05982 07795 25743 27715 45080
76205 89333 89650 94986 99367
4th Prize Rs.200/-
0897 1216 2473 2757 3204
6143 7005 8015 8163 9566
5th Prize Rs.100/-
2745 3366 4093 4673 5098
5969 6710 7080 7427 9454
6th Prize Rs.50/-
0021 1435 3590 5283 7400 8887
0166 1705 3629 5305 7425 8897
0224 1999 3901 5453 7496 8986
0252 2013 3952 5594 7620 9003
0384 2042 3979 5607 7708 9130
0560 2365 4075 5670 7736 9131
0735 2406 4281 5875 7877 9166
0789 2460 4337 6024 8087 9257
0811 2609 4443 6182 8091 9292
0877 2672 4620 6262 8106 9325
0952 2812 4706 6379 8115 9401
1179 2873 4730 6566 8166 9414
1204 2929 4840 6567 8177 9688
1255 3040 4871 6617 8285 9744
1281 3120 5046 6620 8661 9935
1370 3354 5137 6700 8673
1379 3458 5201 6811 8814

KUMARAN SERIES Dr No:18
1st Prize Rs.100000/- 227664
2nd Prize Rs.7000/- 43756
3rd Prize Rs.3500/-
03922 30601 34691 35582 48782
56942 57130 58622 63949 88144
4th Prize Rs.200/-
0622 0715 3419 3661 4054
5041 5323 5999 7187 8811
5th Prize Rs.100/-
0206 4618 5645 5844 6797
7383 8614 9283 9461 9852
6th Prize Rs.50/-
0037 2341 3497 5746 7124 8674
0099 2383 3694 5755 7163 8725
0130 2437 3754 5961 7487 8773
0202 2460 3757 5971 7514 8839
0301 2474 4180 6249 7585 9102
0631 2480 4197 6264 7652 9254
0825 2492 4234 6378 7671 9334
0843 2516 4240 6476 7699 9389
1143 2636 4291 6538 7700 9523
1243 2855 4313 6601 7713 9731
1581 2868 4440 6631 7823 9751
1584 2878 4524 6691 7979 9776
1908 2991 4554 6705 8036 9842
2007 3053 4723 6728 8114 9845
2018 3156 5244 6852 8373 9974
2048 3444 5350 7023 8465
2293 3490 5428 7029 8646

VISHNU SERIES Dr No:18
1st Prize Rs.100000/- 635224
2nd Prize Rs.7000/- 54295
3rd Prize Rs.3500/-
04952 18351 29921 38569 39029
40668 73653 85395 87283 92648
4th Prize Rs.200/-
2362 2637 3571 4778 5137
7600 8275 8281 8650 8710
5th Prize Rs.100/-
2371 2747 2798 3418 4562
4641 7724 7799 8235 8942
6th Prize Rs.50/-
0162 1477 3321 5378 6536 8513
0170 1912 3378 5460 6589 8567
0240 1924 3691 5461 6775 8589
0256 2064 3726 5476 6884 8828
0398 2148 3796 5534 6898 8850
0415 2264 4038 5536 7034 9030
0462 2378 4066 5552 7112 9092
0553 2650 4113 5573 7310 9101
0680 2739 4150 5585 7565 9133
0690 2753 4346 5601 7641 9159
0705 2877 4526 5608 7645 9174
0759 3015 4545 5678 7788 9189
0799 3036 4547 5751 7920 9394
0821 3098 4581 5798 8022 9432
0855 3173 5100 5967 8043 9439
1146 3215 5112 6250 8103
1298 3278 5163 6507 8461

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 598679
2nd Prize Rs.7000/- 46172
3rd Prize Rs.3500/-
03362 05801 30252 32123 58221
61442 92249 92451 96765 99089
4th Prize Rs.200/-
0024 2818 4432 4823 6445
7464 8998 9103 9253 9915
5th Prize Rs.100/-
2735 3568 3574 4839 5066
7555 8212 8335 8732 9073
6th Prize Rs.50/-
0027 1446 3429 5693 7680 8834
0079 1566 3466 5829 7697 8919
0134 1584 3579 6100 7761 8975
0155 1764 3922 6133 7768 9086
0275 1864 4193 6138 7869 9147
0389 1977 4435 6201 7921 9255
0471 2114 4440 6428 7944 9353
0475 2223 4543 6534 8041 9386
0540 2597 4743 6887 8062 9443
0707 2743 4992 6912 8152 9504
0743 2753 5014 6927 8259 9540
0749 2877 5106 7225 8395 9686
0752 3044 5114 7231 8423 9762
1048 3234 5238 7452 8535 9813
1149 3365 5374 7531 8623 9992
1335 3367 5590 7625 8646
1378 3426 5592 7656 8660

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 854454
2nd Prize Rs.7000/- 42181
3rd Prize Rs.3500/-
09108 12166 15367 35074 38132
59777 62641 71402 78196 93725
4th Prize Rs.200/-
0543 0545 1957 2437 2477
3430 4758 6337 6656 8051
5th Prize Rs.100/-
0420 1651 3583 3771 5953
7352 7466 7534 7622 8191
6th Prize Rs.50/-
0158 2175 3941 5633 7251 8706
0207 2262 4015 5903 7302 8745
0253 2328 4097 5937 7349 8779
0430 2364 4152 6116 7411 8833
0617 2509 4254 6125 7450 8841
0645 2625 4338 6200 7460 9016
0715 2706 4475 6250 7566 9216
0748 2952 4784 6321 7573 9237
0806 3047 4942 6401 7591 9396
0897 3074 4974 6477 7778 9405
0925 3078 5066 6670 7839 9419
1087 3333 5145 6672 8090 9493
1126 3562 5360 6891 8166 9611
1197 3595 5396 6916 8255 9836
1214 3696 5434 6986 8267 9840
1940 3766 5533 7110 8298
2088 3887 5545 7208 8583

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 725649
2nd Prize Rs.7000/- 07918
3rd Prize Rs.3500/-
07061 07834 32012 46705 54033
68669 77711 78010 84123 86866
4th Prize Rs.200/-
0971 0986 3035 4617 5214
5492 6591 7230 8054 8947
5th Prize Rs.100/-
2834 3867 3960 5782 6865
7516 7640 7801 8510 8869
6th Prize Rs.50/-
0077 1488 3191 4853 6979 9042
0082 1501 3218 5020 7046 9084
0363 1510 3244 5128 7064 9232
0516 1531 3264 5144 7174 9243
0600 1736 3422 5184 7191 9260
0619 1953 3456 5266 7394 9279
0675 1987 3747 5438 7430 9471
0763 2072 3778 5664 7435 9503
0777 2587 3780 6138 7632 9581
0888 2617 4042 6309 7650 9630
0940 2637 4168 6345 7663 9649
1080 2726 4233 6381 7681 9682
1084 2730 4313 6388 8032 9801
1117 2862 4457 6494 8204 9886
1120 2889 4670 6600 8356 9988
1373 3036 4774 6639 8818
1475 3048 4841 6774 8983

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 964411
2nd Prize Rs.7000/- 67245
3rd Prize Rs.3500/-
08281 18668 19905 31650 57113
59955 70264 76115 84763 95557
4th Prize Rs.200/-
0088 1927 3004 4386 5057
6156 6273 6826 7050 7203
5th Prize Rs.100/-
0735 1746 3249 3525 3832
5431 5515 5878 6237 8550
6th Prize Rs.50/-
0134 1995 3673 5292 6983 8516
0247 1996 3712 5433 6986 8526
0253 2084 3719 5492 7112 8552
0358 2125 3829 5775 7154 8658
0361 2255 4190 6054 7384 8667
0535 2293 4256 6119 7447 8765
0658 2441 4377 6208 7540 8886
0710 2549 4463 6219 7562 8901
0713 2691 4566 6398 7579 9060
0783 2699 4723 6406 7605 9256
0844 2731 4877 6442 7648 9301
1410 2882 5054 6524 7656 9663
1459 2905 5059 6642 8114 9785
1627 3321 5072 6682 8219 9900
1753 3371 5099 6686 8401 9957
1821 3530 5133 6755 8463
1902 3595 5176 6769 8495

SWARNALAXMI SERIES Dr No:18
1st Prize Rs.100000/- 965138
2nd Prize Rs.7000/- 76293
3rd Prize Rs.3500/-
19568 21244 32412 43471 54536
65650 76922 87572 87950 98862
4th Prize Rs.200/-
1428 1621 3697 4448 4778
6015 6207 7970 8505 8954
5th Prize Rs.100/-
0218 2129 3882 5455 5574
5871 6205 6353 7083 7431
6th Prize Rs.50/-
0085 1816 4143 5874 7280 8856
0096 1839 4182 6055 7421 8933
0184 1930 4223 6073 7574 8945
0207 2143 4280 6163 7649 8982
0692 2199 4321 6222 7718 9083
0775 2310 4398 6289 7824 9086
0854 2410 4501 6422 7956 9115
0859 2518 4577 6483 8035 9197
0975 2544 4711 6485 8041 9219
1004 3120 4812 6635 8290 9290
1009 3210 5109 6748 8318 9385
1083 3518 5312 6952 8530 9570
1148 3601 5320 6984 8605 9762
1438 3687 5350 7114 8658 9785
1503 3907 5445 7185 8766 9949
1526 4064 5633 7205 8791
1713 4079 5651 7206 8800

LION SERIES Dr No:18
1st Prize Rs.100000/- 742275
2nd Prize Rs.7000/- 97864
3rd Prize Rs.3500/-
18598 29190 29906 42721 53722
64595 75469 75750 86498 86839
4th Prize Rs.200/-
0055 0151 0164 2233 2868
5156 6290 7465 8115 8646
5th Prize Rs.100/-
1038 1535 2534 4509 5135
5232 6730 7182 7256 9986
6th Prize Rs.50/-
0141 2159 3847 5470 7371 8963
0175 2282 3894 5594 7398 9049
0362 2337 3898 5737 7636 9067
0417 2586 4004 6014 7699 9074
0658 2626 4207 6033 7781 9131
0885 2670 4221 6060 7885 9212
0912 2803 4259 6130 7933 9243
0974 3026 4383 6158 8053 9387
1044 3082 4398 6210 8414 9482
1484 3114 4615 6302 8463 9514
1762 3160 4699 6394 8478 9706
1765 3394 4703 6549 8525 9883
1867 3534 4728 6687 8591 9894
1874 3560 4927 6811 8603 9899
1882 3657 4940 6860 8721 9936
1912 3748 5124 7043 8794
2074 3769 5213 7103 8870


## వారం - వర్జ్యం

తేది : 30-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
త్రయోదశి మ.1.16
హస్త రా.9.43
దు.ఉ.11.36-12.22
శుభసమయం: ఉ.6.00-6.40,
సా.4.00-5.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** క్రయవిక్రయాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**వృషభం:** పారిశ్రామిక, సాంకేతిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును.దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**మిథునం:**సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ప్రముఖుల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహనసౌఖ్యం.

**సింహం:**ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు. అనుకోని ప్రయాణాలు.

**కన్య :** అకారణంగా వివాదాలు వస్తాయి. ఇతరులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరం. వస్తు కొనుగోలు.

**తుల :** చిరకాల ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృశ్చికం:**ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా వుండును. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**ధనుస్సు:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. మిత్రుల కలయిక.

**కుంభం:** మీమాటే అందరికి వేదవాక్కు కాగలదు. కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగావున్న అవసరాలకు డబ్బు అందుతుంది. శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-10Pg3exHMNWJQEPRTL.qxdo/p:30-10Pg3exHMNWJQEPRTL.qxd 1/1/02 7:30 AM Page 1



# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

## - ఎస్ఆర్ఎం విద్యార్థులతో హోంమంత్రి అనిత
## - ఎవరెస్ట్ బేస్ క్యాంపు అధిరోహణ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంసలు


ఎవరెస్ట్ బేస్ క్యాంపును అధిరోహించిన ఎస్ఆర్ఎం విద్యార్థులు

**మంగళగిరి,అక్టోబర్ 29,ప్రభాతవార్త** :విద్యార్థులు అన్నిరంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని,అప్పుడే విజయం తథ్యమని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.ఎవరెస్ట్ బెస్ క్యాంప్ అధిరోహణ పూర్తి చేసి విజయవంతంగా తిరిగి వచ్చిన ఏపి ఎస్ఆర్ఎం విద్యార్థులు, ప్రొఫెసర్లు మంగళవారం మధ్యాహ్నం విజయవాడ వెళ్ళి హోంమంత్రి అనితనను కలిశారు.ఈ సందర్భంగా మంత్రి అనిత విద్యార్థులను పేరు పేరునా అభినందించారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు రాష్ట్రాభివృద్ధికి దోహద పడే కార్యక్రమాల్లో విద్యార్థులు విరివిగా పాల్గొనాలని సూచించారు. వినూత్న కార్యక్రమాలను రూపొందించిన ఎస్ఆర్ఎం యాజమాన్యాన్ని మంత్రి అనిత ప్రశంసించారు. యాత్రలో పాల్గొన్న మహిళా విద్యార్థినుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 11గంటలకు యూనివర్సిటీలో జరిగిన అభినందన సభలో యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్,డీన్ డాక్టర్ భరధ్వాజ్ లతో పలువురు డైరెక్టర్లు యాత్రలో పాల్గొన్న విద్యార్థులు,డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ త్రిపాఠీల ధైర్యసాహసాలను ప్రశంసించారు.యూనివర్సిటీ పిఆర్ఓ వేణుగోపాల్ యాత్ర కొనసాగిన తీరును పాత్రికేయులకు వివరించారు. అనంతరం ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణలో పాల్గొన్న విద్యార్థులు తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు.విద్యార్థులు సోహన్,వేదాంశ్, ఆకాష్, ఆదిత్య, చందన, భవ్యశ్రీ, డాక్టర్ రంజన, రామ్, సంజన, రమ్యశ్రీ,ప్రకాఖ్ జాదవ్‌లకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయన్,పంకజ్ భల్వేరియా, పాల్గొన్నారు.

# జాతీయ 9వ ఆయుర్వేద దినోత్సవంలో వర్చువల్ గా పాల్గొన్న సిఎం చంద్రబాబు నాయుడు

## - మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలను ప్రారంభించిన మోడీ


ప్రధాని మోడీ వర్చువల్ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ 9వ ఆయుర్వేద దినోత్సవంలో వర్చువల్ గా పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు. ఆయుర్వేద ఇన్నోవేషన్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని అఖిల భారత ఆయుర్వేద ఇనిస్టిట్యూట్ లో నిర్వహించిన సమావేశంలో ప్రధాన మోదీ పాల్గొనగా ఏపీ నుండిజూమ్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఆయుర్వేద వైద్యరంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో ప్రధానికి సీఎం చంద్రబాబు వివరించారు. మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలను ప్రారంభించిన ప్రధాని మోడీ మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. దిల్లీలోని ఏఐఐఏ నుంచి వర్చువల్‌గా ఆయన ఈ సేవలను ఆవిష్కరించారు. అనంతరం ఎయిమ్స్‌లో అధికారులు ప్రయోగాత్మకంగా డ్రోన్ పరీక్ష చేపట్టారు. ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్‌సీ వరకూ డ్రోన్‌ను పంపించారు. ఓ మహిళా రోగి నుంచి రక్త నమూనా సేకరించి ఎయిమ్స్‌కు అది తిరిగొచ్చింది. ఎయిమ్స్ నుంచి ఈ పీహెచ్‌సీ దాదాపు 12 కి.మీ దూరంలో ఉంది. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డ్రోన్ల ఉపయోగంపై ఈ ప్రయోగాన్ని నిర్వహించారు.

# నాగార్జున విశ్వవిద్యాలయ దూర విద్యలో ఎంబిఎ, ఎంసిఎ ప్రోగ్రాం

## - దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వేంకటేశ్వర్లు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 29,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (2024-25విద్యాసంవత్సరానికి) దూర విద్యావిధానంలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబిఏ),మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్(ఎంసిఏ) ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు వెల్లడించారు.ఈ మేరకు వర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి),డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) నుండి నూతనంగా అనుమతి లభించినట్లు చెప్పారు. ఏపి ఐసెట్-2024 లేదా సిడిఈ నిర్వహించే టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ కోర్సులో ప్రవేశం పొందవచ్చున్నారు.ఎంబిఏ,ఎంసీఏ కోర్సుల వ్యవధి రెండేళ్ళు ఉంటుందని తెలిపారు.

# కుటుంబ గొడవలు షర్మిల బయటపెడితే టిడిపిపై విమర్శలు ఎందుకు?

## - వైఎస్సార్సీ పుట్టిందే అబద్ధాల పునాదిపైన
## - మంత్రి అనగాని ఘాటువ్యాఖ్యలు



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబ ఆస్తుల తగాదా సమస్యను ఆయన కుమార్తె వైఎస్ షర్మిల బయటపెడితే వైఎస్ జగన్ తెలుగుదేశంపార్టీకి ఆపాదించడం దారుణమని, ఇది ఎంతవరకు మంచిదని రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. వైసిపి పుట్టిందే అబద్దాల పునాదిమీద అని తీవ్రస్థాయిలో విమర్శించారు. వైఎస్ షర్మిల, వైఎస్ జగన్ కుటుంబతగాదాల సమస్యను కూడా వైసిపి నేతలు అబద్దాలను నిజం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న అనగాని సత్యప్రసాద్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, టిడిపి నాయకులు పోతుగుంట విజయబాబు, డాక్టర్ బాలసుబ్రమణ్యం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుటుంబ ఆస్తుల వివాదంప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిందని, ఆస్తుల కోసం సొంత తల్లి, చెల్లిని జగన్ కోర్టుకు ఈడ్చడం వంటివి షర్మిల బయటపెడితే టిడిపిపై విమర్శలు చేయడం ఎందుకున్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం ఏపిలో సుభిక్షమైన పాలన కొనసాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 130 కార్యక్రమాలు అమలుచేస్తున్నారని,ఈ కార్యక్రమాలు విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్ధించినట్లు తెలిపారు. దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ నిజంగా పండుగధమాకా అన్నారు.

# మనోభావాలకనుగుణంగా కృష్ణమ్మ హారతులు

## - కార్తీకమాసం, భవానీ దీక్షలకు విస్తృత ఏర్పాట్లు
## - రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 29, ప్రభాత'వార్త' :** విజయవాడ దుర్గమ్మవారి ఆలయంలో 2024 శరన్నవరాత్రి ఉత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయప్రాంగణంలోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాల విజయవంతం చేయడానికి కృషి చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ ఉత్సవాల్లో భక్తుల మనోభావాలకనుగుణంగా పవిత్ర కృష్ణానదికి హారతులందించే కార్యక్రమాన్ని పున:ప్రారంభించామన్నారు. అలాగే ఐవిఆర్ఎస్ ద్వారా దుర్గమ్మను దర్శించుకున్న భక్తుల మనోభావాలు తెలుసుకున్నామని భక్తులంతా తమ ప్రభుత్వం ఉత్సవాలకు చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఇక రాబోయే కార్తీక మాసంలో దుర్గమ్మ ఆలయంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వున్న అన్ని ఆలయాల్లోనూ భక్తులకు సేవలందించడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శైవ, వైష్ణవ క్షేత్రాల్లో ఆయా సంప్రదాయాలకనుగుణంగా పూజాదికాలు, నదీస్నానాలుచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే రాబోయే భవానీ దీక్షల విరమణలకు విస్తృత ఏర్పాట్లుచేస్తున్నట్లు మంత్రి రామానారణ రెడ్డి పేర్కొన్నారు.

**- సలహాలు, సూచనలు స్వీకరిస్తాం:** దుర్గమ్మను దర్శించుకునే భక్తులందించే సలహాలు, సూచనలను ఇకపై స్వీకరించి ఆచరణాత్మకంగా వున్నవాటిని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.


మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**- మాస్టర్ ప్లాన్ అమలుపై సమీక్ష:** దుర్గమ్మవారి ఆలయాభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌పై మంగళవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆలయ ప్రాంగణంలో సమీక్ష నిర్వహించారు. దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, ఇఒ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఒ రత్నరాజు, ఏఇఒలు ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయాభివృద్ధికి కట్టుబడి వున్నామన్నారు.

**- ఆకట్టుకున్న నృత్యనీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై మంగళవారం విజయవాడకుచెందిన శ్రీ నాట్యాంజలి కూచిపూడి నృత్యాలయం నాట్యాచార్యులు మంగుళూరి త్రినాధచారి శిష్యబృందం మూషికవాహన, బ్రహ్మాంజలి, ఆనందతాండవం, అదివో అల్లదివో, అష్టలక్ష్మిస్తోత్రం, నవదుర్గాస్తోత్రం లకు అనుగుణంగా నృత్యరీతులనందించి భక్తుల మన్ననలందుకున్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,11,116 ల విరాళాన్ని గుంటూరు జిల్లా కుంచనపల్లికి చెందిన ఆరుష్ వేంకట్ ప్రత్తిపాటి ఆయన కుటుంబసభ్యులతో కలిసి ఇఒ కెఎస్ రామారావుకు మంగళవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఒగా బాబిరెడ్డి నియామకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా నెల్లూరు కార్పొరేషన్ వైస్‌చైర్మెన్‌గా (నుడా) బాబిరెడ్డిని నియమించినట్లు మంగళవారం సమాచారం అందింది.ఈ మేరకు ప్రభుత్వం జిఒ ఆర్‌టి నెంబర్ 1836 తేది 28.10.2024 మేరకు 32 రెవెన్యూ జాయింట్ కలెక్టర్ల స్థాయి అధికారులను బదిలి చేసింది. ఈ నేపథ్యంలో డెప్యూటి కలెక్టర్ గా పని చేస్తూ పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న టి.బాబిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. నెలకు పైగా ఇక్కడి ఆలయానికి తిరుపతి ఆర్‌జెసిగా పని చేసిన ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఇఒగా పని చేస్తున్నారు. రెగ్యూలర్ ఇఒను నియమించాలని స్థానిక నాయకుడు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డిని కోరగా ఆయన నుడా వైస్ చైర్మెన్‌గా పని చేసిన బాబిరెడ్డి పేరును సూచించారు. సుమారు రెండు నెలలుగా ఈ నియామకం ఊగిసలాడింది. చివరకు ఖరారు అయ్యింది, ఉత్తరాంధ్రాకు చెందిన బాబిరెడ్డి తన సర్వీసు ఎక్కుక కాలం నెల్లూరుజిల్లాలోనే పని చేసారని తెలిసింది.గూడురు ఆర్‌డిఓగా పని చేసిన ఆయన సుమారు ఐదేళ్ళకు పైగా నెల్లూరుజిల్లాలోనే పని చేస్తున్నట్లు సమాచారం. నెల్లూరు జెసి 2గా పని చేసిన ఆయన కొంత కాలం మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ వద్ద ఓయస్‌డిగా పని చేసారు. తరువాత నుడా వైస్ చైర్మెన్‌గా పని చేసారు.శ్రీకాళహస్తి ఆలయానికి రెగ్యూలర్ ఇఒ కావాలని అంతేకాక ఇక్కడ మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేయాలని,

శాసనసభ్యుడు అలోచనలకు తగ్గట్టు పని చేసే అధికారి కోసం పరిశీలించి ఏ పని అయినా సునాయాసంగా చేయగల అధికారిగా నెల్లూరుజిల్లాలో పేరున్న బాబిరెడ్డిని నియమించాలని దేవాదాయశాఖ మంత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోరినట్లు తెలిసింది.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరుని సేవకు నుడా వైస్ చైర్మెన్‌గా పని చేసి ప్రస్తుతం తెలుగుగంగలో ఉన్న బాబిరెడ్డికి అవకాశం లభించింది.

# ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని కలుసుకున్న వాకాటి కరుణ

**విజయవాడ అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వాకాటి కరుణ.

# సుబ్రమణ్య స్వామికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 29 ప్రభాతవార్త** మంగళ వారం శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో వెలసిన వల్లిదేవసేన సమేత స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అభిషేకాలతో పునీతం చేసారు. ఆలయంలోని రంగుల గోపురం, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం,తేరువీదిలోని సుబ్రమణ్యం స్వామి, కుమారస్వామి కొండపైవెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో విశేష పూజలు, షోడషాభిషేకాలు జరిగాయి. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళ వారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు. షణ్ముఖ స్వామి శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
### బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
### రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్‌ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్‌ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ అక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్‌ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్‌ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-11-24) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL8903306, 9128815. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL8876584, 8964057, 9113387, 9113902. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL8867118, 8862653, 8891613, 8891816, 8951922, 9006156, 9046405, 9051733, 9058383, 9093272. శృంగవరపు - కోట; PBW6SGL8435762, 8891942, 8958405, 9088123, 9085036, 9113979, 9144574, 9144307. తణుకు - వెలుపురు రోడ్; P614SGL8863628, 8914515, 8956921, 9022125, 9140742, 9140378. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL9025097, 9158060. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL8847411, 8882992, 8906841, 9011407, 9098956, 9140791. వైజాగ్ - మధురవాడ; PI93SGL8848789, 9070636, 9120257, 9141556. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL8880695, 8906127, 8906907, 8904333, 8944517, 8953466, 8957664, 8963661. వైజాగ్ - పెందుర్తి; PI92SGL8847162, 8848767, 8850992, 8884719, 8888850, 8942083, 8939476, 8946789, 8944167, 8939897, 8956889, 8958727, 9007192, 9023648, 9060035, 9058990, 9087837, 9091750, 9113013, 9133246, 9128933, 9133702, 9140798, 9157333. (13-11-24) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL8906757, 8951933, 9106306. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL8892113, 8925522. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL8862541, 8867860, 8928990, 8995691, 9019514, 9025004, 9050142, 9101054, 9128189. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL8864270, 8945348, 8941806, 8945709, 8978937, 9005148, 9008778, 9046469, 9099869, 9113734. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL8852921, 8853409, 8867169, 8863792, 8863579, 8942582, 8977969, 8986272, 8984697, 8999149, 8994055, 9005621, 9032066, 9051598, 9090257, 9104197, 9130342, 9129943, 9139907, 9143059, 9142238, 9154059. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL8868366, 8891468, 8888987, 8889130, 8902431, 8956928, 8956830, 8956334, 8989333, 9033781. వైజాగ్ - వీజీఎల్; P408SGL8847273, 8847684, 8863597, 8882088, 8878297, 8890986, 8904725, 8915473, 8925447, 8954549, 8957913, 8952715, 8967703, 9013253, 9052143, 9062793, 9084777, 9106144, 9115012, 9116350, 9140804, 9152116. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL8901570, 8953899, 9046333, 9050863, 9091817, 9118929, 9143828, 9160322, 9160030, 9151997, 9160205, 9159808, 9160114. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL8896216, 8912823, 9010336. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL8189864, 8191930, 8187871, 8212183, 8724957, 8736717, 8764182, 8864095, 9005672, 9019586, 9074081, 9091925, 9102501, 9139783. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL8851497, 8878859, 8882589, 9012788, 9076307. వైజాగ్ - పెద్దవాల్టెర్; PI56SGL9009734, 9060576, 9091395, 9104025, 9132286. విజియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL8925448, 8949411, 8969523, 8964762, 8973007, 9010249, 9019987, 9075195, 9130670, 9134745, 9143327, 9144910, 9143135, 9145786, 9147076. (14-11-24) కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL8945253, 9057583. గుడివాడ; P563SGL6282590, 8869281, 8891729, 8928822. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL8926259, 8963594, 8965144, 9009044, 9011071, 9007538, 9008700, 9020261, 9022869, 9048327, 9048884, 9154090. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL8905485, 8919026, 8939784, 9046191, 9046423, 9063745, 9088080. సుళ్ళూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL8875694, 8876108, 8895705, 8927683, 8938907, 8938992, 9007748, 9023114, 9134474, 9129657, 9131666, 9131254. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL8996470, 9039991. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8847850, 8926195, 8967417, 9022258. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL8896774, 9126998, 9145068. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL8867234, 8877379, 9070351, 9088338, 9102788, 9119789. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL8891290, 8891048, 8905526, 8964527, 8974700, 8978058, 9038931, 9093940, 9115955, 9127766, 9128037, 9127957, 9127941, 9127461, 9128146. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL8850601, 8983988, 9011906, 9105329, 9160160, 9160020, 9159806. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL8867452, 8888604, 8901372, 8939043, 8954835, 9012681, 9033466, 9044687, 9159874, 9151808. విజియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; PCZ4SGL8977233, 8997269, 9004896, 9024875, 9032596, 9141164. (15-11-24) చీరాల - సంత బజార్; P6R9SGL8848200, 8864840, 8996892, 9047383, 9113406. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL8864282, 8878384, 8878232, 8896844, 8897034, 8901617, 8907010, 8964636, 9011815, 9031815, 9047432, 9062223, 9056407, 9116140, 9144106. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL8279550, 8810691, 8946992, 8987056, 9006521. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL8871644, 8894472, 8903662, 8927865, 8928430, 8941417, 8939369, 8965409, 8978725, 9020409, 9049153, 9062549, 9131180, 9129375. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225183, 8225849, 9047872, 9048221, 9048120, 9048030. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL8849671, 8941921, 8945278, 9045687, 9045511, 9049982. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 8866900, 8882020, 8952445, 9049177. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL8891184, 8938940, 8966571, 9084438, 9102137, 9113428. తుని - సినిమా రోడ్; PBW9SGL8871567, 8869797, 8905348, 8959195, 8993938, 9045174. విజయవాడ - భవానీపురం; PMB1SGL8867798, 8866321, 8940177, 8974543, 8983881, 9012679, 9031502, 9060002. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL8947308, 8959469, 8967577, 8987839, 9050989, 9087865, 9120963, 9125801. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL8684493, 8866578, 8865610, 8877758, 8879602, 8882180, 9103761, 9130233, 9129899, 9128421, 9133768, 9134334, 9129432, 9140236, 9147465. (18-11-24) కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL8878101, 8967745, 8965727, 9086538, 9085745. నెల్లూర్; P468SGL8924804, 9009292, 9101445, 9129029, 9138952. పీలేరు - కడప రోడ్; PEG3SGL8952392, 8967001, 9007369, 9010599, 9010937, 9057765, 9089172, 9154001. తిరుపతి-ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8846316, 8947158, 9059677, 9119534, 9157185. (19-11-24) గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8916505, 8930548, 9007983, 9046671. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 8852860, 8866978, 8879934, 8880117, 8896672, 8896346, 8896126, 8896544, 8924919, 8940030. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL8850297, 8865383, 8867019, 8913895, 8952654, 8968007, 9025393, 9036208, 9035775, 9129291. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL8870927, 8877987, 8964051, 8973413, 9013995, 9070318, 9092088, 9101654, 9132484, 9141033, 9147818, 9140897, 9159332. (20-11-24): ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL9145103. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL8963832, 8974275, 9035637, 9060349, 9100113, 9106074, 9105353, 9105536, 9121305, 9113601, 9142922, 9143612. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL8952914, 9072853, 9106997, 9128633, 9127542, 9144775, 9141478, 9141611. తిరుపతి-కొర్లగుంట; PNB1SGL8722970, 8960179, 8965783. విజయవాడ-గవర్నర్‌పేట్; PMB7SGL8881340, 8882815, 8889986, 9049961, 9049840, 9084813. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL8904216. విజయవాడ - రామవరపాడు; PMB5SGL9070511. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL9013223. (21-11-24): గూడూర్; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటేబుల్ మార్కెట్; PBV9SGL8942554. గుంటూర్ - కొత్తపేట; P73FSGL8941523, 8941144, 9010893. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL8939359, 9116681, 9159860. తిరుపతి; P442SGL8542480, 8847529, 8869656, 8867596, 8869508, 8867772, 8869024, 8867292, 8867934, 8868080, 8882979, 8940920, 8996889, 8994448, 9037859, 9089508. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL8869944, 9056530, 9130533, 9130208.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలిప్ మాసింగర్

# రాజకీయ రాద్ధాంతాలతో ప్రజలకు ప్రయోజనం లేదు!

**ఏ రాజకీయ పార్టీయైనా అధికారంలో వున్నప్పుడు నిండా మునిగిన కుంభకోణాలు, ఆర్థిక నేరాలపై సమగ్రన్యాయవిచారణను ఎదుర్కొని న్యాయ స్థానాల తీర్పుకు కట్టుబడి వుండాల్సిందే. అదేవిధంగా ఎన్ని కలు పూర్తయిన మరుక్షణం నుండి అన్ని రాజకీయపార్టీలు రాజకీయ విమర్శలతోనే పొద్దు గడుపుకోకుండా విశాలమైన ప్రజల సంక్షేమమే తమ ఉమ్మడి ఎజెండాగా కలిసి పనిచే యాలి. అధికార, విపక్ష పార్టీలకు చెందిన నేతలు ప్రజాప్రతి నిధులుగా ఎంతో హుందాగా ప్రజలను రెచ్చగొట్టకుండా పూర్తి సంయమనంతో వ్యవహరిస్తూ సామాన్య ప్రజాజీవనం విధ్వంసం కాకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటూ రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభి వృద్ధి కోసం సమష్టిగా కృషి చేయా ల్సిందే. ప్రజల హితం కోసం అంకితభావంతో పనిచేసే రాజకీయ పార్టీలకూ, నాయకులకే ప్రజలు రాజ్యాధికారాన్ని అప్పగిస్తారనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి.**



డాక్టర్ నీలం సంపత్


ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థ ఫలాలు ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆర్థికంగా సుస్థిరమైన, ఆనందకరమైన జీవనాన్ని ప్రసాదించాలంటే దాని ముఖ్యమైన మూడు మూల స్తంభాలు పటిష్ఠంగా వుంటూ దాని పైనే ప్రజాస్వామ్య సౌధనిర్మాణం జరగాల్సిందే. సదరు భవననిర్మాణం కోసం రాజ్యాంగ రూపశిల్పి బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన ఎన్నికల కమిషన్ పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగ సంస్థగా రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా, నిజాయితీగా ఎన్నికల నిర్వహణను కొనసాగిస్తూ సమర్థులూ, నిజాయితీపరులూ, సేవాతత్పరత గలిగిన వ్యక్తులనే ప్రజాప్రతినిధులుగా చట్టసభలకు పంపగలగాలి. తదనంతరం సదరు ప్రజాప్రతినిధులు తమస్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా దేశ ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధికి అవసరమైన పాలనా విధానాలను రూపొందిస్తూ వాటిని త్రికరణశుద్ధిగా అమలుపరిచే కార్యనిర్వాహక వ్యవస్థ తోడ్పాటుతో నిర్దేశిత లక్ష్యాలవైపు ముందుకు సాగాలి. ఈ అద్భుతమైన ప్రజాస్వామ్య ప్రక్రియపనితీరును మరో స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థగా న్యాయవ్యవస్థ కాలానుగుణంగా విశ్లేషిస్తూ పాలనను మరింత ప్రజా ప్రయోజనదాయకంగా మార్చటానికి అవసరమైన సలహాలను, సూచనలనూ, మార్గదర్శకాలను జారీచేయాల్సిన అవసరమెంతైనా వుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ పాలనా విధానమైన ప్రజాస్వామ్య వ్యవస్థ సృష్టికి ఊపిరులూదుతున్న వయోజన ఓటుహక్కు ప్రాతిపదికన వివిధ రాజకీయ పార్టీలు ప్రభుత్వాల ఏర్పాటు కోసం ప్రయత్నిస్తాయి. అలా ఏర్పాటయ్యే ప్రభుత్వాలు ఐదేళ్లపాటు తమకు పాలించే అవకాశమిచ్చిన ప్రజల సంక్షేమం, అభివృద్ధికవసరమైన ప్రణాళికల రూపకల్పన, వాటి అమలుతో వారి మనస్సులను గెలుచుకొని మళ్ళీ ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకోవటానికి కృషి చేయటం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓ స్థిరపడిన ఆనవాయితీగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఈనేపథ్యంలో ఇటీవల తెలుగురాష్ట్రాల్లో, మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలనిండక ముందే ఈ ప్రభుత్వం కూలిపోతుందంటూ విపక్ష పార్టీలు చేసిన ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలకు నష్టాన్ని కలిగించేవేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఐతే ప్రభుత్వాల పనితీరుని నిర్ధారించేది, దానిపై తుది తీర్పునిచ్చేది మాత్రం నిస్సందేహంగా రాష్ట్ర ప్రజలేననేది బహిరంగ రహస్యమే. ప్రభుత్వాల పాలనా విధానాల ఫలితాల అంతిమ లబ్ధిదారులైన ప్రజలు నిత్య చైతన్యవంతులుగా కొనసాగుతూ ఏ రాజకీయ పార్టీయైనా ప్రజారంజకంగా పాలన కొనసాగిస్తే సదరు రాజకీయ పార్టీకే రెండోసారి అవసరమైతే మూడోసారి పాలనా పగ్గాలను అందించటానికి వెనుకాడరని చరిత్ర చెబుతోంది. అదేవిధంగాసదరు పార్టీల పాలనతో తాము సంతృప్తిచెందకపోతే రెండోసారి కూడా అవకాశాన్నివ్వరనేది కూడా అదేచరిత్ర ద్వారా ఋజువైన సత్యమేనని అంగీకరించక తప్పదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెరాస, భారాస పాలనతో పది సంవత్సరాల కాలం గడిపిన తెలంగాణ ప్రజలు మూడోసారి సదరు రాజకీయ పార్టీని కాదని భారత జాతీయ కాంగ్రెస్‌కు పాలనా అధికారాన్ని కట్టబెట్టిన వైనం తెలిసినదే. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలననుసరించి రాష్ట్రంలో ఏర్పడిననూతన ప్రభుత్వం ఐదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషిచేయాలి. అలా చేయగలిగితే మళ్ళీ 2028లో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తిరిగి రాష్ట్రంలో తన పాలనాధికారాన్ని చేజిక్కించుకోగలుగుతుంది. అలా కాకుండా అధికారపార్టీ తమను అభివృద్ధి పథంవైపు నడిపించగలుగుతుందని ప్రజలు విశ్వసించనప్పుడు మరో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీకి పాలనాధికారం అప్పగించక తప్పదు. అధికారంలో వున్న పార్టీలు అతినమ్మకంతో చేసే కార్యక్రమాలలో ఏవైనా లోటుపాట్లు కనపడి వాటి మూలంగా ప్రజల సంక్షేమానికి భంగం కలుగుతుందని భావించినప్పుడు ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఊపిరులూదే క్రమంలో ప్రతిపక్ష పార్టీలు నిర్మాణాత్మకంగా చట్టసభల్లోపలా, బయటా సందర్భోచిత సలహాలు, సూచనలతో ప్రభుత్వాలకు వెన్నుదన్నుగా వున్నప్పుడే ప్రజాస్వామ్య పాలన ఫలాలు లాభానుభోక్తలైన ప్రజలకు చేరతాయని చెప్పక తప్పదు. ప్రభుత్వ విధానాలలో లోటుపాట్ల సాకుతో ప్రజలను రెచ్చగొడుతూ వీధి పోరాటాలకు దిగి శాంతియుత ప్రజాజీవనానికి భంగం కలిగించటం సహేతుకం కాదు. నిండా ఏడాది నిండక ముందే భారత రాజ్యాంగం వారికిచ్చిన చట్టబద్ధమైన ఐదు సంవత్సరాల పాలనా హక్కులకు భంగంకలిగించే విధంగాబహిరంగ వ్యాఖ్యానాలు చేయటం సరికాదేమోనని రాజకీయ విశ్లేషకుల నిశ్చితాభిప్రాయం. ఈ క్రమంలో సదరు ప్రతిపక్ష పార్టీలు ఉపయోగిస్తున్న భాష, శారీరక భాష పట్ల సాధారణ ప్రజలు సైతం అసహనానికి లోనవుతున్నారు. దానికి స్పందనగా అధికార పార్టీ నేతలు చేస్తున్న ఎదురు దాడుల్లో ఉపయోగిస్తున్న భాష కూడా అభ్యంతరకరంగా పరిణమిస్తున్నవైనం బహిరంగ రహస్యమే. మానవులందరినీ తరతమ భేదం లేకుండా ప్రేమించే దేవుళ్లను సైతం రాజకీయ రొంపిలోకి లాగుతూ తామే దైవాంశ సంభూతులం, ఆ దేవుడు పంపితేనే ఈ లోకంలోకి వచ్చిన మేము మాత్రమే మీ యోగక్షేమాలను కాపాడగలుగుతామంటున్న నేతలు ప్రజల మధ్య మతపరమైన చిచ్చు రేపుతున్న వైనంతో వందల సంవత్సరాలుగా ప్రజల మధ్యకొనసాగుతున్న సౌభ్రాతృత్వం పెను ప్రమాదానికి గురవుతుందోమోననే ఆందోళన కలుగుతుంది. కుల, మత, వర్ణ, వర్గ వివక్షకు అతీతంగా ప్రజల మధ్య అనాదిగా కొనసాగుతున్న శాంతిసామరస్యాలు విద్వేష రాజకీయాలతో చెడిపోయే ప్రమాదం పెచ్చుమీరుతోంది. ఈ నేపథ్యంలో కొన్నిరాజకీయపార్టీలు విశాలమైన ప్రజలప్రయోజనాల కన్నా తమ తమపార్టీల, వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యమనే విధంగావ్యవహరిస్తూ తమతమ పార్టీలపరమైన వ్యక్తిగతమైన హోదానుమరిచిపోతూ సామాన్యప్రజలు సైతం వినటానికి సిగ్గుపడేభాషతో పరస్పరం బురద జల్లుకునే చర్యలవల్ల ప్రజలకు ఒనగూడే ప్రయోజనమేమీ లేకపోగా వారిని ఓ గందరగోళంలోకి నెట్టివేసే ప్రమాదం పెచ్చుమీరుతోంది. రాజ్యాంగబద్ధమైన పదవులలో కొనసాగుతున్న శాసన సభ్యులు, పార్లమెంట్‌సభ్యులు రాష్ట్రమంత్రులు, కేంద్ర మంత్రులు సైతం అత్యంత అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తున్న వైనం దురదృష్టకరమేననే రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. సోషల్‌మీడియా సైన్యంతో, గోబెల్స్ ప్రచారంతో ఎదుటి వారిపై బురద జల్లటం ద్వారా తామేవిధంగా పునీతులుగా, పరిశుద్ధులుగాప్రజల చేత పూజలందుకోగలుగుతారో బోధపడటం లేదు. దశాబ్దాల పోరాట చరిత్ర కలిగిన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రాజకీయ నాయకుల మధ్య కొనసాగుతున్న పరస్పర దూషణభూషణలూ అత్యంత దురదృష్టకరమైన ఆరోపణలూ, ప్రత్యారోపణలతో తలెత్తుతున్న రాజకీయ పరిణామాలు తెలంగాణ సమాజానికే తలవంపులు తెచ్చిపెడతాయేమోననే భయం రోజురోజూ పెరిగిపోతుంది. తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన పాలకులు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను అనుభవించిన పాలితులైనప్రజలే గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లోసదరు పాలకులకు మళ్లీఅధికారం ఇవ్వటానికి నిరాకరించి ప్రతిపక్షంలో కూర్చోపెట్టారు. అదే ప్రజలు, ఐదేళ్లపాటు ప్రతిపక్షంలో కూర్చొని, తదుపరి ఐదేళ్లలో ప్రతిపక్ష పార్టీ అర్హత కూడా పొందలేని జాతీయ కాంగ్రెస్‌పార్టీకి అధికారాన్ని అప్పగించిన వైనం బహిరంగరహస్యమే. ప్రజాస్వామ్యంలో ప్రజలతీర్పునే శిరోధార్యంగా భావిస్తూ చట్టసభల లోపలా, బయటా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ప్రజల మన్ననలను పొందే ప్రయత్నం చేయాలి. ఇక ఏ రాజకీయ పార్టీయైనా అధికారంలో వున్నప్పుడు నిండా మునిగిన కుంభకోణాలు, ఆర్థిక నేరాలపై సమగ్రన్యాయవిచారణను ఎదుర్కొని న్యాయ స్థానాల తీర్పుకు కట్టుబడి వుండాల్సిందే. అదేవిధంగా ఎన్నికలు పూర్తయిన మరుక్షణం నుండి అన్ని రాజకీయపార్టీలు రాజకీయ విమర్శలతోనే పొద్దు గడుపుకోకుండా విశాలమైన ప్రజల సంక్షేమమే తమ ఉమ్మడి ఎజెండాగా కలిసి పనిచేయాలి. అధికార, విపక్ష పార్టీలకు చెందిన నేతలు ప్రజాప్రతి నిధులుగా ఎంతో హుందాగా ప్రజలను రెచ్చగొట్టకుండా పూర్తి సంయమనంతో వ్యవహరిస్తూ సామాన్య ప్రజాజీవనం విధ్వంసం కాకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటూ రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభి వృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాల్సిందే. ప్రజల హితం కోసం అంకితభావంతో పనిచేసే రాజకీయ పార్టీలకూ, నాయకులకే ప్రజలు రాజ్యాధికారాన్ని అప్పగిస్తారనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి. ●



# 'తేమ'తో చిత్తవుతున్న పత్తిరైతు


'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా ..అంటూ రైతులను ఉద్దేశించి పాట రాస్తూ 'పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవయే అని అరిచేవాళ్లు ఓట్లు గుంజి నిన్ను మరిచేవారు, పదవులు స్థిరమని భ్రమిసే వాళ్లు, నీవే దిక్కని ఒత్తురుపదవోయ్ రోజులు మారాయి' అంటూ దాదాపు ఏడుదశాబ్దాల క్రితమే సినీకవి ఆశాభావం వ్యక్తంచేస్తూ ఓ పాట రాశారు. ఆ స్థితికి వచ్చేరోజు ఈ రోజులు మారేరోజు ఆ కవి కల నిజమయ్యే రోజు కనుచూపు మేరలో కన్పించడం లేదు. రోజురోజుకు వ్యవసాయరంగం మరింతగా కుదేలైపోతున్నది. ప్రకృతి కూడా అన్నదాతలపై పగబట్టినట్టు వ్యవహరిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది పరిస్థితి. అయితే పాలకులు చేస్తున్న వాగ్దానాలు, ఉపన్యాసాలు ఆకలి మంటలపై మాటలు చిలకరించినట్లుగా ఉంది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రైతులకు సంబంధించిన సమస్యలు రోజురోజుకు జటిలమైపోతున్నాయి. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి కురిస్తే మరికొన్ని ప్రాంతాల్లో కరవుఛాయలు నెలకొన్నాయి. ఈ ఆటుపోట్లను తట్టుకునేందుకు తలతాకట్టుపెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదని రైతులు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అసలు వాణిజ్యపంటల సాగే ఒకజూదంలా తయారైంది. 'పత్తి పెట్టమాకు ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని' పెద్దలు ఏనాడో సలహా ఇచ్చారు. కానీ మారిన పరిస్థితులు పత్తిపంటల్లో వస్తున్న ఆదాయానికి ఆశపడిదేశవ్యాప్తంగానే పత్తి సాగు పెరిగిపోయింది. వాస్తవంగా చూసినా రైతుకు ఆదాయం పెంచేది, పత్తి, మిరప లాంటి పంటలే. ప్రకృతి సహకరించకపోతే కోలుకోలేకుండా చేసేది కూడా ఈ పంటలే. పత్తి భారత్‌లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా దాదాపు డెబ్బైపైగా దేశాల్లో పత్తిసాగు చేస్తున్నారు. అటు ఆహారంతోపాటు, ఇటు దుస్తులు అందించే ఏకైక పంట పత్తి. పత్తిగింజల నుంచి వంటనూనె, పశువుల దాణా ఉత్పత్తి, కాండం, ఆకులను ఇంధనంగా తయారు చేసుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ యోగ్యమైన భూమిలో సాగులో కేవలం రెండు శాతం వరకే పత్తి పంట ఉన్నా దాదాపు ఇరవైఐదుశాతానికిపైగా వస్త్ర అవసరాలను అదే తీరుస్తుంది. పది కోట్ల కుటుంబాలకుపైగా పత్తిసాగులో నిమగ్నమై ఉన్నారు. లక్షలాదిమంది గ్రామీణ మహిళలతోపాటు చిన్న, సన్నకారురైతులు, కూలీలు పత్తి రంగంపై ఆధారపడి ఉన్నారు. తెలుగురాష్ట్రాల్లో పత్తిసాగు దాదాపు ఎనభై లక్షల ఎకరాలకు చేరుకున్నది. రోగపీడలు ఎక్కువ ఆశించడం, ముఖ్యంగా తెల్లదోమ విజృంభించడంతో ఒక దశలో సాగుతగ్గింది. అయితే వీటిని అధిగమించేందుకు బీటీవిత్తనాలు రాకతో సాగువిస్తీర్ణం ఊహించలేని విస్తీర్ణంలో పెరిగింది. మళ్లీ పదేళ్ల క్రితం గులాబి రంగు పురుగుదాడి పెరిగిపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు. ఎన్ని మందులు వాడినా, ఎన్నిరకాలుగా నియంత్రించే కార్యక్రమాలు చేపట్టినా ఆపురుగు ఉధృతిని నియంత్రించలేకపోతున్నారు. ఫలితంగా పత్తిసాగు క్రమేణ తగ్గిపోతున్నది. తెలంగాణరాష్ట్రంలో ఖరీఫ్‌సీజన్‌లో నలభైరెండు లక్షలఎకరాల్లో పత్తిసాగు అయినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. దాదాపు ఇరవైఆరు లక్షల టన్నుల వరకు దిగుబడి వస్తుందని అంచనావేశారు. కేంద్రప్రభుత్వం క్వింటాలుకు ఏడువేలఐదువందల ఇరవైఒక్క రూపాయి మద్దతుధర ప్రకటించింది. ఎన్ని వ్యయప్రయాసలకు ఓర్చి తెగుళ్లు, చీడపీడలను అధిగమించి రైతులు పత్తిని తీసి గత రెండునెలలుగా అమ్ముకునేందుకు ఎదురుచూస్తూనే ఉన్నారు. మొత్తంమీద ఆలస్యంగానైనావారంరోజుల కిందట తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగాకాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 269 (సీసీఐ)కేంద్రాలను తెరిచింది. గంపెడంత ఆశతో రైతులు తమ పత్తి పంటను తీసుకుని కేంద్రాలకు చేరుకున్నారు. తేమ అధికంగా ఉందంటూ సీసీఐ అధికారులు వెనక్కి పంపుతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలోపడ్డారు. దీన్నికొందరు వ్యాపారులు అవకాశం తీసుకొని తేమపేరిట ధరలు తగ్గిస్తున్నారు. మొత్తంమీద తేమ నిబంధన రైతులకు శాపంగా మారింది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం పత్తిలో ఎనిమిది శాతం నుంచి పన్నెండు శాతం మధ్య తేమఉంటే మద్దతు ధరఇవ్వాలి. ఈసారి వర్షాలు, ముసురుళ్ల విడవకుండా పడుతుండడంతో పత్తిలో తేమ శాతం కాస్తఅధికంగానే ఉంటున్నది. ఇవేమీ పట్టించుకోకుండా నిబంధనల ప్రకారమే తాము వ్యవహరిస్తామని చెప్పి రైతులను వెనక్కి పంపడంతో లబోదిబోమంటున్నారు. గతంలో కొన్ని సందర్భాల్లో పదహారు శాతంవరకు తేమఉన్నా కొనుగోళ్లు జరిపారు. ఈ నిబంధనలను సడలించాలని గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా ఇక్కడ ధర ఇప్పించాలని కోరుతూ గత శుక్రవారం ఆదిలాబాద్‌జిల్లాలో పత్తిరైతులు రోడ్లెక్కి ధర్నాలు చేశారు. తేమ పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోలు చేయాలని, లేదంటే ధరను అయినా పెంచాలని రైతులు ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులు జోక్యంచేసుకొని చర్చోపచర్చల తర్వాత తేమతో సంబంధంలేకుండా ఆరు వేల ఆరువందల తొంభై ఆరు రూపాయల చొప్పున క్వింటాలుకు చెల్లించాలని నిర్ణయించారు. అయితే మిగిలిన ప్రాంతాల్లో ఈ పరిస్థితి లేదు. రైతులు ధర్నాలు, నిరసన లకు దిగారు. పత్తిరైతులే కాదు, వరి రైతుల పరిస్థితికూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇటీవల పడుతున్న వర్షాలకు మార్కెట్ యార్డుకు తెచ్చిన వరిధాన్యం కూడా అన్నదాతల కళ్లముందే నీటిపాలైపోతున్నది. ఇప్పటికైనా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతి సహాయ నిరాక రణతోపాటు మానవ వంచనకు గురై కృంగి కృశించిపోతున్న రైతన్నలకు అభయహస్తం ఇవ్వాలి.

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి. ఫార్ములా స్థిరాస్తి, భాష చరాస్తి.



ఐన్‌స్టయిన్

ఆలోచన అమృతంతో సమానం. ఆలోచనలేని మనిషి అన్ని విధాలా పతనమవుతాడు.



సిసిరో

## ప్రజావాక్కు



### పళ్లున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు

**తెలంగాణాలో** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఇరుకున పెట్టడానికి ఎప్పుడు అవకాశం దొరుకుతుందా అని గోతికాడి నక్కల్లా కాచుకుని చూస్తున్నారు. గతంలో కాంగ్రెస్‌కన్నఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నబిఆర్ఎస్, బిజెపి నాయకులు ఈవిషయంలో చాలా ముందు ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించటంలో ఈ రెండు పార్టీలకి చెందిన నాయకులు బులెట్ ట్రైన్ స్పీడ్‌తో ముందుకెళుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా టన్నుల కొద్దీ బురద చల్లే పనిని మొదలు పెట్టేశారు. ఎనిమిది నెలల క్రితం ఆరు గ్యారంటీలు గారడీ అంటుహేళన చేశారు. ఇప్పుడు హైడ్రా అంతా బూటకమంటూ నవ్వుతున్నారు. డబ్బుమూటల కోసమే మూసీ ప్రక్షాళన అంటున్నారు. ఇలా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పనిని తప్పుపడుతున్నారు.

-మిథునం, హైదరాబాద్

### అత్యాశకు పోవద్దు

**మనిషిలో** దురాశ పెరిగేకొద్దీ మనసులో తప్పుడు ఆలోచనలు పెరుగుతాయి. ఆ ఆలోచనలు చెడు మార్గాలకు కూడా దారితీసేవిగా ఉంటాయి. దొంగతనాలు హత్యలు, మానభంగాలు, మోసాలు, ఇత్యాది నేరాలు చేసే విధంగా వారిని అత్యాశ దురాశ ప్రోత్సహిస్తుంది. నేడు ఎన్ని విధాలుగా ప్రజలు మోసపోవడం కూడా కొంత మేరకు అత్యాశే కారణం. తేలికగావస్తుందని రాత్రికిరాత్రే భారీలాభాలు వస్తాయని ఆశిస్తే ఉన్నవి పోవడం కాయం. కావునా ఇకనైనా అత్యాశను తగ్గించుకుని మన విలువైన ధనాన్ని కాపాడుకుందాం.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### గల్ఫ్‌లో భారతీయుల ఇక్కట్లు

**పొట్టకూటికోసం,** ఏజెంట్ల మాటలునమ్మి, సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి భారతీయులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి యజమాని ఏమాత్రం మానవత్వం చూపకుండా భారతీయులు చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం వెంటనే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఏజెంట్లను కట్టడిచేసి సామాన్య ప్రజల జీవన, ఆర్థిక స్థితిగతులు మారేలా చర్యలుచేపట్టి వారందరికీ బతుకుతెరువు చూపించేలా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**గత** ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అసెంబ్లీలో ఆడియో సిస్టంను వార్షిక నిర్వహణ కాంట్రాక్టును ఇచ్చేవిషయంలో అర్హత పొందిన ఎల్-1ను కాదని ఎల్-2గా ఉన్న సంస్థకు కాంట్రాక్ట్ ఇవ్వడం వలన ప్రభుత్వానికి 50 లక్షల రూపాయల వరకు అదనపు భారం పడిందని కాగ్ నివేదికలో అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అంటే ఎన్నికల సంఘం మాదిరిగా భారత రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన స్వతంత్ర రాజ్యాంగ సంస్థ. ఆ సంస్థ నివేదికలపై తదుపరిచర్యలుతీసుకోవాల్సిన బాధ్యత పాలకులపైఉంది. లోతుగా పరిశీలిస్తే అప్పటి ముఖ్యమంత్రి బంధువులకు చెందిన సంస్థకి మేలు చేయడానికే కీలక స్థానాల్లో ఉన్న పెద్దలు నిబంధనలకు వ్యతిరేకంగా కాంట్రాక్టు కట్టబెట్టినట్లు అర్థం అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెన్షన్‌దారుల సమస్యలు తీర్చండి

**కేంద్రప్రభుత్వంలోనే** అన్నిశాఖల పెన్షన్‌దారుల ఎన్నో అంశాలు చాలా కాలం నుండి వార్త గానే ఉంటుంది. వాటిలో ఎన్నో కోర్టు తీర్పుఉన్నవే. అయినా ప్రభుత్వం కొంత వరకు మేలు చేసే ముఖ్యమైన వాటి గురించి ఇతర శాఖలకు రిఫరెన్స్‌తో కాలయాపన జరుగుతుంది. పింఛనుదార్లు అందరూ ఆస్తిపరులు కారు. ఒకటో తారీఖుకు ముందే ఎదురుచూపులు తప్పడం లేదు. ఒకపక్క ధరలు, ఛార్జీలు, వగైరాపెంపు తెలిసినదే. యూనియన్ ప్రతినిధులతో చర్చలు నామమాత్రమే. ఈ స్థితిలో పెన్షన్ ధరలు ఆర్థిక భారంతో మానసికంగా వ్యధతో ఉన్నారు. ప్రభుత్వం ఆర్థిక వెసులుబాటు బడ్జెట్‌లో చేసి కామన్ బెనిఫిట్ వచ్చే అంశాలను పరిష్కరించడం అత్యవసరం.

-బొల్లోజు మేఘానాథమ్, విజయవాడ

### కాలుష్యరహిత దీపావళిని జరుపుకుందాం

**దీపావళి** అందరికిఇష్టమైన పండుగ. అయితే కొందరు ఈ దీపావళిని కలుషితం చేస్తున్నారు. అధిక శబ్దములు వచ్చే బాంబులు, పొగవెదజల్లే టపాసులు కాలుస్తూ, పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నారు. అంతేకాదు ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని ఈ ధ్వనులు ఆందోళన కలిగిస్తూ వారి ఆరోగ్యంపైన ప్రభావం చూపుతున్నాయి. కాబట్టి పండుగలనేవి ఆనందంతో, ఇతరులకు ఇబ్బంది కలిగించని రీతిలో, పర్యావరణానికి హాని కలగని విధంగా జరుపుకుందాం.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆర్థిక వ్యవస్థకు పునాది పొదుపు

ఆర్. కిష్టయ్య

ప్రపంచ పొదుపు దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 30న నిర్వహిస్తారు. సామాన్య పౌరులకి పొదుపు ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. స్పెయిన్లో 1921లో మొదటి జాతీయ పొదుపు దినోత్సవం జరుపుకున్నారు. 1924లో ఇటలీలోని మిలన్ నగరంలో జరిగిన మొదటి అంతర్జాతీయ పొదుపు సమావేశంలో అక్టోబరు 30ని ప్రపంచ పొదుపు దినోత్సవంగా ప్రకటించింది. ఇటాలియన్ ప్రొఫెసర్ ఫిలిప్పో రవిజ్జా ఈ రోజును 'అంతర్జాతీయ పొదుపు దినం'గా ప్రకటించారు. దీనిని ప్రపంచ పొదుపు దినం అని కూడా పిలుస్తారు. ప్రపంచ పొదుపు దినం ప్రపంచవ్యాప్తంగా పొదుపుల ప్రోత్సాహానికి అంకితమైన రోజుగా నిర్ణయించబడింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులన్నీ ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించాయి. ప్రస్తుతం ప్రపంచమంతా 'ఇంటర్నేషనల్ సేవింగ్స్ బ్యాంక్స్ ఇన్‌స్టిట్యూట్'కి చెందిన 940 సేవింగ్స్ బ్యాంక్స్ క్రియాశీలకంగా, నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయి. భారతదేశంలోనూ అక్టోబరు 30న ఈ పొదుపు దినోత్సవం జరుపుకుంటారు. పొదుపు స్త్రీ, పురుషులు అనే బేధం లేకుండా చిన్న, పెద్ద ప్రతి ఒక్కరూ పొదుపు చేయడానికి అర్హులే. అయితే పొదుపు అనేది అన్ని విషయాలకు వర్తిస్తుంది. విద్యుత్, నీటిని, ఆహారాన్ని, అనవసరంగా చేయకుండా పొదుపు చేసే ఉద్దేశంతో ఈ దినోత్సవం ప్రారంభించారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ పొదుపు దినం 1955, 1970 మధ్య సంవత్సరాలలో దాని ప్రజాదరణ గరిష్ట స్థాయికి చేరుకుంది.




ఇది ఆచరణాత్మకంగా కొన్ని దేశాలలో నిజమైన సంప్రదాయంగా మారింది. మన పెద్దలు, నిరంతరం మనం సంపాదించే దానికంటే తక్కువ ఖర్చు చేసి భవిష్యత్తులో ఉపయోగం కోసం కొంత భాగాన్ని ఆదా చేసుకోవాలని చెబుతారు. వారు మన ఆదాయానికి అనుగుణంగా డబ్బు ఖర్చు చేయమని కూడా బోధిస్తారు. మన ఖర్చులు మన ఆదాయానికి మించకూడదు. పొదుపు విజయానికి మార్గం. ఆదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్యపరిస్థితి వంటి కఠినమైన సమయాల్లో ఉపయోగించబడుతుంది. పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బును సృష్టించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని జరుపుకుంటాయి. గృహాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పొదుపు ప్రాముఖ్యతలపై ప్రజలకు అవగాహన పెరుగుతుంది. వారు పొదుపు ఎందుకు ముఖ్యం, ఆర్థికవ్యవస్థలో పొదుపుపాత్ర, ప్రతి డిపాజిటర్ దాని అభివృద్ధికి ఎలా దోహదపడుతుంది వంటి అంశాలను హైలైట్ చేసే ఉపన్యాసాలు ఈరోజున నిర్వహిస్తారు. కుటుంబాలు, పిల్లలు, తద్వారా మొత్తం సమాజాన్ని ఆదా చేయడం పొదుపు ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ఒప్పించడం ఈ దినం లక్ష్యం. పొదుపు అనేక రూపాల్లో చేయవచ్చు. విద్యుత్, టెలిఫోన్ ఖర్చులను కేంద్రీకరించడం ద్వారా పొదుపు ప్రారంభించవచ్చు. విద్యుత్ విషయంలో ఒకరు అప్రమత్తంగా ఉండి లైట్లు, ఫ్యాన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించిన వెంటనే ఆపివేయవచ్చు. అదే విధంగా టెలిఫోన్ విషయంలో సరసమైన మోడల్‌ను కొనుగోలు చేయడం ద్వారా ఫోన్‌లో తక్కువ మాట్లాడటం ద్వారా ఆదాచేయవచ్చు. పొదుపు మీకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా, వ్యర్థాలను నివారించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంలో సహాయపడుతుంది. ●

# మహిళా నేతలు సోషల్ మీడియా సవాళ్లను అధిగమించాలి!

శ్రీనివాస్ మాధవ్

మహిళా నేతలు, ముఖ్యంగా మహిళా మంత్రులు, సామాజిక మాధ్యమాలలో వేధింపులపై తరచుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేధింపులు తీవ్రమవుతుండడంతో, సోషల్ మీడియా మహిళా నాయకత్వానికి ఒక కొత్త అడ్డంకిగా మారింది. విద్య, ఉద్యోగ అవకాశాలలో వివక్ష తగ్గినప్పటికీ, రాజకీయరంగంలో మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. సమయ పేదరికం (టైం పావర్టీ) అంటే ఇంటి పనులు, పిల్లల పెంపకంతో తీరిక లేకపోవడం, అభద్రత, నాయకత్వ శిక్షణ అవకాశాల లోపం, నిధులలేమి వంటి సమస్యలు వారిని అడ్డుకుంటున్నాయి. భారతదేశంలో జరిగిన ఏకైక 'టైం యూస్ సర్వే'ప్రకారం 75శాతం మహిళలు రోజూ 204 నిమిషాలు వంట, భోజన ఏర్పాట్ల కోసం, మరో 100 నిమిషాలు ఉచిత గృహ సేవల కోసం వెచ్చిస్తారు. ఇది సమయ పేదరికం సృష్టిస్తుంది. ఈ జాబితాలో కొత్తగా చేరిన సామాజిక మాధ్యమాలు మహిళా నేతల ఎదుగుదలలో ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయి. మహిళలపై వ్యక్తిగత దాడుల ద్వారా వారిని రాజకీయాల నుండి తరిమి కొట్టవచ్చని కొందరు భావిస్తారు. సింట్ మార్టెన్ మాజీ ప్రధాన మంత్రి సిల్వేరియా ఇ జాకబ్స్ ఎత్తిచూపినట్లుగా సోషల్ మీడియా సాధనాల ద్వారా మహిళలపై రాజకీయాల నుంచి దూరం చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అజ్ఞాతంగా కామెంట్ చేయగలిగే అవకాశం ఉండటంతో ట్రోలర్లు, ధైర్యంగా రాస్తున్నారు. అయితే మహిళల గురించి రాసేటప్పుడు ఆ ధైర్యం ఇంకా ఎక్కువగా ఉండటానికి తరతరాలుగా ముదిరిపోయిన పురుషాధిక్యత్యాధోరణి ఒక కారణం కావొచ్చు. ఇవి అన్ని దేశాల్లో ఉన్న సమస్యలే అయినా భారతదేశంలో కుల ఆధిపత్య భావనలు అదనం. ఈ ధోరణికి అడ్డుకట్ట వేయకపోతే మహిళలు ప్రజాక్షేత్రం లోకి పరిపాలనా రంగంలోకి రావడానికి ముందుకు రాకపోవచ్చు. మహిళలు లేకపోతే జరగబోయే నష్టం ఏమిటి అని ప్రశ్నించే వారు తెలంగాణ చరిత్రను తప్పనిసరిగా చదవాలి. సొంత పార్టీలోనే ఎన్నో ఒత్తిళ్లు ఉన్నా, తన పార్టీ నష్టపోయే అవకాశం ఉన్నా తెలంగాణకు కట్టు బడిన సోనియా గాంధీ, యువత ఆత్మహత్యల పట్ల స్పందించి పరంపరగా తెలంగాణ



సమస్యలపై ప్రశ్నలు వేసి నెలల తరబడి పార్లమెంటుపై ఒత్తిడి కొనసాగించిన సుష్మా స్వరాజ్ తెలంగాణ రాష్ట్ర అవతరణలో కీలక పాత్ర పోషించారు. సోషల్ మీడియా యాజమాన్యానికి ఉండే దురాలవాటు అల్గారిథమ్‌తో పోస్టు చేయబడే రాతలను, అభిప్రాయాలను కాలక్రమానుసారం కాకుండా, అమర్యాదగా ఆవేశ పూరితంగా ఉండే పోస్టులపైన ప్రదర్శించడం ద్వారా చదువరులు ఎక్కువ సమయం తమ మీడియాలోనే గడిపేట్లే చేస్తారు. ఇది నీతి నియమాలతో నిమిత్తం లేని వ్యాపారం. కాలిఫోర్నియా పది రోజుల క్రితం 'సోషల్ మీడియా వ్యసనం నుండి బాలలను రక్షించే చట్టం' ఆమోదించింది. పోస్టులను వరుసగా కాలక్రమానుసారం మాత్రమే సోషల్ మీడియా సంస్థలు ప్రదర్శించాల్సి ఉంటుంది. అల్గారిథమ్‌లు, ట్రోలింగ్‌ను ప్రోత్సహించే విధంగా కాకుండా సమర్థవంతమైన నియంత్రణతో పనిచేయాలి. హానికరమైన కంటెంట్‌ను తొలగించడంలో విఫలమైనందుకు సోషల్ మీడియా కంపెనీలపై చర్య తీసుకునేందుకు తగిన చట్టాలను ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలు ఆమోదించాయి. శాసనసభకు ఎంత మంది మహిళలు ఎన్నిక అవుతున్నారు? తెలంగాణ శాసనసభలో 10 మంది మహిళలు (మొత్తం 119శాసన సభ్యులు) ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభలో 22మంది మహిళలు (మొత్తం 175 శాసన సభ్యులు) ఎన్నికఅయ్యారు. మహిళా శాసనసభ్యులు మొత్తం మీద 13 శాతం దాటలేదు. తూర్పు ఆఫ్రికా దేశం రువాండా తమ పార్లమెంటులో 60 శాతం కంటే మించి మహిళలను ఎన్నుకొని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబడింది. మనదేశంలో కూడా 2029 నాటికి నారీ శక్తి వందన్ చట్టం అమలు అయితే తెలుగు శాసనసభలో 100కిపైగా మహిళా సభ్యులుండాలి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఏడువేలకుపైగా మహిళా సర్పంచులున్నారు. తెలంగాణలో ఆరువేలకు పైగా మహిళా సర్పంచులు ఎన్నిక కాబోతున్నారు. వీరు ఒకటి, రెండు మార్లు సర్పంచులుగా పనిచేసి కనుమరుగు అవుతున్నారు. వీరిలో సామర్థ్యం, పట్టుదల ఉన్న వారిని కొంతశిక్షణతో శక్తివంతమైన నేతలుగా మార్చేఅవకాశంఉంది. అట్టి మహిళా సర్పంచులను గుర్తించి నాయకత్వ శిక్షణ అందిస్తే సర్పంచులుగానే ఆగిపోకుండా శాసనసభ, పార్లమెంటు సభ్యులుగా ఎదుగుతారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేస్తాయి. తద్వారా వారు రాజకీయాలలో మరింత సుస్థిరస్థానాన్ని పొందుతారు. ఏడు శతాబ్దాల క్రితం1261లోనే రుద్రమాదేవిని మూడు దశాబ్దాల పాటు కాకతీయ సామ్రాజ్య చక్రవర్తిగా గౌరవించిన తెలుగు ప్రజలు2024లో తాము ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న మహిళా ప్రతినిధులను మరింత గౌరవించడం న్యాయం. ●

# 'మహా' ఎన్నికల్లో రాజుకుంటున్న అసమ్మతి

## రెబెల్ అభ్యర్థులతో పార్టీలకు చిక్కులు



**ముంబయి, అక్టోబరు 29:** మహారాష్ట్ర ఎన్నికలు ఇపుడు దేశం మొత్తం ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. రెండు చీలిక వర్గాలు పోటీ పడుతుండటం ఒకవైపు, మరోవైపు కాంగ్రెస్, బిజెపిలు మహారాష్ట్ర ఎన్నికల బరిలో దూసుకు వస్తున్నాయి. మరోపక్క సీట్లురాని రెబెల్ అభ్యర్థులు కూడా రంగంలోకి దిగి ప్రధాన పార్టీలకు చిక్కులు తెస్తుండటంతో టికెట్లు పొందిన అభ్యర్థులకు కలవరం పెరిగింది. ఇపుడు ప్రధాన పార్టీలకంటే చీలికవర్గాల పార్టీలపైనే అందరి దృష్టిపడింది. ఓటర్ల నజర్ ఎవరివైపు ఉంటుందనేది అందరికీ సందిగ్ధంగానే ఉంది. మహారాష్ట్రలో తీవ్ర తర్జనబర్జనల అనంతరం మహా వికాస్ ఆగడాడి 85 సీట్లచొప్పున మొత్తం మూడుపార్టీలు పోటీచేయాలని నిర్ణయించాయి. అయినా కూడా 16 సీట్లపై ఇప్పటికీ మూడు పార్టీల్లో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఇక మిత్రపక్షాలు అఖిలేష్‌యాదవ్ సమాజ్‌వాదిపార్టీ ఇపుడు పోటీకోసం సీట్లకోసం ఎదురుచూస్తోంది. అధికార పార్టీ మహాయుతి కూటమిలో కూడా ఈ అంతర్గత కుమ్ములాటలుపోలేదు. బిజెపి 150 స్థానాలకు పోటీచేస్తుంటే ఇప్పటివరకూ 146 సీట్లకు పోటీచేస్తున్నట్లుప్రకటించింది. నాలుగు సీట్లు చిన్నపార్టీలకు కేటాయించారు. యువ స్వాభిమాన్‌పార్టీ, రాష్ట్రీయ సమాజ్ పక్ష, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అథవాలే వర్గం, జన సురాజ్యశక్తి పక్షలకు కేటాయించారు. అయితే ఇద్దరు బిజెపి అభ్యర్థులు ఏక్‌నాథ్‌షిండే వర్గంలో ముంబాదేవినుంచి శైనాఎన్సీ, సంగామ్నర్‌స్థానంనుంచి అమోల్ ఖాతల్‌లు ఇద్దరూ షిండే శివసేననుంచే పోటీలో ఉన్నారు.దీనితో శివసేన, ఎన్సీపీ అజిత్‌పవార్ కూటమికి మొత్తం మహాయుతిలో 138 స్థానాలు లభించాయి. షిండే వర్గం అంతకుముందు 65 మందిని ప్రకటించింది. సోమవారం మరో 15 మందిని ప్రకటించింది. మొత్తం 80 మందిని ప్రకటించింది. అలాగే బిజెపి, శివసేనలు రెండుసీట్లచొప్పున చిన్నపార్టీలకు కేటాయించాయి. జన్‌సురాజ్‌పార్టీ,రాజశ్రీ సాహుపక్ష అగాధికి ఒక్కొక్క స్థానం కేటాయించాయి. 58 స్థానాలను అజిత్‌పవార్‌ఖు ఇస్తే 51 స్థానాలను ప్రకటించారు. ఇక ఎంవిఎ పరంగాచూస్తే కాంగ్రెస్ ఇప్పటికే 103 మందినిప్రకటించింది. థాకరే శివసేన 87 మందినిప్రకటిస్తే ఎన్సీపీ శరద్‌పవార్ 82 స్థానాలనుప్రకటించింది. మొత్తం 288 స్థానాల్లో 272 స్థానాలకు అభ్యర్థులనుప్రకటించారు. కొన్ని సీట్లకు ఇప్పటికీ నిర్ణయాలుతీసుకోవడంలో జాప్యం జరుగుతోంది. ఇపుడు జరుగుతున్న ఎన్నికలు గడచిన కొన్నేళ్లుగా మహారాష్ట్రలోఉన్న రాజకీయ పరిస్థితులకు రిఫరెండమ్ లాంటిదనే చెప్పాలి. లోక్‌సభకు 48 స్థానాలున్న మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్ తర్వాత అంతటి ప్రాధాన్యత సంతరించుకుంది. 80 స్థానాలు దిగువసభలో ఉన్నాయి. గేట్‌వేటు ఢిల్లీ అని కూడా మహారాష్ట్రకు పేరుంది. గడచిన రెండేళ్లుగా రాష్ట్రం రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. శివసేన చీలకలు, ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలిపోవడం, మళ్లీ బిజెపి పగ్గాలుచేపట్టడం, శివసేన రెబెల్‌వర్గాన్ని చేరదీయడం వంటివిజరిగాయి. అలాగేనేషనలిస్టు కాంగ్రెస్ పార్టీలో చీలిక తెచ్చి అజిత్‌పవార్ అధికార కూటమిలో చేరి డిప్యూటి సిఎం కాగలిగారు. ఈపరిస్థితులు బిజెపి ఆ మిత్రపక్షాలపై లోక్‌సభ ఎన్నికల్లో పడ్డాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో విపక్షంలోని ఎంవిఎ పార్టీలు 48 స్థానాల్లో 30 స్థానాలు గెలిచాయి. అధికార కూటమికి కేవలం 17 మాత్రమే దక్కాయి. ఒకస్థానం స్వతంత్ర అభ్యర్థికి వెళ్లింది. థాకరే శివసేన తొమ్మిది స్థానాలు గెలిస్తే షిండే వర్గం ఏడుస్థానాలు గెలిచింది. ఇక ఎన్సీపీ శరద్‌పవార్ ఎనిమిదిస్థానాలు, అజిత్‌పవార్ వర్గం కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం నుంచి 13స్థానాలు గెలిచింది. బిజెపి 23 నుంచి తొమ్మిది స్థానాలకు పడిపోయింది.



మంగళవారం వాయనాడ్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ప్రియాంక

# ఉత్తరకొరియా ప్రెసిడెంట్ హత్యకు కుట్ర?

## భద్రత మరింత పటిష్టం



**ప్యాంగ్‌యాంగ్, అక్టోబరు 29:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ హత్యకు కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన భద్రతను కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. ఈ మేరకు దక్షిణ కొరియాకు చెందిన స్పై ఏజెన్సీ చట్టసభ్యులకు ఈ విషయాన్ని తెలి పింది. ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎన్‌ఐ ఎస్) పార్లమెంటరీ ఆడిట్ సెషన్‌లో ఈ విషయాలను వెల్లడించింది. కమ్యూనికేషన్ జామింగ్ వాహనాలు, డ్రోన్‌లతో కిమ్‌పై దాడులు జరిపే అవకాశాన్ని గుర్తించినట్లు తెలిపింది. దీంతో ఆయనకు భద్రతను పెంచినట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో సామాజిక కార్య కలాపాల్లో ఎక్కువగా కనిపిస్తున్నట్లు పేర్కొంది. ఈ యేడాదిలో దాదాపు 110 కార్య క్రమాలకు హాజరైనట్లు గుర్తించింది. మరోవైపు కిమ్ తాత కిమ్ ఇల్-సుంగ్ ఏర్పాటు చేసిన క్యాలెండర్, దేశ భావజాలానికి చెందిన జూచేని కిమ్ సర్కారు పాటించడం ఆపేసి నట్లు ఏజెన్సీ తెలిపింది. దీనికి బదు లుగా దేశంలో కిమ్ తనదైన ముద్ర ఉండేలా కొత్త భావజాలాన్ని బలోపే తం చేసేందుకు ప్రయత్నాలు సాగి స్తున్నట్లు సమాచారం.

# జార్ఖండ్ అసెంబ్లీకి కాంగ్రెస్ తుదిజాబితా విడుదల



**రాంచి, అక్టోబరు 29:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన తుదిజాబితాను ప్రకటించింది. స్వేతా సింగ్‌ను బొకారోనుంచి అజయ్‌దూబేను ధన్‌బాద్‌నుంచి కాంగ్రెస్ పార్టీ పోటీకి దించుతోంది. ఈ రెండు నియోజకవర్గాలు కూడా నవంబరు 20వ తేదీనే పోలింగ్‌కు వస్తున్నాయి. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ మంగళవారం కావడంతో అభ్యర్థులు ముందు హడావిడిగా నామినేషన్లు దాఖలు చేసారు. 2019లో కూడా శ్వేతాసింగ్ బొకారో అభ్యర్థిగాపోటీచేసారు. బిజెపి బిరంచినారాయణ్ చేతిలో 10వేల ఓట్ల తేడాతో ఓటమి చవి చూసారు. మాజీ ఎమ్మెల్యే సమరేష్‌సింగ్ కోడలు అయిన శ్వేతాసింగ్ జార్ఖండ్‌కు సంబంధించి ప్రముఖ నేతల్లో ఒకరుగా కొనసాగుతున్నారు. ఇక అజయ్‌దూబేను ధన్‌బాద్‌కు ఎంపికచేసారు. కాంగ్రెస్ పార్టీలోనే సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. పార్టీలో అనేక పదవులు కూడా నిర్వహించారు. 2014లో లోక్‌సభ అభ్యర్థిగా ధన్‌బాద్ నుంచే పోటీచేసి బిజెపికి చెందిన పిఎన్‌సింగ్‌చేతిలో 2.92 లక్షల ఓట్ల తేడాతో ఓటమి చవిచూసారు. ఇపుడు వీరిద్దరితో కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ జార్ఖండ్‌లో మొత్తం 30 మంది అభ్యర్థులనుప్రకటించింది. మొదటిజాబితాలో 21 మంది అభ్యర్థులను నామినేట్‌చేస్తే రెండో జాబితాలో ఏడుగురు, తుదిజాబితాలో తాజాగా మంగళవారం రెండు సీట్లకు అభ్యర్థులనుప్రకటించేసింది. జార్ఖండ్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఒకరికి టికెట్ తిరస్కరించింది. ఉమాశంకర్ అకేలా బర్హి స్థానంనుంచి పోటీ చేసారు. ఆయనకు టికెట్‌ను నిరాకరించింది. దీనితో ఆయన సమాజ్‌వాది పార్టీ టికెట్‌పై పోటీకి దిగారు.జార్ఖండ్ అసెంబ్లీకి జరిగే 81 సీట్లలో పోలింగ్ రెండువిడతలుగా జరుగుతున్నది. నవంబరు 13, 20 తేదీల్లో పోలింగ్, 23వ తేదీ ఓట్లలెక్కింపు వెనువెంటనే ఫలితాలను ప్రకటించడం జరుగుతుంది.



# టికెట్ దక్కలేదన్న నిరాశతో అజ్ఞాతంలోకి వెళ్లిన మహారాష్ట్ర ఎమ్మెల్యే

**ముంబయి, అక్టోబరు 29:** మహారాష్ట్ర ఎన్నికల వేళ ఓ అనూహ్య విషయం వెలుగులోకి వచ్చింది. టికెట్ దక్కలేదని సిట్టింగ్ ఎమ్మెల్యే ఒకరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తనను కాదని మరొకరికి టికెట్ ఇవ్వడంతో ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మహారాష్ట్రలో ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. టికెట్లు దక్కినవారు విజయం కోసం పోరాడుతుంటే దక్కనివారు నిరాశలో మునిగిపోయారు. అలా సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన శ్రీనివాస్ వంగకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన పార్టీ మరోసారి టికెట్ ఇవ్వలేదు. ఆయనకు బదులు పాల్ఘర్ స్థానం నుంచి మాజీ ఎంపి రాజేంద్ర గోవిట్‌ను బరిలోకి దింపింది. దాంతో శ్రీనివాస్ తీవ్ర వేదనకు గురయ్యారని సన్నిహితులు వెల్లడించారు. 2022లో ఉద్ధవ్ ఠాక్రే వర్గాన్ని వీడి, చీలికవర్గమైన షిండే వర్గంతో వెళ్లినందుకు తగిన శాస్తి జరిగిందని కన్నీటిపర్యంతమైనట్లు పేర్కొన్నారు. విధేయులైన సభ్యులను ఏక్‌నాథ్ షిండే పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఆ తర్వా త నుంచి శ్రీనివాస్ జాడ తెలియ రావడం లేదు. ఆయన ఫోన్ స్విచాఫ్ వస్తుండటంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆయనకోసం గాలిస్తున్నారు. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. 23న ఓట్ల లెక్కింపు చేపడతారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈ రోజే ఆఖరు తేదీ.

# హెజ్‌బొల్లా అధినేతగా డిప్యూటీ జనరల్ నయీం ఖాసిమ్




**బీరూట్, అక్టోబరు 29:** లెబనాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న హెజ్‌బొల్లా గ్రూప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల హత్యకు గురైన సంస్థ చీఫ్ హసన్ నస్రల్లా వారసుడిగా డిప్యూటీ జనరల్ నయీం ఖాసిమ్‌ను ఎన్ను కుంది. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబరు 27న బీరూట్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హసన్ నస్రల్లా మరణించిన సంగతి విదితమే. ఇజ్రాయెల్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో నస్రల్లా మరణంతో హెజ్‌బొల్లాకు భారీ దెబ్బే తగిలింది. నస్రల్లా హత్య తర్వాత అతని బంధువు హషీమ్ సఫీద్దీన్‌ను వారసుడిగా భావించారు. అయితే, తమ దాడుల్లో సఫీద్దీన్ కూడా మరణించినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ ఐడిఎఫ్ ప్రకటించింది. ఆ తర్వాత హెజ్‌బొల్లా కూడా ఈ విషయాన్ని ధ్రువీ కరించింది. ఈ నేపథ్యంలోనే నయీం ఖాసిమ్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

**ఎవరీ నయీం ఖాసిమ్?:** హెజ్‌బొల్లాలో నయీం ఖాసిమ్‌కు వ్యూహకర్తగా పేరుంది. నస్రల్లా మరణం తర్వాత ఆయన బంధువు సఫీద్దీన్‌కు పగ్గాలు అప్పగించే అవకాశమున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ.. సీనియారిటీ పరంగా నయీం ఖాసిమ్ ముందు వరుసలో ఉన్నాడు. అంతేకా కుండా నస్రల్లా హత్య తర్వాత తొలిసారిగా పరిష్కారం దిశగా మాట్లాడింది ఈయనే. ఓవైపు హెజ్‌బొల్లా చీఫ్ మరణంతో యుద్ధం ముగియ లేదని హెచ్చరిస్తూనే.. కాల్పుల విరమణే ఈ సమస్యకు పరిష్కారం చూపుతుందని చెప్పాడు. ఈ క్రమంలోనే ఈ నెల 15న ఆయన ఓ ప్రకటన కూడా విడుదల చేశాడు.

అంతేకాకుండా గ్రూప్ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావడంతో నయీం ఖాసిమ్ కీలకంగా వ్యవహరిస్తారు. సంస్థాగత సమస్యలు తలెత్తి నప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని పరిష్కరిస్తారనే పేరుంది ఖాసిమ్ మంచి వక్త కూడా. నస్రల్లా మరణం తర్వాత.. గ్రూప్ సభ్య లు డీలా పడిపోకుండా వారిలో స్ఫూర్తి నింపేం దుకు ఖాసిమ్ మూడు ప్రసంగాలు ఇచ్చినట్లు స్థానిక మీడియా కథనాలు వెలువరించింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విమరణకు లెబనాన్ పార్లమెంట్ స్పీకర్ నబీబెర్రి చేసిన ప్రయత్నాలకు ఖాసిమ్ పూర్తి మద్దతిచ్చాడు. లెబనాన్‌లో దా డులు ఆపడానికి గాజాలో యుద్ధం ముగియా లన్న షరతు పెట్టకుండా హెజ్‌బొల్లా మద్దతి వ్వడం ఇదే తొలిసారి. 'కాల్పుల ఒప్పందం దిశగా లెబనాన్ స్పీకర్ చేస్తున్న రాజకీయ ప్రయ త్నాలకు మద్దతిస్తున్నాం. అప్పటికీ.. ఒప్పందం కుదుర్చుకోకుండా లెబనాన్ పౌరులే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడితే.. గట్టిగా బుద్ధి చెబుతాం. ఆ దేశపు నడిబొడ్డున దాడి చేసే సత్తా మాకుంది' అంటూ ఓవైపు సంధికి మొగ్గు చూపుతూనే పరోక్షంగా ఇజ్రా యెల్‌కు హెచ్చరి కలు పంపాడు. అయితే, ఓవైపు ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడులకు దిగిన తరుణంలో, నూతన చీఫ్ సారథ్యంలో హెజ్‌బొల్లా కాల్పుల విరమణకు మొగ్గు చూపుతుందా? ఇరాన్‌కు మద్దతిస్తూ దాడులు కొనసాగిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# క్యాస్టింగ్‌కౌచ్ కేసుల్లో 26 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు

## హైకోర్టుకు కేరళ ప్రభుత్వ నివేదిక



**కోచి, అక్టోబరు 29:** క్యాస్టింగ్‌కౌచ్‌కు సంబంధించి జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోనికి తీసుకుని జరిపిన దర్యాప్తుల్లో ఇప్పటివరకూ 26 ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేసినట్లు కేరళ ప్రభుత్వం హైకోర్టుకు నివేదికిచ్చింది. మళయాళ చిత్రపరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులపై జస్టిస్ హేమకమిటీ తన నివేదికను ముఖ్యమంత్రికి ఒదచేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటుచేసి నివేదిక ఆధారంగా దర్యాప్తులకు ఆదేశాలు జారీచేసారు. సిట్ ఇప్పటివరకూ 26 ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేసినట్లు తెలిపారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023 లోని సెక్షన్ 173 ప్రకారం ఈకేసులు నమోదయ్యాయని కేరళ ప్రభుత్వం కోర్టుకు విన్నవించింది. అలాగే మొత్తం 10కిపైగా ప్రాథమిక విచారణలు కూడా నిర్వహించామని, మరో నాలుగు కేసులును సిట్ దర్యాప్తుచేయాల్సి ఉందని తెలిపారు. కేసుల విచారణకు సంబంధించిన ప్రగతి నివేదికను కూడా అందచేస్తామని తెలిపింది. జస్టిస్ ఎకె జయశంకరన్ నంబియార్; జస్టిస్ సిఎస్ సుధలతో కూడిన హైకోర్టు బెంచ్ ఈకేసులను పర్యవేక్షణచేస్తోంది. అయితే ఈ 26 ఎఫ్‌ఐఆర్‌లలో కేవలం ఎనిమిది కేసుల్లోనే నిందితుల పేర్లుఉన్నాయని, 189 కేసుల్లో నిందితులపేర్లను దాచిపెట్టారని, మొత్తం ఇప్పటివరకూ 40 ఫిర్యాదులు వచ్చినట్లు సిట్ కోర్టుకు వెల్లడించింది. జస్టిస్ హేమ కమిటీ నివేదిక ఆధారంగా 51 మంది చిత్రపరిశ్రమలోని ప్రముఖులపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేసారు. వీరంతా మహిళలను మోసం చేసి వారిని తమ శారీరక అవసరాలకు వాడుకుంటూ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఆగస్టులో ఈ నివేదిక వెల్లడించిన తర్వాత మాజీ నటీమణులు బహిరంగంగానే తమకు ఎదురయిన అనుభవాలను పోలీసులకు వివరించారు. దీనితో పోలీసులు కూడా అప్పటికప్పుడు చిత్రపరిశ్రమకు చెందిన 11 మందిప్రముఖులపై కేసులునమోదుచేసారు. నటుడు సిపిఎం ఎమ్మెల్యే ముకేష్ మాధవన్, నివిన్ పాలీ, జయసూర్య, ఎడవెల బాబు, మనియన్ పిల్లా రాజు, డైరెక్టర్లు రంజిత్, ప్రకాష్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌లు విచు, నోబుల్ వంటి వారిపై కేసులు నమోదుచేసి అరెస్టుచేసారు. వీరిలో సిద్ధికి ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా ముందు తిరస్కరించినా తర్వాత హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

# జీషన్ సిద్ధికీని హెచ్చరించిన యువకుడి అరెస్టు

## సల్మాన్ వర్సెస్ బిష్ణోయ్ కేసులో మరో ట్విస్ట్

**నోయిడా, అక్టోబరు 29:** బాలివుడ్‌నటుడు సల్మాన్ ఖాన్, మాజీ మంత్రి కుమారుడు జీషన్ సిద్ధికీకి హెచ్చరికలు పంపించిన 20 ఏళ్ల బాలుడిని పోలీసులు అరెస్టుచేసారు. ముంబయి పోలీసులు 20 ఏళ్ల గుఫ్రాన్‌ఖాన్‌ను కస్టడీలోకి తీసుకుని ఆ తర్వాత ట్రాన్సిట్ రిమాండ్‌పై తరలించారు. రరెండురోజులక్రితమే అజిత్‌పవార్ వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న జీషన్ సిద్ధికీ కార్యాలయానికి ఈ బెదిరింపులు అందాయి. భారీ మొత్తం నగదు చెల్లించలేనిపక్షంలో సల్మాన్‌ఖాన్, ఎమ్మెల్యేలకు దివంగత మంత్రికి పట్టిన గతే పడుతుందని హెచ్చరికలు జారీ చేసారు. దీనితో జీషన్ సిద్ధికీ కార్యాలయం పోలీసులకు ఫిర్యాదుచేసి ఎఫ్‌ఐఆర్ నమోదు చేయించారు. దీనితో పోలీసులు మహమ్మద్ తయ్యబ్ అనే వ్యక్తి ఈ హెచ్చరికలు చేసాడని గుర్తించి ఆతడిని అరెస్టు చేసారు. అంతకు ముందు ముంబయి పోలీసులు షేక్ హుస్సేన్; షేక్ మౌసిన్ అనే ఇద్దరు వ్యక్తులను అరెసు చేసారు. 24 ఏళ్ల జెంషడ్‌పూర్ కూరగాయల వ్యాపారిని కూడా అరెస్టుచేసారు. ట్రాఫిక్‌పోలీస్ వాట్సాప్ హెల్ప్‌లైన్‌కు ఈ హెచ్చరికలు పంపించాడు. ఈ హెచ్చరికలో సల్మాన్ ఐదు కోట్లు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సల్మాన్‌ఖాన్‌కు అంతకుముందే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌నుంచి బెదిరింపులు వస్తున్నాయి. గ్యాంగ్ అనుమానితులు కొందరు నటుడి బాంద్రా నివాసంవద్ద కాల్పులు కూడా జరిపారు. దీనితో సల్మాన్‌కు సెక్యూరిటీని పెంచారు. అంతకు ముందు ఇదే నెలలో మాజీ ఎమ్మెల్యే ఎన్సీపీ అజిత్‌వర్గం నాయకుడు బాబా సిద్ధిఖీని బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్చిచంపారు. ముంబయిలోని జీషన్ కార్యాలయంలోనే అతిసమీపం నుంచి కాల్పులు జరపగడంతో బాబా సిద్ధికీ చనిపోయారు. ఆ తర్వాత ఇపుడు జీషన్ సిద్ధికికి మళ్లీ బెదిరింపులు అందుతున్నాయి.



# అకునూర్ సెక్టార్‌లో ఉగ్రవాదుల కాల్చివేత



**శ్రీనగర్, అక్టోబరు 29:** జమ్ముకాశ్మీర్‌లోని అకు నూర్ సెక్టార్‌లో ఆర్మీ అంబులెన్స్‌పై దాడిచేసిన ముష్కరులు ముగ్గరిని భద్రతా దళాలు మట్టు బెట్టాయి. 27 గంటలపాటు కొనసాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో చివరకు ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. సోమవారం ఉగ్రవాదులు ఆర్మీ కాన్వాయ్‌లోని అంబులెన్స్‌పై దాడి చేసారు. అంబులెన్స్‌కు సుమారు 12 వరకూ బుల్లెట్లు కూడా తగిలినట్లు భద్రతాదళాలు గుర్తించాయి. సోమవారం సాయంత్రానికే ఒకరిని మట్టుబెట్టిన ఉగ్రవాదులు మంగళవారం మరో ఇద్దరిని కూడా నిర్మూలించినట్లుప్రకటించారు. జోగ్వాన్ గ్రామం లోని అస్సన్ దేవాలయం సమీపంలో జరిగిన ఈ కాల్పుల్లో ఇద్దరు అంతం అయినట్లు చెప్పారు. ఉదయం ఏడు గంటలనుంచి ప్రారంభించిన కాల్పులు రెండుగంటల్లోనే ఉగ్రవా దులను పట్టుకుని కాల్చివేయగలిగారు. బిఎంపి 2 ఇన్‌ఫాంట్రీ కంబాట్ వాహనాలు, ప్రత్యేక దళాలు, ఎన్ఎస్‌జి కమాండోలు హెలికాప్టర్లు, డ్రోన్లనుంచి కదలికలకు సంబంధించిన సమా చారం అందచేయడంతో ఎన్‌కౌంటర్ మరింత సులువయింది. మంగళవారం ఉదయానికల్లా ఉగ్రవాదులను చుట్టుముట్టి కాల్పులు జరిపారు. దీనితో గత్యంతరంలేని పరిస్థితుల్లో కాల్పులు ఉధృతంచేసారు. నాలుగేళ్ల బెలియం మాలినోయిస్ సర్వీస్ జాగిలం ఈఎన్‌కౌంటర్‌లో తీవ్రస్థాయి గాయాలు చవిచూసింది. ఆపరేషన్‌లో కూడా పాల్గొన్న ఈజాగిలం తీవ్రగాయాలతో మృతి చెందిందని భద్రతా బలగాలు ప్రకటించాయి.

# సర్దార్ పటేల్ కీర్తిని తుడిచిపెట్టే ప్రయత్నాలు జరిగాయి

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** గతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీర్తిని తుడిచిపెట్టడానికి, ఆయన వారసత్వాన్ని అణగదొక్కడానికి ప్రయత్నాలు జరిగాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో జెండా ఊపి ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భారత స్వాతంత్ర్య పోరాటం అనంతరం పటేల్ చొరవతోనే 550 సంస్థానాలు భారత్‌లో విలీనమై దేశం ఏకమైందని పేర్కొన్నారు. జునాగఢ్, హైదరాబాద్, లక్షదీవులను భారత్‌లో కలిపేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయన్నారు. పటేల్ దేశం కోసం ఎంత చేసినప్పటికీ ఆయనకు భారతరత్న ఇవ్వడానికి గత ప్రభుత్వం చాలాకాలం నిరాకరించిందని విమర్శించారు. సర్దార్ పటేల్ 1950లో మరణించారని ఆయన మరణించిన 41 సంవత్సరాల తర్వాత 1991లో ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారన్నారు. అయితే ప్రధాని మోడీ గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కెవాడియాలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, సముచిత రీతిలో సత్కరించారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు దేశ ప్రజలు ఎంతో ఐక్యంగా ఉన్నారన్నారు. 2047 నాటికి భారత్‌ను సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచంలోనే అగ్ర గామిగా మార్చేందుకు తమ ప్రషభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రతిఏటా పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా జరుపుకుంటోందని ఇందులో భాగంగా రన్‌ఫర్‌యూనిటీని నిర్వహిస్తామని అయితే ఈ ఏడాది అదే తేదీలో దీపావళి పండుగ ఉన్నందున రెండు రోజులు ముందుగానే నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహంగా గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహం చరిత్ర సృష్టించింది. దీని ఎత్తు 597 అడుగులు. ఇది గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలో ఉంది. స్వాతంత్ర్య ఉద్యమ సమ యంలో, ఆ తర్వాత భారత ప్రజలను ఐక్యంగా ఉంచేందుకు పటేల్ చేసిన కృషికి స్మృతిగాదీనిని నిర్మించారు. 180 కి.మీ. వేగంతో గాలులు వీచినా రెక్టార్ స్కేల్‌పై 6.5 తీవ్రతతో భూకంపం వచ్చినా తట్టుకునేలా విగ్రహాన్ని నిర్మించారు. గత వందేళ్లలో గరిష్టంగా వచ్చిన వరద ముప్పును అంచనావేసి దాన్ని తట్టుకునేలా పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

# మహారాష్ట్రలో డ్రోన్లు, పారాగ్లైడర్లు, హాట్ ఎయిర్‌బెలూన్లు ఎగురవేయడంపై నిషేధం




**ముంబయి, అక్టోబరు 29:** మహారాష్ట్ర ఎన్నికల వేళ ముంబయి పోలీసులు కీలక ఆదేశాలు ఇచ్చారు. డ్రోన్లు, పారాగ్లైడర్లు, రిమోట్ కంట్రోల్‌తో నడిచే మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హాట్ ఎయిర్‌బెలూన్లు ఎగురవేయడంపై నిషేధం విధించారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 29 వరకు మొత్తం 30 రోజులు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయని మంగళవారం అధికారులు వెల్లడించారు. ఉగ్రముప్పు కారణంగా ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. ఉత్తర్వుల ప్రకారం వివిఐపిలను లక్ష్యంగా చేసుకునేందుకు, ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేసేలా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసేందుకు ఉగ్రవాదులు, సంఘవ్యతిరేక శక్తులు వాటిని వినియోగించుకునే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఎగిరే వస్తువుల ద్వారా ఎలాంటి విధ్వంసం జరగకుండా తగిన ఆంక్షలు అవసరమని పేర్కొన్నారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించేవారు శిక్షార్హులని తెలిపారు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం వాడివేడిగా జరుగుతోంది. 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. నవంబర్ 26, 2008న ముంబయిలో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. అత్యంత రద్దీగా ఉండే ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, నారిమన్ లైట్‌హౌస్ ఇలా వరుసగా 12 చోట్ల ఏకధాటిగా కాల్పులు, బాంబుల మోత మోగింది. దాదాపు 60 గంటల పాటు సాగిన ఆ మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు.

మొత్తం ప్రాణాలు కోల్పోయిన వారిలో కేవలం భారతీయులే కాకుండా మరో 14 దేశాలకు చెందిన పౌరులు కూడా ఉన్నారు. మరోసారి అలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించారు.

# నేను అందరిలాంటి అమ్మాయినే

## విమర్శలపై సాధ్విని జయాకిషోరి స్పందన



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** లగ్జరీ బ్యాగ్‌తో కనిపించి, మతబోధకురాలు, గాయకురాలు జయాకిశోరి విమర్శలు ఎదుర్కొన్నారు. ఇటీవల ఎయిర్‌పోర్టులో ఆమె రూ.రెండులక్షల విలువైన డియోర్ బ్యాగ్‌తో ఉన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. దాంతో నెట్టింట్లో తనపై వచ్చిన నెగెటివ్ కామెంట్లపై ఆమె స్పందించారు. నేను అందరిలాంటి అమ్మాయినే. ఒక సాధారణమైన ఇంట్లో నా కుటుంబంతో కలిసి నివసిస్తున్నాను. కష్టపడి పనిచేయండి. డబ్బు సంపాదించండి. మీతోపాటు మీ కుటుంబానికి మంచి జీవితాన్ని ఇవ్వండి. మీ కలలు నెరవేర్చుకోండని యువతకు నేను చెపుతుంటాను అని జయ కిశోరీ అన్నారు. అలాగే ఆ బ్యాగ్ లెదర్‌దనే విమర్శలు కూడా వచ్చాయి. వాటిపై ఆమె మాట్లాడుతూ వినియోగదారులు కోరుకున్నట్లుగా ప్రత్యేకంగా రూపొందించిన బ్యాగ్ ఇది. అందుకే దానిపై నా పేరు కూడా ఉంటుంది. నేనెప్పుడూ లెదర్ వాడలేదు. నా మాటలు పూర్తిగా గమనిస్తే ప్రతిదీ మాయ అని నేను ఎప్పుడూ చెప్పలేదు. డబ్బు సంపాదించొద్దు, అన్నింటిని త్యజించండి అని చెప్పలేదు. నేను చేయనివాటిని ఎలా చెప్తాను. నేను సాధ్విని కాదనే స్పష్టత నాకు మొదటి నుంచి ఉంది. ఇదంతా నెగెటివ్ పబ్లిసిటీ అని ఆమె చెప్పారు. తనను అనుసరించి, విశ్వసించేవారికి కోసమే ఈ వివరణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకునేంత పిచ్చిదాన్ని కాదని వ్యాఖ్యానించారు. ఆమె లగ్జరీ బ్యాగ్‌తో కనిపించిన దృశ్యాలు వైరల్ కావడంతో కొందరు నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. డబ్బు, వస్తువులపై వ్యామోహం ఉండకూడదనేలా ఆమె బోధనలు ఉంటాయి అంటూ కామెంట్లు పెట్టిన నేపథ్యంలో ఆమె స్పందన వచ్చింది.

## వైశాకి స్పోర్ట్స్ పార్క్ అభివృద్ధికి వినతపత్రం అందజేసిన సనపల వరప్రసాద్



మాధవదార, అక్టోబర్, 29, ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్ –5 కమిషనర్ ఆఫీస్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా 50 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,వైశాఖి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైశాకి స్పోర్ట్స్ పార్కులో హాలో మౌలిక వసతులు కల్పించాలని, పార్కు గోడలకు పెయింటింగ్స్ వేయాలని, చిన్న పిల్లలకు ఆట వస్తువులు కల్పించాలని ఈ సందర్భంగా జోన్ పై కమిషనర్ బొడ్డేపల్లి రాముని కోరారు. ఈ విషయమై కమిషనర్ సానుకూలంగా స్పందించారని వరప్రసాద్ తెలిపారు.

## ఆనందపురం మండలంలో బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

ఆనందపురం, అక్టోబర్, 29, ప్రభాతవార్త



ఆనందపురం మండలలోని వేములవలస, ఆనందపురం గ్రామాల్లో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ ప్రముఖ్,విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ ఆనందపురం మండలంలో అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందిఅని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీదే అగ్రస్థానం అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విశేష స్పందన లభిస్తోందని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విశాఖ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. బిజెపి కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలను తీసుకువెళ్లాలని సూచించారు మన ఆనందపురం మండలంలో ప్రధానమంత్రి ప్రజ్వల గ్యాస్ పథకం కింద 16 కనెక్షన్లు లబ్ధిదారులకు అందించామన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు కావలసినవారు దగ్గర్లో ఉన్న ఇండియన్, భారత్, హెచ్.పి.గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డి.పి.జే.ఎస్.వి.రత్నం,బంక సీతంనాయుడు,రామ్ సింగ్,వినయ,గెద్ద రమణ, పి.శంకరావుర్,ఆర్.వెంకట రావు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సకాలంలో స్పందించిన జీవీఎంసీ సిబ్బంది



మాధవదార, అక్టోబర్, 29, ప్రభాతవార్త

నగరంలో గల కంచరపాలెం పాలిటెక్నిక్ కాలేజీ ఎదురుగా జాతీయ రహదారిపై ఆవును గుర్తు తెలియని కారు గుద్దడం జరిగింది.ఈ సంఘటన ఆవుకు తీవ్ర గాయాలు అయ్యి కాలు విరిగి లేవలేని పరిస్థితి ఏర్పడింది.విషయం తెలుసుకున్న జీవీఎంసీ 50వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్,సూపర్వైజర్ చిరంజీవి సంఘటన స్థలానికి వెళ్లి ఆవుకు ప్రాథమిక చికత్స చేసి జీవీఎంసీ వెటర్నరీ హాస్పిటల్ హాస్పిటల్ కు తరలించారు.జీవీఎంసీ సిబ్బంది తీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 300 మందికి పరీక్షలు

ఆనందపురం, అక్టోబర్, 29, ప్రభాతవార్త




అనందపురం మండలంలోని శొంఠ్యాంలో ఉన్న శ్రీ వెంకట్ విద్యాపీఠ్ పాఠశాల ఆవరణలో 'ఆరోగ్యవంతమైన భారతదేశం' అనే కార్యక్రమంలో భాగంగా విజన్ ట్రీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరం మైన వారికి ఉచితంగా చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఎం.డి డాక్టర్ మధు ఉద్దరాజు మాట్లాడుతూ మంచి జీవనశైలిని అలవర్చుకొని కంటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాఠశాల డైరెక్టర్ రొంగలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో కంటి సమస్యలు వారి విద్యా పనితీరు, అభ్యసన సామర్థ్యాలను దెబ్బతీస్తుందని విటమిన్ ఎ,సి, జింక్, ఒమేగా కలిగి ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలన్నారు. కంప్యూటర్ స్క్రీన్, సెల్ ఫోన్ స్క్రీన్ లకు దూరంగా ఉండడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మ, ప్రిన్సిపాల్ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో కెరియర్ అవకాశాలపై అవగాహన సదస్సు


మాధవదార, అక్టోబర్, 29, ప్రభాతవార్త



సత్య డిగ్రీ మరియు పిజి కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఐ.టి బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్ (బి.పి.ఎమ్) పై పారిశ్రామిక ఉద్యోగ అవకాశాల పై అవగాహన సదస్సు జరిగింది.శ్రీ ఆర్ .ఎల్ నారాయణ (డబ్ల్యూ.ఎన్.ఎస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ లోకేషన్ హేడ్ హైద్రాబాద్) మాట్లాడుతూ ప్రొఫ్ఫెస్నెల్ స్కిల్స్ ,డిజిటల్ స్కిల్స్ ,టెక్నికల్ స్కిల్స్ గురించి వివరించారు.ఆల్ఫా న్యూమరిక్ స్కిల్స్,కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్స్ వీటి పై విద్యార్థులు నైపుణ్యం కలిగించుకోవాలని ఉద్యోగ అవకాశాలు సాధించుకోవాలని తెలియజేశారు.ఎమ్ .ర్. బి. ప్రవీణ్ కుమార్ (నాస్కామ్– రీజినల్ లీడ్ అకడమిక్ %డ% గవర్మెంట్స్ రిలేషన్స్) మాట్లాడుతు ఉచ్చితంగానే ఆన్లైన్ లో విద్యార్థులు ఫ్రీ సర్టిఫికేషన్ కోర్స్ మరియు వాటి పై ఉన్న అవకాశాలను గురించి చెప్పారు. ఆ కోర్స్ లకు ఎలా నమోదు చేసుకోవాలి,చేసుకున్న తర్వాత ఏ విధంగా కోర్స్ లో సర్టిఫికెట్ పొందవచ్చు తర్వాత వాటి పై ఉన్న ఉద్యోగ అవకాశాలను ఎలా అందిపుచుకోవచ్చు అనే విషయాన్ని గురించి క్లుప్తంగా విద్యార్థులకు తెలియజేశారు.రామ్ నారాయణ్ చౌరస (ఎ.వి.పి – టాలెంట్ అక్విసైషన్ గ్లోబల్ సెర్విస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈయన విద్యార్థులను ఉద్దేశిస్తూ పలు కంపెనీలలో అవకాశాలను విద్యార్థులు ఏ విధంగా చేయాజర్చుకుంటున్నారు అనే విషయం గురించి తెలియజేశారు. ఏలా అనగా ప్రతిరోజూ సుమారు ప్రతి కంపెనీ కి 150 నుండి 200 మంది కెడీట్లు ఇంటర్వ్యూ కి హాజరుకగా అందులో 5 నుండి 10 మంది మాత్రమే అవకాశాలను పొందుతున్నారు.కారణం వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్ అనేవి తగ్గడం వలన వాళ్ళు అందుకోలేకపోతున్నారు వాటి గురించి విద్యార్థులు వారిలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం వలన అవకాశాలను పొందవచ్చు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎమ్ శశి భూషణ్ రావ్ పాల్గొని వారు ఎపిఎస్ఎస్ డిసి ఆధ్వర్యం లో ఉన్న నాస్కం టాలెంట్ కనెక్ట్ వారితో ఎమ్. ఒ. యు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు (వైస్ ప్రిన్సపల్ ఎన్ సి సి కెప్టెన్ ఎమ్. సత్యవేణి, ఎన్ సి సి ఆఫీసర్, మరియు ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఎల్ టి ఎమ్. ఉదయ్ కిరణ్ , ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి.సూర్పనాయుడు , అధ్యపక్షులు,విద్యార్దులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును ఆదుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌కి వినతి

గాజువాక, అక్టోబర్, 29, ప్రభాతవార్త



విశాఖపట్నం ఉక్కుకర్మాగారినికి ఆర్థిక సహాయం చేయాలని , సొంత గణులు కేటాయించాలని కర్మాగారాన్ని మరింత అభివృద్ధి చేయాలని , నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ కి విశాఖ విమానాశ్రయంలో బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు , జిల్లా కార్యవర్గ సభ్యులు వెన్నా శ్రీరామమూర్తి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ని కూటమి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత అభివృద్ధి చేయడం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నాయని అన్నారు . అందులో భాగంగానే బ్లాస్ట్ పర్నేష్ పుణఃప్రారంభంచడం జరిగిందని కె ఎన్ ఆర్ పేర్కొన్నారు.

## అలరించిన రసరాగమాధురి విభావరి



జగదాంబ, అక్టోబర్, 29, ప్రభాతవార్త

నగరానికి చెందిన గాయకులు ఎమ్మెస్ మాధవ్ నిర్వహణలో రసరాగమాధురి సంస్థ నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. మంగళవారం సాయంత్రం పౌర గ్రంథాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన గాయనీ గాయకులు పుఉండరి కుమార్, ప్రభాకర్, మెలోడీ సత్యనారాయణ తదితరులు పాల్గొని గాయనీమనులతో కలిసి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో కొణతాల రాజు, సన్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

### పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి - పదోన్నతి పొందిన సిబ్బందికి సత్కారాలు





విశాఖ క్రైం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి విశాఖ కమిషనరేట్‌లో కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ పదోన్నతి పొందిన సిబ్బందిని సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేయు కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే.. అందులో భాగంగా మంగళవారం నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన సీనియర్ అసిస్టెంట్ కు ఆఫీసు సూపరెండెంట్ గా, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ కు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా, ఆర్మడ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుళ్ కు అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా, ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ కు ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్ గా పదోన్నతి పొందారు.సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సిపి బాగ్చి పోలీసు శాఖలో పదోన్నతి పొందిన సదరు నలుగురు సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు సమావేశమందిరం కు ఆహ్వానించి , నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను స్వయముగా అందజేశారు . ఈ కార్యక్రమంలో డి.సి.పి–1(ఎల్ అండ్ ఓ) , డి.సి.పి–2(ఎల్ అండ్ ఓ) , డి.సి.పి(క్రైమ్స్), ఆర్మడ్ రిజర్వ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం - 173 పోలీస్ సిబ్బందికి రివార్డులు



విశాఖ క్రైం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు పోలీసుల సేవలను గుర్తించి వారికి సీపీ శంఖబ్రత ప్రోత్సాహం అందజేశారు.. మంగళవారం క్రైమ్ రివ్యూ సమావేశంలో అక్టోబర్ నెలకు గానూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 173 మంది సిబ్బందికి రివార్డులను అందజేశారు.. నగర పోలీసు శాఖ నందు హోంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా సిపి చర్యలు తీసుకున్న విషయం విధితమే.గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, బాంగ్ చాక్లెట్లు అమ్మకం అడ్డుకొని నిందితుడిని అరెస్టు చేసిన కేసులో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో, చిన్న పిల్లల రక్షణ కేసులో నిందితుడిని అరెస్టు చేసిన కేసులో , పోలీస్ మెన్ వెయిటింగ్ హాల్ నిర్మాణం నందు భాగస్వామ్యం అయిన సిబ్బందికి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన 173 మంది హోం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా మంగళవారం నెలవారీ నిర్వహించే క్రైమ్ మీటింగ్ కు ముందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇచ్చారు.విశాఖ నగరంలో ముందెన్నడూ లేని విధముగా స్వయంగా సిపి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలుపుతూ సిపి డా.శంఖబ్రతకి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఓపెన్ స్కూల్ సూపరింటెండెంట్ ఆనందపురం పాఠశాల సందర్శన



ఆనందపురం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఓపెన్ స్కూల్) సూపరింటెండెంట్ గోపీ కృష్ణ( అమరావతి) మంగళవారం ఆనందపురం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రవేశాలు, పాఠ్యాంశాలు బోధన వంటి అంశాలనుఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అత్యధికంగా ప్రవేశాలు చేసినందుకు ఉపాద్యాయ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ మురళి మోహన్, జయవర్మ , ప్రధాన ఉపాధ్యాయులు కె. రామకృష్ణ రావు పట్నాయక్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికలపై అత్యాచారం కేసులో నిందితునికి 25 ఏళ్ల జైలు శిక్ష




విశాఖ క్రైం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది.. 2019 లో వరుసగా 15 ,13 ఏళ్ల వయస్సు గల అక్కచెల్లెళ్ళయిన బాధిత బాలికలను పొరుగున ఉన్న నిందితుడు అమరపల్లి అరవింద్ మాయమాటలు చెప్పి పలు మార్లు తన ఇంట్లో, పలు మార్లు బాధిత బాలికల ఇంట్లో అత్యాచారం చేశాడని , విషయం బయటకు చెబితే చంపేస్తానని బేదిరెంచేవాడని , బాధితురాలి తల్లి బాలికలను ఆరా తీయగా విషయం తెలియజేసారని బాదితుల తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు..ఈ కేసు విచారణ ముగిసిన తర్వాత నిందితుడు అమరపల్లి అరవింద్ అలియాస్ నాని కు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష .. రూ.2 లక్షల జరిమానా , బాధితురాలికి నిందితుడు రూ.లక్ష నష్ట పరిహారంగా, ప్రభుత్వం తరఫున బాధితురాలికి రూ. 3 లక్షల నష్ట పరిహారంగా ఇవ్వాలని విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

## ఏక్తా దివస్ ర్యాలీలో పాల్గొన్న భారత్ ఒలంపియన్ జ్యోతి ఎర్రాజీ

మాధవదార, అక్టోబర్, 29, ప్రభాతవార్త



విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ డా.ఎం. అంగముత్తు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని కైలాసపురంలో గల సిఐఎస్ఎఫ్ గ్రౌండ్ లో మంగళవారంనాడు పాల్గొని ప్రారంభించారు.సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ ర్యాలీలో పోర్ట్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, యువత, విద్యార్థులతో కలిసి ప్యారీస్ ఓలింపిక్స్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి,100 మీటర్ల హార్డిల్స్ లో 3 సార్లు జాతీయ రికార్డును, అలాగే అనేక జాతీయ పోటీలలో పాల్గొని బంగారు పతకాలను సాధించిన గ్రహీత, విజేత "జ్యోతి యార్రాజీ" తో పాటుగా వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్‌పర్సన్ వంశీ చింతలపాటి కూడా పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లాబీజేపీ ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు



గాజువాక, అక్టోబర్, 29, ప్రభాతవార్త

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను జిల్లాబీజేపీ ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు మర్యాద పూర్వకంగా కలిసారు. మంగళవారం విశాఖ లో పర్యాటనలో భాగంగా విశాఖ విమానాశ్రయానికి విచ్చేసిన బండి సంజయ్ ను కలిసి గాజువాక నియోజకవర్గం సమస్యలను ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించారని దీనం కొండ కృష్ణంరాజు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువ వేసి ఘనంగా సత్కరించారు.

## ఘనంగా భగవాన్ శ్రీశ్రీశ్రీ ధన్వంతరి జయంతి ఉత్సవాలు



జగదాంబ, అక్టోబర్, 29, ప్రభాతవార్త

ఈరోజు విశాఖ జిల్లా మరియు సిటీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆయుర్వేదిక భగవాన్ శ్రీశ్రీశ్రీ ధన్వంతరి ఉత్సవాలను రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ముందుగా పెద్దల ద్వారా పూజా కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగినది విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరవ పైడిరాజు మాట్లాడుతూ మన కులదైవం ఆయుర్వేదిక రంగానికి మొట్టమొదటి వైద్య నారాయణడిగా భగవాన్ శ్రీశ్రీశ్రీ ధన్వంతరియా స్వామివారు ఆయుర్వేద వైద్యం ఉన్నంతవరకు స్వామివారి ఆశీస్సులు ఉంటాయని అన్నారు గ్రేటర్ సిటీ అధ్యక్షులు ఆతవ సుబ్బారావు మాట్లాడుతూ వైద్య నారాయణడిగా మన కులదైవం భగవాన్ శ్రీ ధన్వంతరే గారి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషమని అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ చేస్తున్న మలవలస రాధాకృష్ణ మరియు సన్నాయిల రాజు గారికి సంఘం తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు రాష్ట్ర కార్యదర్శి కుదిరిల్ల వెంకట్రావు వీరేశ్వరపు త్రినాధ్ వర్కింగ్ అధ్యక్షులు చిగురువలస పోలా రావు కందిపప్పు గోవిందు మలువలస వర్మ తదితరులు పాల్గొన్నారు

## దీపావళి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### పర్యావరణ రహిత దీపావళి జరుపుకోవాలని పిలుపు

విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభాతవార్త



ప్రతి హిందూ జరుపుకునే పండుగలలో దీపావళి ఎంతో ప్రత్యేకమైనదనీ ,చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని జరుపు కుంటారరని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సంప్రదాయ అలంకరణ వంటకాలతో యువతీ ,యువకులు ఆనందోత్సాహాలతో వేడుకలో పాల్గొన్నారు. వళి అంటే వరుస , దీపావళి అంటే దీపాల వరుస . చీకట్లను పారద్రోలే వెలుగు ఉత్సవం అలాంటి ఉత్సవాన్ని కాలుష్య రహితంగా , ప్రకృతికి హాని కలుగకుండా " పర్యా వరణ హిత " దీపావళి ని ప్రజలందరూ జరుపుకోవాలి అంటూ సదరన్ ఎడ్యుకేషన్ ఇన్సిస్టూషన్స్ వారు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా కళాశాలలో , ఏర్పాటు చేసిన దీపాల అలంకరణలు , సాంప్రదాయాన్ని ప్రతిబింబించే వంటలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. సదరన్ సి ఎం డి సతీష్ పొన్నం మాట్లాడుతూ ప్రకృతికి విఘాతం కలిగించని , ధ్వని పర్యావరణ కాలుష్యం లేని దీపావళి ని అందరూ జరుపుకోవాలి అని పిలుపునిచ్చారు . సాంప్రదాయ విలువల్ని కాపాడుతూ ఈ విధంగా దీపావళి పండుగ జరుపుకోవడం స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణ లో ఆహుతులను అలరించారు . కార్యక్రమంలో సదరన్ ఎడ్యుకేషన్ ఇన్సిస్టూషన్స్ విద్యార్థినీ, విద్యార్థులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.....

## ఇంజనీరింగ్ కళాశాలకు 16 లక్షలతో 400 మంచాలు విరాళం

- చదువుకున్న కళాశాలకు విరాళంగా అందించిన పూర్వ విద్యార్థులు
- సహృదయతను అభినందించిన విసి జి. శశిభూషణరావు



విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకుని ఉన్నతంగా ఎదిగిన టి. పూర్ణచంద్రరావు, ఎం.ఎస్.పి.రావు లు ఇద్దరు పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. తాము చదువుకునే సమయంలో తమకు ఆశ్రయం కల్పించిన ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ బ్లాక్ 6 లో విద్యార్థులకు ఉపయుక్తంగా 400 మంచాలను తయారు చేయించి అందజేశారు. దాదాపు 16 లక్షల పైగా ఖర్చు చేసి విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే 400 మంచాలను వీరు అందించారు. తాము చదువుకున్న కళాశాలపై నేటికీ ప్రేమను చూపుతూ, నేటి తరం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే విధంగా మౌలిక వసతులు సమకూర్చిన పూర్వ విద్యార్థులను ఏయు విసి ఆచార్య జి.శశిభూషణరావు అభినందించారు. మంగళవారం తన కార్యాలయంలో పూర్ణచంద్రరావును సత్కరించారు. వీరు అందించిన ఈ సహాయం 400 మంది విద్యార్థులకు ఉపయోగకారణంగా ఉంటాయని, ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని వీసీ పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థులు తమ జ్ఞానాన్ని, నిపుణత, నైపుణ్యాలను సైతం నేటి తరం విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలపై రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి అసభ్య ప్రవర్తన కేసులో ముమ్మర దర్యాప్తు



విశాఖ క్రైం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

తండ్రి వయసులో చిన్నారులను ఆదరించాల్సిన ఓ రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కామాంధుడుగా మారి బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన ఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసిన సంగతి తెలిసిందే.. మధురవాడలో సోమవారం రాత్రి వెలుగు చూసిన కీచక రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఘాతుకానికి సంభందించిన కేసులో పోలీసులు ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు..బాలికల ప్రైవేట్ పార్ట్ లను టచ్ చేస్తూ పైశాచిక ఆనందం పొందిన కీచక విశ్రాంతి ఆర్మీ ఉద్యోగపై సోమవారం రాత్రి బాధితులు తల్లిదండ్రులు ,స్థానికులు పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.. దీంతో పోలీసులు మధురవాడ ,ధోబి కాలనీకి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కొత్తపల్లి చిన్న అబ్రహం (58) పై 79 బిఎన్ఎస్, ఫోక్సో, ఎస్సీ ఎస్టీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు..ఈ మేరకు మంగళవారం నార్త్ ఏసిపి అప్పలరాజు సిబ్బందితో కలిసి దర్యాప్తులో భాగంగా స్థానికుల నుండి స్టేట్మెంట్స్ తీసుకొన్నారు.. బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కొత్తపల్లి చిన్న అబ్రహంను పోలీసులు అదుపులోకి తీసుకోకుండా స్వేచ్ఛగా విడిచి పెట్టడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి..

## ఘనంగా బీసీ నేత డాక్టర్ పెద్దిలి పుట్టిన రోజు



విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

రాష్ట్ర బీసీ నాయకుడు, గాండ్ల తెలకుల సంఘం అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపార వేత్త డాక్టర్ పెద్దిలి రవి కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని ఫ్యాంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన ఈ వేడుకలకు ఎంతోమంది ప్రముఖ వ్యాపార వేత్తలు, పలువురు రాజకీయ నాయకులు హాజరై డాక్టర్ పెద్దిలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింహాద్రప్పన్న పాదాల చెంత తన పుట్టిన రోజు వేడుకలు జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు బీసీల సంక్షేమం కోసమే పని చేస్తానని, ప్రభుత్వం నుంచి బీసీలకు అందాల్సిన పథకాల కోసం తాను విశేషంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 30 అక్టోబర్ 2024






జనసేన కార్పొరేటర్ పీతల మూర్తివి బ్లాక్ మెయిలింగ్ ప్రెస్ మీట్లు... డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

▶▶| వివరాలు 8లో..



ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

విశాఖలో నిలిపివేసి తనిఖీలు

24 గంటల్లో ఇండిగో విమానాలకు రెండు సార్లు బెదిరింపులు

▶▶| వివరాలు 8లో..

# విశాఖలో ఘనంగా రోజ్ ఘర్ మేళా



పాల్గొన్న కేంద్ర హెూం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్

110 మందికి పైగా యువతకు నియామక పాత్రలను అందజేసిన కేంద్ర సహాయ మంత్రి, ఎంపీ.

విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

విశాఖపట్నంలో మంగళవారం రోజ్ గార్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన విశాఖ ఎంపీ శ్రీభరత్ గారు, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు వర్చువల్‌గా జంటగా ఉండి, దేశ వ్యాప్తంగా 50,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను అందించారని తెలిపారు.

**విశాఖకు 110 ఉద్యోగాలు**

విశాఖ నుంచి 110 మంది యువత రైల్వే, తపాలా, ఆర్థిక, రక్షణ శాఖలు సహా వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందారు. సిరిపురంలోని వీఎంఆర్‌డిఏ బాలల థియేటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ గారు మాట్లాడుతూ, "ఉద్యోగాల నియామకంలో పారదర్శకతతో పనిచేస్తూ, యువతకు రాజకీయ జోక్యంలేని ప్రామాణిక నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. మోదీ గారి నాయకత్వంలో దేశ అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం సాధన జరుగుతుంద"ని తెలిపారు.

**యువత కు విశాఖ ఎంపీ శ్రీభరత్ సందేశం**

ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను అభినందించిన శ్రీభరత్ గారు, ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. కర్మయోగి శిక్షణను సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ పనితీరును మెరుగుపరచుకోవాలని, అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉపాధి అవకాశాలు మారుతున్న

8 లో




ఇది మన ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం..

# మనసున్న ప్రభుత్వం

ప్రకృతి సంపద ప్రజలందరికీ చెందాలి

ఉచిత ఇసుక విషయంలో ఎలాంటి అక్రమాలను సహించబోం

నిర్మాణ రంగానికి పూర్వ వైభవం కల్పించేలా శ్రమిస్తాం

గత ఐదేళ్ల పాలనా వైఫల్యాలతో నిర్మాణ రంగం కుదేలైంది

చట్టబద్ధంగా నడచుకునే క్వారీ నిర్వాహకులకు తోడుంటాం

క్వారీ నిర్వాహకుల సూచనల మేరకు కొత్త పాలసీ రూపొందించబోతున్నాం

మైనింగ్ వ్యవస్థలో గాయాలు తెలుసుకున్నాం.. పరిష్కరించి చూపిస్తాం.

ఉత్తరాంధ్ర జిల్లాల మైనింగ్ అధికారులు, క్వారీ యజమానులతో సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర



8 లో..

సుమారు 21 లక్షలు విలువ చేసిన 408 కేజీల

# గంజాయి పట్టివేత

పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, అక్టోబర్, 29, ప్రభాతవార్త

సుమారు 21 లక్షలకు పైగా విలువ చేసే 408 కేజీల గంజాయి, రెండు కేజీల హాశిష్ ఆయిల్ ను వాహన తనిఖీలలో భాగంగా మాడుగుల పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న ఒక లారీ, ఒక బొలెరో వాహనం, ఒక మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. వి.మాడుగుల మండలం, తాటిపర్తి పంచాయతీ, గరికిబంద గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. బొలేరో వాహనం నుండి లారీకు గంజాయి లోడ్ మార్పిడి గురించి సమాచారం అందుకున్న నేపథ్యంలో, కె.కోటపాడు సీఐ పైడిపు నాయుడు, ఎస్సై నారాయణ రావు, వి.మాడుగుల పోలీసు స్టేషన్ సిబ్బందితో కలిసి, తాటిపర్తి పంచాయతీ గరిక బంధ గ్రామం శివారులో గల కొండప్రాంతం వద్ద దాడి నిర్వహించారు. గంజాయిని

- తరువాయి 8లో..

రెవెన్యూ సేవలను మరింత

# విస్తృతం చేయాలి

అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాఖ డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



మిగతా 8 లో..



# ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేసిన బండి సంజయ్

▶▶| వివరాలు 8లో..

కార్మిక సంక్షేమానికి

# కట్టుబడ్డ కూటమి ప్రభుత్వం..

- కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్
- మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి.... ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్
- 30 పడకల ఇఎస్ఐ ఆసుపత్రికి శంఖుస్థాపన



అచ్చుతాపురం (అనకాపల్లి), అక్టోబర్, 29, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి కట్టుబడిందని మరోసారి చేతల ద్వారా నిరూపించుకుందని కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ అన్నారు. అచ్చుతాపురంలో నిర్మించనున్న ఇఎస్ఐ ఆసుపత్రికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టరు విజయక్రిష్ణన్, ఎంపీ సీఎం రమేష్,శాసనసభ్యులు సందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రానికి 7 ఇ ఎస్ ఐ ఆసుపత్రులు మంజురయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు. 69 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణపనులను మూడు సంవత్సరాలలో పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి 2022లోనే మంజూరైనప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం జరుగలేదని, కొద్ది రోజుల క్రితం కర్మాగారాలలో సంభవించిన ప్రమాదంలో

▶▶| తరువాయి 8లో..



# అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

9 లో..

ఉచిత గ్యాస్‌కు

# నిబంధనలు, అర్హతలు

అనకాపల్లి, అక్టోబర్, 29, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమల్లో భాగంగా అర్హులైన పేద కుటుంబముల వారికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయుటకు ఈనెల 31 నుండి శ్రీకారం చుట్టినట్లు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. ఈ పథకం క్రింద అర్హులను గుర్తించుటకు ఈ క్రింద తెలిపిన వ్యక్తిగత సమాచారంలు కల్గి ఉండాలన్నారు. 1.ఆధార్ కార్డు నెంబరు, 2.రేషన్ / బియ్యం కార్డు నెంబరు, 3.ఆధార్ నెంబరు తో లింకు చేయబడిన బ్యాంకు ఖాతా (ఎకౌంటు) నెంబరు, 4.గ్యాస్ కనెక్షన్ నెంబరు ఉండాలన్నారు. పైన తెలిపిన నాలుగు సమాచారములు కలిగి ఉన్న లబ్దిదారుల జాబితా సంభందిత ఆయిల్ కంపెనీలు, గ్యాస్ ఏజీన్సీల వద్ద ఉన్నవని అన్నారు. ఈ పథకం క్రింద ప్రయోజనం పొందకోరు

▶▶| తరువాయి 8లో..

# పోర్ట్ లో జాతీయ ఐక్యతా దినోత్సవం



విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని విశాఖపట్నం పోర్ట్ ఆధ్వర్యంలో సాలిగ్రామపురం లోని పోర్ట్ సీఐఎస్ ఎఫ్ కాంప్లెక్స్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారత దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పోర్ట్ చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐక్యతా పరుగు(రన్ ఫర్ యూనిటీ) ను చైర్ పర్సన్ ప్రారంభించారు. పోర్ట్ సీఐఎస్ఎఫ్ యూనిట్ మరియు పోర్ట్ క్రీడా విభాగం అధ్వర్యంలో ఐక్యతా పరుగును నిర్వహించారు. దేశ సార్వభౌమత్యాన్ని ఐక్యతను

▶▶| తరువాయి 8లో..

# మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో గ్రీవెన్స్

విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కు తమ యొక్క ఆవేదన తెలుపుకునేందుకు బాధితులు కలిశారు. మంగళవారం విశాఖపట్నం జిల్లా అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్

▶▶| తరువాయి 8లో..



పీఎం స్వనిధి పథకం అమలులో ఉత్తమ పనితీరుకు జీవీఎంసీ కి రాష్ట్రస్థాయి అవార్డు



▶▶| వివరాలు 8లో..

### క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా

# నిఘా మరింత పటిష్టం చేయండి

- అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించండి
- రౌడీ షీటర్ల పై నిరంతర ఉంచండి
- నెలవారీ రివ్యూ సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి



విశాఖ క్రైం, అక్టోబర్, 29, ప్రభవార్త

విశాఖ నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా నిఘా మరింత పటిష్టం చేయాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాల్ లో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఆయన నెల రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. సమావేశంలో మొదటగా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వారిచే నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం ను వివరించి, సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం-2003 ఉల్లంఘన కేసులు నమోదు, వాటిని అరికట్టే విధానాలను చర్చించి ... పలు ప్రతిపాదనలు చేశారు. నగరంలో నిరాశ్రయులను ఆశ్రయం కల్పించే ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. ట్రాకింగ్ ఆఫ్ మిస్సింగ్ చిల్డ్రన్ కోసం నూతనముగా ఏర్పాటు చేసిన మిషన్ వాత్సల్య పోర్టల్ ను వివరించి, సదరు పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధానం వివరించి, తగు ఆదేశాలను జారీ చేశారు. నూతనముగా ప్రారంభించబోతున్న నేట్ గ్రిడ్ ఇన్వెస్టిగేషన్ పోర్టల్ ను వివరించి దేని ప్రూఫ్ కాని, పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన ఛేదించేందుకు తీసుకోవలసిన చర్యలను వివరించి, తగు ఆదేశాలు జారీచేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రివెన్, ఆటోమేటిక్ ఈ చలానింగ్ సిస్టమ్ త్రూ, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్, సీసీటీవీ కెమెరాస్ పైలెట్ ప్రాజెక్టు నగరంలో ఏర్పాటు చేసే దిశగా ఢిల్లీలో జరిగిన ట్రాఫిక్ ఇన్ఫ్రా టెక్ ఎక్స్పో-2024 నకు హాజరైన అధికారులు ఇచ్చిన పీపీటీ వీక్షించి, నగరంలో అత్యాధునిక పోలీసింగ్ కు ఉపయోగపడే పరికరాలను పరిశీలించి, తదుపరి చర్యలపై ఆదేశాలు జారీచేశారు. ఐటీఎల మన రాష్ట్రంలో జరిగిన డ్రోన్ ఎక్స్పో కు హాజరైన అధికారులతో చర్చించి నగర పోలీసు శాఖకు అవసరమైన డ్రోన్ల పై చర్చించి, తదుపరి చర్యలకు ఆదేశాలు జారీచేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై చర్చించారు. పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అడిగి నివృత్తి చేసుకున్నారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్లు, వారిపై పెండింగ్ వున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్డీపీఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఎటువంటి ఎన్డీపీఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. (ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ కు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ లో ఆయా విభాగాల పనితీరును సీపీ పూర్తిగా సమీక్షించారు. సిపి ఇచ్చిన సంబరం కు వచ్చిన ఫిర్యాదుల ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి గారు తెలుసుకొని, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్దేశ సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి స్టేషన్ పరిధిలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్య ప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పికెట్, అవసరం మేరకు డికాయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలని, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరం మేరకు వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియ జేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమం లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తీరు, విచారణ చేసి పరిష్కరిస్తున్న విధానాలపై పలు ముఖ్య కార్యాచరణలను తెలిపి తక్షణమే ఆచరణలో పెట్టాలని తెలిపారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసుల నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలని తెలిపారు. వివిఎస్ (విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్) ను పూర్తిగా లా %ల% ఆర్డర్, క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగించి నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేధింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ప్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు, పోక్సో కేసుల పైన ఆరా తీశారు. కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసుల సంఖ్య పెరిగే విధముగా సిబ్బందికి, అధికారులు ముఖ్యంగా కోర్టు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ అదాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండటానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించేలాచేయాలని ఆదేశించారు, క్రైమ్ మరియు ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు, కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. నగర పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, అధికార దుర్వినియోగానికి పాల్పడిన, అవినీతికి పాల్పడిన తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల, జాయింట్ సిపి(ఇంచార్జి) డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) డి.మేరీ ప్రశాంతి, డి.సి.పి(క్రైమ్స్) కె.లత మాధురి, నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు, నగర ఏ.డి.సి.పి లు, సంబంధిత ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో గ్రీవెన్స్

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు అనుసంధానంగా ప్రభుత్వం నడవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని తెలిపారు. రాష్ట్ర అభ్యున్నతి లక్ష్యంగా నడిచే ఏకైక పార్టీ టీడీపీ మాత్రమే అని ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా ప్రజల కోసం ఆలోచించేది టీడీపీ అని ఆయన స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుండి ప్రజల కోసమే అహర్నిశలు పని చేస్తోం దని ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నదే టీడీపీ లక్ష్యం అని అదేసమయంలో పార్టీ సభ్యత్వ నమోదును కూడా క్రియాశీలకంగా నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలని, వారి సమస్యలు పరిష్కరించాలి. -అప్పుడే ప్రజలు ఇచ్చిన తీర్పుకు న్యాయం చేసిన వాళ్ళం అవుతామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారం లోకి వచ్చాం కదా అని విశ్రమ స్థితిలో ఉండకూడదు, అప్రమత్త అవసరం తెలిపారు. 2029 లో కూటమి ని అధికారంలోకి తీసుకురావడానికి ఇప్పటి నుంచే ప్రయత్నం చెయ్యాలని నాయకులు ఆశిస్తున్న స్థాయి లో అధిష్టానం నిర్ణయాలు ఉంటాయని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో నాసికరం మద్యం విక్రయించి జేబులు నింపుకున్నారని దీనివల్ల ప్రజల ఆరోగ్యం తో చెలగాటం ఆడారని తెలిపారు. ప్రస్తుతం నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నాం అని ప్రజలు ఆకాంక్ష కు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన ఉంది అని అన్నారు. ఈ గ్రీవెన్స్ లో ముఖ్యమైన సమస్యల్లో భీమిలి నియోజకవర్గం మంగమారిపేట ఉప్పాడ లో మినీ జెట్టి, ఫిష్ మేకింగ్ నెట్ కేంద్రం, ఐస్ ప్లాంట్, చేపల వేలం కి హాలు నిర్మించాలని టిడిపి మత్స్యకార సాధికారిత సభ్యులు కోరారు మారు 300 మంది కోసం సామాజిక భవనం నిర్మించాలని ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోరారు. సీతమ్మధార టి పి టి కాలనీ లో రైతు బజారు, లా కాలేజ్ వివిధ ఆలయాలు ఉన్న కారణంగా ఆ చుట్టుపక్కల మద్యం షాపులు లేకుండా చేయాలని టిపిటి కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం ఇచ్చారు సింహాచలం దేవస్థానంలో వైసీఆర్సీపీ మద్దతుదారులుగా ఉన్న ఉద్యోగులను బదిలీ చేయాలని కోరారు. తూర్పు నియోజకవర్గం పితాని దిబ్బలో సర్వే నెంబర్ 1050 లో 2000 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ చేయాలని విశాఖపట్నంలో మాతృదేవ పాఠశాలలు కళాశాలలు తిరిగి తెరిపించాలని కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరత్ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు దాడి రత్నాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## సుమారు 21 లక్షలు విలువ చేసిన 408 కేజీల గంజాయి పట్టివేత

21 ఐస్తాలలో గల 204 బ్రౌన్ కలర్ పాకెట్లలో ప్యాక్ చేయబడి ఉంది. కాగా మంగళవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణా మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం, స్టాటిక్ చెక్ పోస్ట్, డైనమిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ఇంటలిజెన్స్ సమాచారంపై ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, 408 కేజీల గంజాయి, రెండు కేజీల హాషిష్ ఆయిల్, ఒక లారీ, ఒక బొలేరో వ్యాన్, ఒక ద్విచక్ర వాహనం ను మద్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ బి.అప్పారావు, కె.కోటవురట్ల సీఐ పైడప్ప నాయుడు, వి.మాడుగుల ఎస్సై నారాయణ రావు, సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

### జనసేన కార్పొరేటర్ పీతల మూర్తివి

# బ్లాక్ మెయిలింగ్ ప్రెస్ మీట్లు...

## డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభవార్త

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ బ్లాక్ మెయిలింగ్ కోసమే ప్రెస్ మీట్లు పెడుతూ బెదిరిస్తూ ఉంటారని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం హోటల్ మేఘాలయలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బాణసంచా వ్యాపారస్తులు ఒక కార్పొరేట్గా ఏర్పడి ప్రభుత్వ అనుమతులు తీసుకొని గత ఏడాది రూ.98 లక్షలు, ఈ ఏడాది కోటి 20 లక్షలు ఫీజులు చెల్లించి ఏయూ మైదానంలో అమ్మకాలు జరుపుతున్నారన్నారు. దీనిపై పీతల మూర్తి హైకోర్టుకు వెళితే హైకోర్టు మొట్టికాయలు పెట్టిందని, అయినా అతనికి బుద్ధి రాలేదన్నారు. నాయుడు చెక్కులు ఇవ్వరని నా మీద ఆరోపిస్తున్నారని, నాయుడు ఇక్కడే ఉన్నారని, ఆవి రికార్డెడ్ గా ఉంటే చూపించాలని నిలదీశారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులపై మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలపై బ్లాక్మెయిలింగ్ చేస్తూ తన స్వలాభం కోసం పీతల మూర్తి ప్రెస్ మీట్ లు పెడుతున్నారన్నారు. వార్డులోని మహిళలకు ఉద్యోగాలు ఆశ చూపు రూ.30 లక్షల నగదు, 90 తులాల బంగారం దోచుకున్నారని ఆరోపించారు. కొట్ల రూపాయల స్థలాలను మూర్తి తన కబంధ హస్తాల్లో పెట్టుకున్నారని, జీవీఎంసీ పార్కు స్థలాలని ఆనాడు చెప్పి, నేడు ఆ స్థలాలని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. వివరకు సొంత చెల్లెల్ని ఇబ్బంది పెట్టారని, దీనిపై ఆనందపురం పోలీస్ స్టేషన్ లో కంప్లెంట్ ఉన్నాయన్నారు. అదే విధంగా పీతల మూర్తి తన వార్డులోని 20 కోట్ల రూపాయల విలువైన స్థలాలను కబ్జా చేసి తన ఆధీనంలో పెట్టుకున్నారన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అల్లూ కృష్ణ మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ శ్రీధర్ చెక్కులు తీసుకున్నారన్న ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. నిరూపిస్తే ఇదే మీడియా సమక్షంలో తాము దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. లేని పక్షంలో బ్లాక్ మెయిలింగ్, అసాంఘిక కార్యకలాపాలను సదరు మూర్తి మానివేస్తారా అని అడిగారు. బాణసంచా వ్యాపారులు రామచంద్రరావు, సిరాజ్ మధ్య విభేదాలను ఆసరాగా చేసుకుని పీతల మూర్తి బ్లాక్ మెయిలింగ్ కి పాల్పడుతున్నారన్నారు. నాయుడు అనే వ్యక్తి శ్రీధర్ బినామీ అని నిరూపించగలరా అని ప్రశ్నించారు. రూ.10 లక్షల 70 వేల చెక్ ఇచ్చారని అంటున్న మూర్తి నిరూపించగలరా అని ప్రశ్నించారు. ఆరుగురు వ్యాపారాలు గొడవ పడకుండా పెద్ద మనిషిగా శ్రీధర్ సమస్యను పరిష్కరిస్తే, మూర్తి ఏ విధంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తారని ప్రశ్నించారు. దీనిపై వారి కూటమి ప్రభుత్వంలో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. పీతల మూర్తి తన వార్డులో రాజు లాగా తన సామ్రాజ్యమని, అతనిని ప్రస్నించ చేయకుండా దుకాణాలు పెట్టకూడదని ఆదేశించడం ప్రజాస్వామ్యం కాదన్నారు. తాను పేద కార్పొరేటర్ నంటూ నెలకు వదిసార్లు స్టార్ హోటల్లో ప్రెస్మీట్లు, హైకోర్టులో కేసులు, తదితర వాటికి డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయని ప్రశ్నించారు. మహిళా వైద్యురాలిని మూర్తి ప్రలోభ పెట్టిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. శ్రీధర్ పై చేసిన ఆరోపణలను నిరూపించకపోతే కార్పొరేటర్ పదవికి మూర్తి యాదవ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మూర్తి యాదవ్ చేతిలో మోసపోయిన బాధితులతో ఇదే వేదికపై త్వరలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేస్తామని అల్లూ కృష్ణ ప్రకటించారు.

## పీఎం స్వనిధి పథకం అమలులో ఉత్తమ పనితీరుకు జీవీఎంసీ కి రాష్ట్రస్థాయి అవార్డు



విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2023-24వ సంవత్సరమునకు గాను పీఎం స్వనిధి పథకాన్ని అమలు పరచడంలో జీవీఎంసీ రాష్ట్రస్థాయి అవార్డును పొందిందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ యు సి డి- ప్రాజెక్ట్ డైరెక్టర్ పిఎం సత్యవేణి తెలిపారు. మంగళవారం ఈ రాష్ట్ర స్థాయి అవార్డును రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ చేతులమీదుగా విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అందుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. జీవీఎంసీ పరిధిలో పిఎం స్వనిధి పథకంలో ప్రజలు లోన్లను మంజూరు చేయుటకు గాను 20697 దరఖాస్తులు మూడు దశల్లో రిజిస్టర్ చేయడం జరిగిందని, వాటిని అమలు పరచడంలో యుసిడి విభాగం అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక కృషిని కనబరిచారని ఆమె అన్నారు. పియం స్వనిధి పథకం అమలులో ఉత్తమ పనితీరును కనబరిచినందుకుగాను జీవీఎంసీ అర్బన్ లోకల్ బాడీ నకు రాష్ట్రస్థాయి అవార్డు దక్కిందని కమిషనర్ ఆనంద వ్యక్తం చేశారన్నారు. ఈ అవార్డును అందిస్తూ రాష్ట్ర మున్సిపల్ మంత్రి పి.నారాయణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో జీవీఎంసీ యంత్రాంగం మరింత శ్రద్ధ కనపరచాలని జీవీఎంసీ కమిషనర్ ను అభినందిస్తూ పేర్కొన్నారని కమిషనర్ తెలిపారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్ తేజ్ భరత్ తదితరులు పాల్గొన్నారని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు.

## రెవెన్యూ సేవలను మరింత విస్తృతం చేయాలి

అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాఖ డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభవార్త

రెవెన్యూ సేవలను మరింత విస్తృతం చేయాలని, అధికారులు, సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రామాటాకీస్ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఉదయం జరిగిన విశాఖపట్టణం డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్ లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని, ప్రజలకు సత్వరమే సేవలను అందించాలని సూచించారు. కాలయాపన చేయకుండా నిర్దేశ సమయంలోగా సమస్యలు పరిష్కారం చూపాలని చెప్పారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు జవాబుదారీతనం ఉండేలా పని చేయాలని పేర్కొన్నారు. ధృవీకరణ పత్రాల జారీ, ఏవైనా ప్రజా సమస్యలపై విచారణ, ఇతర ప్రక్రియల్లో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పెట్టకుండా సులభతర రీతిలో సేవలను అందించాలని, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, మోహన్ కుమార్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్లు, స్థానిక తహశీల్దార్లు, డీటీలు, ఆర్.ఐ.లు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖలో ఘనంగా రోజ్ ఘర్ మేళా



నేపథ్యంలో నిరంతరం నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. "ప్రజాసేవలో క్రమశిక్షణతో పని చేస్తే ఫిర్యాదులు తగ్గుతాయి" అని ఆయన పేర్కొన్నారు.


ప్రధాన మంత్రి వర్చువల్ సందేశం

దేశవ్యాప్తంగా రోజ్ గార్ మేళా ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం తమ ప్రాముఖ్య కాంక్ష అని ప్రధాని మోదీ గారు వర్చువల్ గా పేర్కొన్నారు. ప్రతి ఏడాదికి పదే లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రోజ్ గార్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో కొత్త వైద్య కళాశాలలు, డిజిటల్ చెల్లింపులకు ప్రోత్సాహం, ముద్రా రుణాల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నామని వివరించారు.

విశాఖ డివిజన్ తపాలా శాఖ పాత్ర

కేంద్ర తపాలా శాఖ ఆధ్వర్యంలో గజేంద్ర కుమార్ మీనా సహా సీనియర్ సూపరింటెండెంట్లు నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువతకు లభించిన నియామక పత్రాలు వారి జీవితాల్లో కొత్త ఆశలను తెస్తాయని భావించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాధవ్, ఇతర ప్రముఖులు పాల్గొని అభ్యర్థులను అభినందించారు.

## కార్మిక సంక్షేమానికి కట్టుబడ్డ కూటమి ప్రభుత్వం..



15మంది కార్మికులు చనిపోయారని ఆసుపత్రి నిర్మాణం పూర్తయి ఉంటే తక్షణ వైద్యం అందించి అందులో కొద్దిమందినైనా కాపాడుకునేవారమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో ప్రస్తుతం నిర్మాణపనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ అచ్యుతాపురంలోని స్పెషల్ ఎకనామిక్ జోన్ ప్రాంతంలో ఈ ఆసుపత్రి 25 కిలోమీటర్ల పరిధిలోని 600 కర్మాగారాలు/సంస్థలలో పనిచేస్తున్న దాదాపు 37,000 మంది బీమా పొందిన కార్మికులకు మరియు 1,40,000 మంది లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు అందిస్తుందని తెలిపారు. శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కర్మాగారంలో ప్రమాదం జరిగిన సందర్భంలో ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు మాట ఇచ్చారని, ఆసుపత్రి విషయం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కార్మికుల సంక్షేమానికి, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఇ జెడ్ లో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి నిర్మాణానికి స్థలం కేటాయింపులు చేసి నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఆసుపత్రిలో హాస్పిటల్, మెడిసిన్, సర్జరీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్ మరియు ఎనస్థీషియా స్పెషాలిటీలలో సెకండరీ కేర్ సేవలను అందిస్తుందని, అలాగే సూపర్ స్పెషాలిటీ మందులతో సహా అన్ని మందులను అందిస్తుందన్నారు. కార్మిక శాఖ పరిమితి అంతకంటే ఎక్కువ కార్మికులు గల సంస్థలను గుర్తించి ఈ పథకం ద్వారా కార్మికులు, వారి కుటుంబాలకు సేవలు అందిస్తుందని తెలిపారు. అచ్యుతాపురం, పరవాడ, అనకాపల్లి, అల్లూరి సీతా రామరాజు జిల్లాకు సమీప ప్రాంతాలలో వారు ఉపాధికి ప్రవేశించిన మొదటి రోజు నుండి, అలాగే పదవీ విరమణ పొందిన, శాశ్వతంగా వికలాంగులైన బీమా వ్యక్తులు వారి జీవిత భాగస్వాములు వార్షిక ప్రీమియంగా కేవలం 120 రూపాయలు చెల్లించి ఈ సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, ఇఎస్ఐసి రీజనల్ డైరెక్టర్ ఎ. వేణుగోపాల్, ఇఎస్ఐసి నార్త్ జోన్ మెడికల్ కమిషనర్ డా.వసోర ఇ. నాన్ గ్రమ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇది మన ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం..

# మనసున్న ప్రభుత్వం

విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభవార్త

ప్రకృతి ప్రసాదించిన వనరుల్ని ప్రతి ఒక్కరికీ చెందేలా చూసుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు విశాఖపట్నంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల మైనింగ్ అధికారులు, క్వారీ నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి మైనింగ్ నిర్వాహకుడూ గత ఐదేళ్ళ బాధితుడే. అడ్డగోలు నిబంధనలతో ప్రగతి పథంలో నడవాల్సిన మైనింగ్ వ్యవస్థను అధ్వాన్నంగా తయారు చేశారు. అధికారం శాశ్వతం అనే మత్తులో వ్యవస్థల్ని భ్రష్టుపట్టించారు. అధికారుల్ని అడ్డగోలుగా వాడుకున్నారు. రాష్ట్రం ఏమైపోయినా పర్లేదని, తమ జేబులు నిండితే చాలు అనేలా వ్యవహరించారు. గత ఐదేళ్ళ మైనింగ్ వ్యవస్థలో ప్రతి స్థాయిలోనూ కొంత మంది రాజకీయ ప్రమేయంతో దోచుకున్నారు. విశాఖ నగరంలో అభివృద్ధిని గాలికొదిలేసి మరీ దోపిడీకు తెరలేపారు. పెనాల్టీల నుండి ఐడీలు బ్లాక్ చేయడం వరకు అనేక రకాలుగా వ్యాపారస్తుల్ని వేధించారు. తర్వాత వాటిని కబ్జా చేశారు. బెదిరింపులకు దిగారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారానికి ఎవరైనా ముందుకొస్తారా? కోట్లలో పెనాల్టీలు వేసే వ్యవస్థలు ఎలా నడుస్తాయనే ఇంగితం లేకుండా వ్యవహరించారు. కానీ, ప్రస్తుతం ఒక విజన్ కలిగిన నాయకుడి పాలనలో రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోంది. అధ్వాన్నంగా మారిన వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేసేలా అడుగులు వేస్తున్నాం. గతంలో విజన్ 2020 అంటే అందరూ నవ్వుకున్నారు. కానీ నాటి ఫలాలను నేడు హైదరాబాద్ చూస్తే అర్థమవుతోంది. ఇప్పుడు కూడా 2047 విజన్ ప్రకటించిన వెంటనే ప్రధాన మంత్రి కూడా వికసిత్ భారత్ అని ప్రకటించి అభివృద్ధికి తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. వేగం, నాణ్యత ప్రామాణికంగా పాలనకు శ్రీకారం చుట్టాం. వచ్చే 20 సంవత్సరాల్లో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. ఈ దిశగా మైనింగ్ పాలసీ, క్వారీ నిర్వాహకులతో సమీక్షలు నిర్వహించి సమస్యలు తెలుసుకుంటున్నాం. మైనింగ్ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేసి మెరుగైన పాలనకు శ్రీకారం చుట్టబోతున్నాం. గత ఐదేళ్ళ డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ విషయంలో ఎలాంటి స్పష్టత లేకుండా పోయింది. ఇప్పుడు దాన్ని స్థానిక అవసరాలకు వినియోగించేలా స్పష్టమైన నిర్ణయం తీసుకున్నాం. అదే సమయంలో క్రషర్ యజమానులు, మైనింగ్ కంపెనీల యజమానులతో సీనరేజ్ వసూలు చేసే సంస్థలు సఖ్యతతో నడుచుకోవాలని ఆదేశించాం. పెత్తనం చేయాలని చూస్తే ఊరుకోబోం. రాష్ట్ర ఆదాయం పెంచాలి. ప్రకృతి వనరులు కాపాడబడాలి. ఉత్తరాంధ్రలో అమూల్యమైన ప్రకృతి వనరులున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటే.. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలతో వెల్లివిరుస్తాయి. అందుకు అధికారులు కూడా సహకరించాలి. గత ఐదేళ్లు అడ్డగోలు ఆదాయం కోసం ప్రయత్నించిన అధికారులు కూడా మారాలి.

ప్రజలకు ఉచితంగా ఇసుక అందించాలనే లక్ష్యంతో జూలై 8న పాలసీ ప్రకటించినా.. గత ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ఎన్జీటీ లో కేసులు నడుస్తున్నాయి. ఫలితంగా తవ్వకాలు చేయలేకపోయాం. మరోవైపు వరుసగా వస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు ప్రారంభించలేని పరిస్థితి నెలకొంది. దాన్ని చెలువలు వలవలు చేస్తూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి. ఇప్పటికే 108 రీచులు తెరిచాం. అవసరమైన మేర ఇసుక అందుబాటులో ఉంచాలని ప్రయత్నిస్తున్నాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా సీనరేజ్, జీఎస్టీని కూడా రద్దు చేసి మరీ ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నాం. విశాఖపట్నం, అనకాపల్లిలో ఇసుక కొరతను నివారించేందుకు గోదావరి జిల్లాల్లో ఐదు రీచుల్ని ప్రత్యేకంగా కేటాయించాం. ప్రకృతి వనరులన్నీ ప్రజలకు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

విశాఖ క్రైం, అక్టోబర్, 29, ప్రభవార్త

విశాఖలో విమానాలకు వరుస బెదిరింపు లు వస్తున్నాయి.. తాజాగా మంగళవారం కూడా ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో సదరు ఎయిర్లైన్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఉదా: లామా 202 అనే 'ఎక్స్' ఖాతా నుంచి విమానంలో బాంబు పెట్టినట్లుగా పోస్టు చేశారు. దీనిపై స్పందించిన ఇండిగో ప్రాంతీయ కార్యాలయ అధికారులు.. వెంటనే విశాఖ ఇండిగో ఎయిర్లైన్స్ స్టేషన్ మేనేజర్కు సమాచారం అందించారు. చెన్నై- విశాఖ-బెంగళూరు వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని వెంటనే విశాఖ విమానాశ్రయంలో నిలిపివేశారు. ప్రయాణికులను కిందకు దింపేసి తనిఖీలు చేపట్టారు. కాగా రెండు విమానాలకు సెక్యూరిటీ క్లియరెన్స్ లభించింది.. దీంతో ప్రయాణికులకు బోర్డింగ్ కు అనుమతి ఇచ్చారు... బాంబు బెదిరింపు తనిఖీల కారణంగా ఇండిగో విమానాలు మూడు గంటలు ఆలస్యంగా వెళ్తున్నట్లు ఇండిగో ఎయిర్లైన్స్ అధికారులు తెలిపారు.

## అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు.

పాడేరు, అక్టోబర్, 29, ప్రభవార్త

అనుమతి లేకుండా బాణసంచా తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) అమిత్ బర్దర్ హెచ్చరించారు. దీపావళి పండగ సందర్భంగా క్రాకర్స్ తయారుదారులు గానీ.. విక్రయించే దుకాణదారులు గానీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. లైసెన్స్ లేకుండా ఎవరూ బాణసంచా అమ్మకూడదన్నారు. ప్రజలు శాశ్వత- తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కలిగిన దుకాణాల్లో మాత్రమే క్రాకర్స్ అమ్మాలని ఎస్పీ స్పష్టం చేశారు.. తాత్కాలిక లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్లల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జనావాసాలకు, విద్యా సంస్థలకు, హాస్పిటళ్లకు దూరంగా విక్రయాలు స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, దీపావళి పండుగను అన్ని జాగ్రత్తలు పాటిస్తూ, సురక్షితంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అమిత్ బర్దర్ సూచించారు.

## ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేసిన బండి సంజయ్

విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభవార్త

కేంద్ర హోమ్ శాఖ వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం విశాఖపట్నం వి ఎం ఆర్ డి ఏ ఎరీనా ఐరిన రోజ్ గార్ మేళాలో కొత్త ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 మంది నియామక పత్రాలు అందుకున్నారు. మంగళవారం విశాఖపట్టణంలో నిర్వహించిన రోజ్ గార్ మేళాలో టిడిపి ఎంపి శ్రీ భరత్, మేయర్ హరి వెంకట కుమారి తో కలిసి కేంద్ర మంత్రి రోజ్గార్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వంలో లక్షమంది యువత రోజ్గార్ మేళాలో భాగస్వాములు కావడం శుభపరిణామమన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ రోజ్ గార్ మేళాను ప్రారంభించడాన్ని ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నవారు వీక్షించారు. వివిధ ప్రభుత్వ శాఖలు మరియు సంస్థల్లో కొత్తగా చేరిన వారికి దాదాపు 51236 అపాయింట్మెంట్ లెటర్లను ప్రధాన మంత్రి పంపిణీ చేశారు. కేంద్ర హోమ్ శాఖ వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా ఎంపికైన ఉద్యోగార్థులను అభినందించి, వారి జీవితంలో కొత్త అధ్యాయానికి ఇదే నాంది పలకాలని ఆకాంక్షించారు. 10 లక్షల మంది నిరుద్యోగ యువతను మిషన్ మోడ్ లో వివిధ ప్రభుత్వ రంగాల్లోకి చేర్చుకోవడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని ఆయన అన్నారు. ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ అంటూ పౌరుల దేశాలకు పోటీ ఇస్తోందన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశ ప్రజలకు అన్ని రంగాల్లోనూ సేవలందుతున్నాయని చెప్పారు.

## ఉచిత గ్యాస్కు నిబంధనలు, అర్హతలు

లబ్ధిదారులు తమ గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కొరకు బుకింగ్ చేసి గ్యాస్ ధర, గ్యాస్ ఏజెన్సీ వారికి మొదట చెల్లించవలసియున్నది చెప్పారు. తర్వాత సదరు లబ్ధిదారుడు అర్హులు అయినచో తమ మొబైల్ నెంబరుకు ఒక మెసేజ్ వస్తుందని, అలా మెసేజ్ వచ్చిన లబ్ధిదారుడు తాము ఇదివరలో గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించిన మొత్తము పైకం తిరిగి పట్టణ / గ్రామీణ ప్రాంతమునందు వారికి 48 గంటల్లోగా వారి బ్యాంకు ఖాతా నందు జమచేయబడునని అన్నారు. ఈ పథకం క్రింద మొదటిసారి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందగోరు లబ్ధిదారులు తేది ఈనెల 29 నుండి 31.03.2025 వరకు తమ గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకోవాల్సి వుంది. వారికి ఐదు నెలల పాటు సమయం ఇవ్వబడినట్లు తెలిపారు. కావున లబ్ధిదారులు ఎవరు గ్యాస్ బుకింగ్ కొరకు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. మూడు సిలిండర్లు ఉచితంగా నాలుగు నెలలకు ఒకసారి ఈ క్రింద తెలిపిన నెలలో అందజేయబడునని చెప్పారు.

1.ఏప్రిల్ నుండి జూలై వరకు...

2.ఆగస్ట్ నుండి నవంబర్ వరకు...

3.డిసెంబర్ నుండి మార్చి వరకు...ఎవరైనా లబ్ధిదారుల తమ పెద్ద పైన తెలిపిన నాలుగు నమాచారాలులో ఏదైనా సమాచారం లేనిచో అట్టి లబ్ధిదారులు సదరు సమాచారాలను సంబంధిత సంస్థలు, శాఖల నుండి పొందిన పిదప అట్టి సమాచారం నమోదు చేసిన పిమ్మట వారికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం వర్తింప జేయడం జరుగునని అన్నారు..త్వరలోనే ప్రభుత్వము వారు ఈ విషయమై ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రీవెన్సు లో పిర్యాదు చేసేందుకు వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆర్థికంగా మేలు చేయుటకు ఉద్దేశించిన ఈ పథకం లబ్ధిదారులు వినియోగించుకొని ఎటువంటి అవకతవకలకు గాని, బ్లాక్ మార్కెట్ లో అమ్ముటకు గాని పాల్పడరాదని జిల్లాలోని లబ్ధి దారులు అందరుకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## పోర్ట్ లో జాతీయ ఐక్యతా దినోత్సవం

ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత్ నుంచి ఒలింపిక్స్ కు ప్రాతినిధ్యం వహించిన పోర్ట్ హై స్కూల్ పూర్వ విద్యార్థిని, యూత్ ఐకాన్ జ్యోతి ఎర్రాజీ ని ఈ సందర్భంగా చైర్పర్సన్ సత్కరించారు. జ్యోతిని ప్రోత్సాహించడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రోత్సాహకం కింద 5 లక్షల రూపాయల చెక్ ను డైర్ పర్సన్ డా ఎం అంగముత్తు ఆమెకు అందజేశారు. శ్రీ దుర్గేష్ కుమార్ దుబే, IRTS, డిప్యూటీ చైర్పర్సన్ శ్రీ సతీష్ కుమార్ జపోయా, కమాండెంట్, %ఐఎస్ఎఫ్ పోర్ట్ విభాగాధిపతులు, ఉద్యోగులు మరియు క్రీడా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోర్ట్ కార్యదర్శి శ్రీ టి. వేణుగోపాల్ ఈ వివరాలను మీడియాకు అందజేశారు.

# నిజానికి వారంతా పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులు



## అధికారుల నిర్లక్ష్యానికి కొందరు నిస్సహాయులు

వి.ఆర్.పురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులు అధికారుల నిర్లక్ష్యానికి నిస్సాహాయతకు గురవుతున్న సంఘటనలు మనం అనేకం చూస్తున్నాం. వడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని, వి.ఆర్.పురం బిసి కాలని గ్రామం అదే కోవలోకి వస్తుంది. నిజానికి ఆ గ్రామం పోలవరం ప్రాజెక్టు ముంపులోకి వస్తుంది. ప్రతీ యేటా గోదావరి వరదల సమయంలో వడ్డిగూడెం, పాతరాజు పేట, ధర్మతాళగూడెం, వి.ఆర్.పురం గ్రామస్తుల్లానే, ఈ గ్రామస్తులు తమ తమ ఇళ్ళు ఖాళీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళి తలదాచుకుంటుంటారు. అయితే వడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బిసి కాలనీ మినహా, పై గ్రామాలన్నీ 41.5 కాంటూరు పరిధిలోకి చేర్చి, సర్వే పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులు, బిసి కాలనీ గ్రామంలోని కొన్ని కుటుంబాలను గాలికి వదిలేశారు.

**సర్వేలతో అయోమయం, నిస్సహాయ స్థితిలో బీసీ కాలనీ జనం..**

ప్రతి ఏటా గోదావరి వరద ముంపును ఎదుర్కొంటున్న వి.ఆర్.పురం బీసీ కాలనీ ప్రజలు అధికారుల సర్వేలతో అయోమయానికి గురవుతున్నారు. వరద ముంపులో ఉన్నదని ఒకసారి, వరద ముంపులో లేదని మరోసారి అధికారులు తీరు కాలనీవాసులను ఆవేదనకు గురిచేస్తుంది. వెయ్యి జనాభ. 500 నివాస ఇళ్ళు కల్గిఉన్నకాలనీలో, పోలవరం ముంపు క్రింద 310 ఇళ్ళను పరిగణించి సర్వే పూర్తి చేశారు. అట్టి ఇళ్ళకు గాను హౌస్ వాల్యూ సైతం ప్రకటించిన ఇరిగేషన్ శాఖ అధికారులు, 190 నివాస గృహాలను, రేఖపల్లి భూ భాగం క్రింద ఉన్నట్లు చూపించి సర్వే చేయకుండా వదిలేయటం బాధిత కుటుంబాలను విస్మయానికి గురిచేస్తుంది.

**చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తున్న కాలనీ వాసులు..**

తమ గ్రామం ముంపులో ఉన్నప్పటికీ సర్వే ఎందుకు చేయటం లేదంటు, మిగిలిన 190 కుటుంబాలు బిసి కాలనీ ప్రజలు కాళ్ల చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. మేము బాధితులమే నంటు హారిగోసా పెడుతున్నారు. అయినప్పటికి వారిగోల ఆలకించే వారే లేకుండాపోయారు. ఓవైపున ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేస్తుండటం, మరోవైపున నిజమైన బాధితులైన మిగిలిన 190 కుటుంబాలను నిర్వాసితులుగా గుర్తించకపోవడంతో, బాధితుల వేదన మనోవేదనగా మిగులుతుంది. తమ తోటి కుటుంబాలవారు, పోలవరం పరిహారం తీసుకుని ఇళ్ళు ఖాళీ చేసి వెళ్ళిపోతే, ప్రతి ఏటా ఇల్లు మునుగుతూనే పరిహారానికి నోచుకోని తాము ఇక్కడి నుండి ఏం చేయాలని వారు ప్రశ్నిస్తున్నారు. తమ మనోవేదన చెప్పుకుని కంటతడి పెడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం వి.ఆర్.పురం బిసి కాలనీపై దృష్టి కేంద్రీకరించి, మిగతా ఇళ్ళను సర్వే పూర్తి చేసి, వారిని నిర్వాసితులుగా గుర్తించి, పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త



అనుమతి లేకుండా బాణసంచా తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) అమిత్ బర్దర్ హెచ్చరించారు. దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ తయారుదారులు గానీ.. విక్రయించే దుకాణదారులు గానీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. లైసెన్స్ లేకుండా ఎవరూ బాణసంచా అమ్మకూడదన్నారు. జిల్లాలో శాశ్వత– తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కలిగిన దుకాణాల్లో మాత్రమే క్రాకర్స్ అమ్మాలనీ ఎస్పీ స్పష్టం చేశారు. తాత్కాలిక లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డుల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జనావాసాలకు, విద్యా సంస్థలకు, హాస్పిటళ్లకు దూరంగా విక్రయాలు స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, దీపావళి పండుగను అన్ని జాగ్రత్తలు పాటిస్తూ, సురక్షితంగా జరుపుకోవాలని, బాణాసంచా కాల్చేటప్పుడు ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనీ అమిత్ బర్దర్ సూచించారు.

# రోగులకు ఇబ్బంది లేకుండా సిటి స్కాన్: వైద్య పర్యవేక్షకురాలు డా.విశ్వమిత్ర

పాడేరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త



పాడేరు జిల్లా ఆసుపత్రిలో గత కొంత కాలంగా సిటి స్కాన్ సేవలు నిలిచిపోవడంపై ఆసుపత్రి పర్యవేక్షకరాలు డా.విశ్వమిత్ర స్పందించారు. సాంకేతిక సమస్య వల్ల సిటి స్కాన్ ఈ నెల 19వ తేదీ నుండి పని చేయడం లేదని స్పష్టం చేసారు. ఐతే సిటి స్కాన్ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం కింద ఐఆర్ఐఎస్ (ఇన్ఫర్ రేడియాలజికల్ అండ్ ఇమేజ్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్) వారు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతానికి సిటి స్కాన్ అవసరమైన రోగులకు వారే స్వంత ఖర్చులతో విజయనగరం తీసుకు వెళ్లి స్కాన్ చేయిస్తున్నారని వివరించారు. ఐఆర్ఐఎస్ వారిని సిటి స్కాన్ వెంటనే మరమ్మత్తు చేయించాలని లేదా కొత్తది ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఐఆర్ఐఎస్ సంబంధిత ఇంజినీర్ ను రప్పించి పరిశీలించగా సిటి స్కాన్ పాడైందని, ప్రపంచ వ్యాప్తంగా దాని కొనుగోలుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఆలస్యం జరుగుతోందని, ప్రస్తుతం సింగపూర్‌లో లభ్యత ఉన్నందున తెప్పించి నవంబర్ మూడవ తేదీన ఇన్స్టాల్ చేసి సేవలందిస్తామని వారు పేర్కొన్నట్లు సూపరింటేండెంట్ వివరించారు.

# మునగాకుతో రక్తహీనత నివారణ



నక్కపల్లి, అక్టోబరు 29, ప్రభాతవార్త

నక్కపల్లి వీవర్స్ కాలనీ, కొత్తపేట, శెట్టిబలిజపేటలో వున్న అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం మునగ ఆకు వల్ల కలిగే ప్రయోజనాలపై పిల్లలకు, బాలింతలు, గర్భిణులకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు అవగాహన కల్పించారు. మునగ ఆకు వాడకం వల్ల రక్తహీనత నివారించవచ్చునని అంగన్వాడీ కార్యకర్తల అసోసియేషన్ జిల్లా ప్రతినిధి దుర్గారాణి చెప్పారు. మునగాకు, తెలగపిండితో చేసిన వంటకాలను ఈ కేంద్రాల్లో ప్రదర్శించారు. ఎటువంటి ఖర్చు లేకుండా మునగాకు ద్వారా ఎంతో ప్రయోజనాలను పొందవచ్చునని ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ లలిత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యం కల్పించాలి.. గిరిజనుల ఆవేదన

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని సొవ్వా పంచాయతీ చమడపాడు, బడియా పాడు గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేక ఆ గ్రామ ప్రజలు పీఎం జన్మన్ గృహ నిర్మాణాలు నిర్మాణం చేసేందుకు ఇసుక, సిమెంట్, రాళ్ళు తరలించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ గిరిజనులందరూ కలిసి మంగళవారం శ్రమదానం చేపట్టారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆ గ్రామ గిరిజనులు మునిరి, నంద, మత్యరాజు కోరారు.

# ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

నక్కపల్లి,అక్టోబరు 29, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రిలో మంగళవారం – ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీవన్ బినయ్ కుమార్ ఆధ్వర్యంలో ముందుగా ఆయుర్వేద పితామహుడు ధన్వంతరీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్వంతరీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద వైద్యం పిల్లల నుంచి పెద్దల వరకూ ఎంతో మంచిదన్నారు. ప్రభుత్వం ఆయుర్వేద ఆస్పత్రుల్లో దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ఉచితంగా మందులను అందుబాటులో వుంచిందని, ఈ సేవలను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. అనంతరం ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆయుష్ సిబ్బంది నరసమ్మ, యోగా టీచర్లు దవరసింగ్ రాంబాబు, డీఎస్‌పి సాయి పాల్గొన్నారు.

# గ్రంథాలయ పని వేళలు మార్పు చేయాలి

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

జిల్లా శాఖ గ్రంథాలయాల్లో ఇటీవల మార్చిన పనివేళలను మార్పు చేయాలని మండలంలోని గ్రంథాలయ పాఠకులు కోరుతున్నారు. గతంలో 9గంటల నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి గంటల వరకు పనివేళలు ఉండేవన్నారు. ప్రస్తుతం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు, ఆ తర్వాత మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి సాయంత్రం గంటల వరకు మార్చారన్నారు. దీంతో గిరిజన ప్రాంతంలో దూర ప్రాంత గ్రామాల నుంచి గ్రంథాలయంలో కొచ్చి చదువుకోవడానికి సమయం కుదరడం లేదని అంటున్నారు. ఉదయం ఉదయం గ్రంథాలయానికి చేరుకోవడం, సాయంత్రం ఏడు గంటల వరకు గ్రంథాలయంలో ఉండడం వల్ల దూర ప్రాంత గ్రామాలకు రాత్రిపూట వెళ్లడానికి ఇబ్బందులు కలుగుతున్నాయని పాఠకులు అంటున్నారు. అధికారులు స్పందించి ప్రస్తుతం మార్చిన పనివేళలో మార్పు చేసి గతంలో ఉన్న పనివేళలను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ పాఠకులు కోరుతున్నారు.

# కేరమ్స్ రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలకు గుడివాడ విద్యార్థి ఎంపిక

(నక్కపల్లి, ప్రభాతవార్త)



రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలకు బ్రహ్మణరాయవరం మండలం గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న జంప తేజ ఎంపికయ్యారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కేరమ్స్ అండర్ 14 విభాగంలో ప్రధమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీ.డీ. కుందూరు రాజు మంగళవారం తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన తేజ ను పలువురు అభినందించారు, రాష్ట్ర స్థాయి లో సైతం ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి అర్హత సాధించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ మేరకు విద్యార్థికి తర్ఫీదు నిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజును హెచ్.ఏం.నాగన్న దొర, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్.ఎం. మహేశ్వరి, సుధాలక్ష్మి, భవాని,కుమారి,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణాల్లో నష్ట పరిహారంపై తనిఖీలు

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో నష్ట పరిహారం గుర్తింపుతో ఇంకా గుర్తించని వాటిపై తనిఖీలు చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దారు శ్రీధర్ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి తహసీల్దారు కార్యాలయంలో హైవే కాంట్రాక్టరు భరత్, విఆర్వోలు, సర్వేయర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఇంకా పరిహారం అందని వారు, అందాల్సిన వారి యొక్క వివరాలను తెలుసుకొన్నారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల్లో 311 గుర్తించగా 267కు పరిహారం ఇవ్వడం జరిగిందని అన్నారు. 52 సర్వేలో గుర్తించలేదని అన్నారు. 100 గుర్తించిన వాటికి పరిహారం అందాల్సి ఉందన్నారు. ఇప్పుడు ఆర్.అండ్ బి.ఏ.ఇ, విఆర్వోలు, హైవే సర్వేయరు, సచివాలయ సర్వేయర్లు తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. బోర్లు, చెట్లు కూడా తనిఖీలు జరుగుతున్నట్లు శ్రీధర్ తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీధర్, రంపచోడవరం తహసీల్దారు అల్లు సత్యనారాయణ, హైవే కాంట్రాక్టర్ భరత్, విఆర్వోలు సూర్యాకాంతం, రామదాసు, భారతి, భూలక్ష్మి, ద్రాక్షాయణీరావు, నానాజీ, నాగేశ్వరరావు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఉల్లిపాయల కషాయం తయారీపై శిక్షణ

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



కొమరాపురం యూనిట్ ఇన్ ఛార్జి, యంసిఆర్పి కోసూరి అప్పలరాజు పరిదిలో పనిచేస్తున్న ఐసి ఆర్పిలకు ప్రకృతి వ్యవసాయ ప్రగతిపై సమీక్ష సమా వేశాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం ఉల్లిపాయల కషాయం ఎలా తయారు చేయాలో అప్పలరాజు చేసి చూపించారు. ఉల్లిపాయలు 5 కేజీలు, సీతాఫలం ఆకులు 5 కేజీలు, దేశీ ఆవు మూత్రం 10 లీటర్లు, పసుపు 500 గ్రాములు కుంకుడు కాయలు రసం 250 గ్రాములు, 20 లీటర్లు నీటిలో కలిపి 48 గంటలుపాటు మరగనివ్వగా కషాయం తయారు అవుతుందన్నారు తయారయిన కషాయంను 200 లీటర్లు నీరులో కలిపి రైతులు పండించిన ప్రత్తి పంటకు పిచికారి చేస్తే తెల్లదోమ, పచ్చదోమ ఎర్రనల్లి, తామర పురుగుల నివారణకు దోహదపడుతుందని అప్పలరాజు వివరించారు. మొక్కలు ఎదుగుదలకు ఈ పిచికారీ ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో అప్పలరాజు, ఐసిఆర్పిలు లోవరెడ్డి, పాపారావు సత్యనారాయణ, వసంత వెంకటగిరి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు విద్యార్థులు ఎంపిక

(నక్కపల్లి, ప్రభాతవార్త)



రాష్ట్ర స్థాయిలో జరిగే సెపక్ తక్రా గేమ్ పోటీలకు పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో మండల కేంద్రమైన ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థా యికి ఎంపికయినట్లు వ్యాయామోపాధ్యాయుడు కె.శ్రీనువాసావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో ఆటలపోటీలు దేవరాపల్లి, అనకాపల్లిలో ఎంపికై నట్లు మంగళవారం తెలిపారు. ఆ పోటీల్లో ఎంపికైన అండర్ 14 విభాగంలో టి ఎన్ ఎన్ దుర్గ, అండర్ 17 విభాగంలో కె.ఫణీంద్రలు వివరాలు ప్రకటించారు. వీరి ఎంపికపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యమ్ యస్ సత్యన్నారాయణ, వ్యాయామోపాధ్యాయుడు కె.శ్రీనువాసరావు, పాఠశాల చైర్మన్ ప్రసాద్, వైస్ చైర్మన్ అనిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి మత్స్యకారుల సమస్యలు

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు ప్రస్తుత అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి నక్కపల్లి మండ లంలో ఉన్న మత్స్యకారుల సమస్యలను తీసుకువెళ్లారు. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన ఆయనను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో మండలంలోని రాజయ్యపేట టిడిపి నాయకులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, ఎంపీటీసీ సత్తియ్యలు మర్యాదపూర్వకంగా కలసి సమస్యలు వివరించారు. సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని గంగరాజు, కోదండరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

# దీపావళి సామాగ్రి అమ్మకాల్లో నిబంధనలు పాటించాలి : తహసీల్దారు కె.సూర్యారావు

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



దీపావళి సామాగ్రి అమ్మకాల్లో దుకాణాల నిర్వాహకులు నిబంధనలను పాటించాలని రాజవొమ్మంగి తహసీల్దారు కె.సూర్యారావు సూచిస్తున్నారు. మండలంలో రాజవొమ్మంగిలో ముగ్గురు, జడ్డంగిలో ఇద్దరికి సామాగ్రి ని అమ్ముకోవడానికి అనుమతులు వచ్చాయని అన్నారు. సామాగ్రి అమ్మకాలు జరిగే ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని, ప్రమాద నివారణకు అవసరమయిన ఇసుక, నీరు, అందుబాటులో ఉంచుకోవాలని వ్యాపారులకు సూచించారు. అనుమతులు లేకుండా సామాగ్రి విక్రయాలను చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ఎస్.కె.కరీముల్లా, ఆర్.ఐ చెల్లయ్యమ్మ పాల్గొన్నారు.

# వెట్టిచాకిరీ చేయించిన గురుకుల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి : ఎంపీపీ జి.వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



అక్రమంగా బియ్యం బస్తాలు నిల్వ ఉంచిన విషయంలో రాజవొమ్మంగి ఏ.పి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సలోమిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాని విద్యార్థినులతో బియ్యం బస్తాలను మోయించి వెట్టిచాకిరి చేయించినందుకు ప్రిన్సిపాల్ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి కలెక్టర్, ఐ. టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారిని కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు మరొక చోట జరుగకుండా ఉండాలని ఆమె ప్రకటన లో వెల్లడించారు.

# ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

నక్కపల్లి, ప్రభాతవార్త




మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబం ధనలు పాటించి నడపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన నక్కపల్లిలో ఒక ప్రైవేట్ పాఠశాల నడుపుతున్న బస్సులు ఉన్న పరిమితి కంటే ఎక్కువగా విద్యార్థులను బస్సులో తీసుకెళ్తున్నారని ఇది సరైనది కాదని జిల్లా ఉపాధ్యక్షులు ఏం బాలాజీ అన్నారు. కనీస సౌకర్యాలు కల్పించాలని పరిమితికి తగ్గట్టే బస్సులులో సీట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై స్కూల్ యాజమాన్యంతో స్థానిక విలేకరులు మాట్లాడగా మండలంలోని కాగిత ప్రాంతంలో రహదారి సక్రంగా లేకపోవడం వలన ఆ ప్రాంతంలో బస్సు పాడైన కారణంగా వేరే బస్సులో మార్చడం జరిగింది తప్ప ఏమాత్రం పరిమితులు మించి బస్సులో ప్రయాణం ఏర్పాటు చేయలేదని కరస్పాండెంట్ తెలిపారు.

# అర్హులైన లబిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ ఏర్పాట్లు

## 31వ తేదీ నుంచి సిలిండర్లు పంపిణీ: జిల్లా సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ ఎం.జే

పాడేరు,అక్టోబర్29,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు అర్హులైన పేద కుటుంబాలకు సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్లు అల్లూరి సీతా రామరాజు జిల్లా సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ ఎం.జే మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం క్రింద అర్హత పొందాలంటే గ్యాస్ కనెక్షన్ వినియోగంలో ఉండాలని, ఆదార్ నెంబర్ కలిగి ఉండాలని, బియ్యం కార్డ్ కలిగి ఉండాలని, వినియోగంలో వున్న గ్యాస్ కనెక్షన్, బియ్యం కార్డు మరియు ఆదార్ కార్డ్ అనుసంధానమైన డేటా మిగతా డిపార్ట్మెంట్ డేటాబేస్ నందు సరిచూసుకొని అర్హులైన లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయనున్నామని జెసి స్పష్టం చేసారు. ఈ నెల 29 వ తేదీ నుండి గ్యాస్ కొరకు బుకింగ్ చేసు కోవచ్చాన్నారు.గ్యాస్ బుకింగ్ చేసిన లబ్దిదారులు ముందుగా సొమ్ము చెల్లించి గ్యాస్ సిలిండర్ పొందవచ్చని తదుపరి 24 గంటల నుండి 48 గంటల లోపు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ కానుందని అయన స్పష్టం చేసారు.ఈ నెల 31వ తేదీ నుండి వినియోగారులకు డెలివరీ కాబడు సిలిండర్ల వినియోగదారుల ఖాతాలకు చెల్లించిన సొమ్ము జమ కాబడుతుందన్నారు. ఈ పథకము ఈ ఏడాది అక్టోబర్ 31 వ తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు సంబందిత గ్యాస్ ఏజెన్సీల వద్ద మొదటి సిలిండర్ కోసం బుక్ చేసుకోనవచ్చని జెసి అభిషేక్ గౌడ తెలిపారు. ఉచితంగా ఇవ్వబడు మూడు సిలిండర్‌లను 4 మాసములకు ఒకసారి అనగా ఏప్రిల్ నుండి జూలై లోపు 1 సిలెండర్,ఆగస్ట్ నుండి నవంబర్‌లోపు 1 సిలెండర్,డిసెంబెర్ నుండి మార్చ్ లోపు 1 సిలెండర్ మొత్తం ఒక ఆర్థిక సంవత్స రమునకు 3 సిలెండర్‌లు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుందని అయన తెలిపారు. సిలిండర్ బుకింగ్ కోసం గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారులు గుమికూడాల్సిన అవసరం లేదని, వినియోగదారులకు ఆన్ లైన్ విధానములో అనగా రిజిస్టర్ మొబైల్ నెంబర్ ద్వారా ఐవిఆర్ఎస్ విధానములో (లేదా) సంబందిత ఆయిల్ కంపెనీ యాప్ ద్వారా సిలిండర్ లను బుక్ చేసుకోనవచ్చని జెసి తెలిపారు. వినియోగ దారులు పైన పేర్కొన్న అన్ని నమోదు అనంతరం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం వర్తింపజేయడం జరుగుతుం దన్నారు. ఉచిత గ్యాస్ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా పీజీఅర్ఎస్ (గ్రీవెన్సు)లో పిర్యాదు చేసుకునే వెసులబాటు కల్పిస్తున్నామన్నారు. వినియోగదారులు ఎలాంటి అవకతవకలకు గాని సిలెండర్ లను బ్లాకు మార్కెట్‌లో విక్రయించడం చేయకుండా ప్రభుత్వము మంచి ఉద్దేశ్యముతో ప్రారంబించే ఈ పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జెసి డా.అభిషేక్ గౌడ ఎం.జే.కోరారు.

# రైతుల తలసరి ఆదాయం పెంపుకు ప్రణాళికలు : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్29,ప్రభాతవార్త



జిల్లా లో దేశీయ వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. రైతుకు వ్యవసాయానుబంధ రంగాలలో రైతుల తలసరి ఆదాయం పెరగాలని స్పష్టం చేసారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రైతుల ఆదాయం పెంచడానికి వ్యవసాయానుబంధ శాఖలు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ, సెరీ కల్చర్ అధికారులతో మంగళవారం ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతుల తలసరి ఆదాయం, సాగులో ఉన్న భూముల వివరాలను అధికా రులను అడిగి తెలుసు కున్నారు. వ్యవసాయానికి అనువుగా ఉన్న భూములను గుర్తించాలని అన్నారు. రైతులను రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో చేర్పించాలని అన్నారు. జిల్లా లో మూడు మండలాలను ఎంపిక చేసి వ్యవసాయ పంటలు, ఉద్యానవనాలు, పశు సంపదపై సర్వే చేయాలని సూచించారు. వ్యవసాయానుబంధ శాఖలు సమన్వయంతో రైతులు పొందుతున్న వార్షిక ఆదాయం రానున్న ఐదేళ్లలో రెండింతల పురోగతి సాధించడానికి అవసరమైన కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. మండలాన్ని జోన్గా విభజించి శాంపిల్ సర్వే చేయాలని చెప్పారు. సర్వే క్రమంలో భౌగోళిక వాతా వరణ పరిస్థితులు, నీటి పారుదల సౌకర్యాలు, సంస్థాగత ఆర్థిక పరిస్థితులు, ప్రగతిశీల రైతులు, సామాజిక వర్గం, వ్యవసాయ భూముల రకాలను గుర్తించాలని చెప్పారు. రైతులందరిని ఒకే గొడుగు కింద ఉండే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో చేర్పించాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో సిపిఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి పి.రమేష్ కుమార్ రావు, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు, సెరికల్చర్ సహాయ సంచాలకులు అప్పారావు, డి.ఎస్.ఓ. వెంకటరావు మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా.. ఒకరి మృతి

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్ 29ప్రభాతవార్త



మండలంలోని కొర్రాయి పెద అంజోడ గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి చెందారని స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద అంజోడ గ్రామానికి చెందిన పాంగి ప్రసాదరావు(26) అనే గిరిజనుడు మంగళవారం ఉదయం ట్రాక్టర్తో పొలం దుక్కు పనులకు వెళ్లారు. దుక్కులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. సంఘటన స్థలంలో కొట్టుమిట్టడాతున్న క్షతగాత్రుడిని కుటుంబీకులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారని చెప్పారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి శవ పంచనామ నిర్వహించి బాధితుడి కుటుంబీకులకు అప్పగించడం జరిగిందన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# యువకులు క్రీడలపై దృష్టి సారించాలి.. ఎస్.ఐ. చిన్నబాబు

రాజవొమ్మంగి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



యువకులు క్రీడలపై దృష్టి సారించాలని జడ్డంగి ఎస్.ఐ చిన్న బాబు సూచించారు. జడ్డంగి పోలీస్ స్టేషన్ లో బోర్నగూడెం గ్రామానికి చెందిన యువకులకు వాలీబాల్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. క్రీడలు వల్ల దేహదారుఢ్యంతో బాటు అనారోగ్య సమస్యలు రావని అన్నారు. గంజాయి, మద్యం, సారాయి జోలికి పోవద్దని ఎస్.ఐ వివరించారు. వివిధ ఉద్యోగాల్లో ఎంపికకు క్రీడలకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, ఏ. ఎస్.ఐ. సురేష్, హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టబద్ధత తర్వాత మెగా డీఎస్సీ భర్తీ చేయాలి : కాంగ్రెస్ డిమాండ్




డుంబ్రిగుడ, అక్టోబర్ 29ప్రభాతవార్త

జిఓ నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించిన తర్వాత మెగా డీఎస్సీ భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పి చిన్నస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జీఓ 3ను అమలుపర చకుండా ఎన్ని మెగా డీఎస్సీలు భర్తీ చేసిన గిరిజనులకు న్యాయం జరగదని చెప్పారు. దీనిపై కూటమి ప్రభుత్వం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు టి సోమేశ్వరరావు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాడేరు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

## ఐటిడిఎ వద్ద ధర్నా: పాడేరు ఐటిడిఎ ఎ.పిఓకి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం

పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త




పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలనీ, ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు 3 వేలకు పెంచాలనీ డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఐటిడిఎ వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కార్తీక్ శ్రీను, పి.జీవన్ కృష్ణ మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్,బి–ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్ లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్‌లో ఉందనీ నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారంలో వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాటి గురించి మాట్లాడడం లేదన్నారు.ఇప్పటి 2024–2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కులర్ వచ్చిందనీ ఇప్పటికి కొన్ని ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్ లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుందనీ కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదనీ వారు ఆందోళన వ్యక్తం చేశారు.డబ్బు కట్టాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారనీ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని ఐటిడిఎ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అధికారులు స్పందించకపోతే నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం ఎపీఒకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.చిన్నారావు,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు పి. అనబాబు, పి.సింహాద్రి,నాయకులు పి.వరహాలు బాబు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితగ్యాస్‌కై పంచాయతీల వారీగా బయోమెట్రిక్ చేయాలి

### మండల టిడిపి అధ్యక్షుడు గొలిసింగి, నేతల డిమాండ్

కొయ్యూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత గ్యాస్ పథకానికి సంబంధించి ఆన్లైన్ బయో మెట్రిక్‌కై పంచాయతీల వారీగా శిబిరాలను ఏర్పాటు చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, పలువురు మండల టిడిపి నేతలు కోరారు. మంగళ వారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ - సీఎం అలాగే డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టినటువంటి దీపం పథకం కింద గ్యాస్ కలెక్షన్స్ ను 31వ తేదీ న ప్రతి ఒక్క తెల్ల రేషన్ కార్డు ఉన్నటువంటి ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందేలా చూడాలని దానికి సంబంధించిన అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పాడేరు నియోజకవర్గంలో ఈ దీపం పథకం సంబంధించిన అర్హత పత్రాలను ఆన్లైన్ బయోమెట్రిక్ చేయించుకోవాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. అదే మారుమూల ప్రాంతమైన మఠంభీమవరం, యు. చీడిపాలెం పంచాయతీల వినియోగదా రులు చింతపల్లి ఆఫీసుకు వెళ్లాలంటే సుమారు180 కి.మీ.లు ఉంటుందని, వారు వచ్చి ఆన్లైన్, బయోమెట్రిక్ చేయించుకోవాలంటే ఆర్థికంగా, సమయపరంగా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లో ఈ ఆన్లైన్ సిస్టం అనేది పెట్టినట్లయితే కొద్దిగా ఇబ్బందులు పడకుండా చేయించుకోవడానికి అవకాశం ఉంటుందని, ఇంకా అవకాశం ఉంటే ప్రతి సచివాలయంలో ఆన్లైన్ సిస్టం అనేది పెట్టిస్తే ఇది సులువైన మంచిదన్నారు. ఏదైతేనేమి ఈ దీపం పథకం బయోమెట్రిక్ కు అందరికీ అందుబాటులో ఉండేటట్లు చూడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రస్తుత ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి, విద్యార్థి విభాగం అధ్యక్షులు పాటుకూరి సన్యాసిరావు, క్లస్టర్ ఇన్చార్జ్, మాజీ ఎంపిటిసి కిలో తాలుకలు, జనసేన నాయకులు సంజీవరావు, సీనియర్ నాయ కులు కొర్రు బాబూరావు, కాకూరు బాలయ్య, కోడ వెంకటరమణ, లోతా కంఠమయ్య, చొదపల్లి రమణ, మరువాడ మరిశయ్య పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సీఈవో ఆకస్మిక తనిఖీ

మాకవరపాలెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మాకవరపాలెం మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ కార్య నిర్వాహణాధికారి(సిఇవో) బి.నారాయణ మూర్తి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ముందుగా సిబ్బంది హాజర పట్టీను పరిశీలించిన సీఈవో తదనంతరం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మండల పరిషత్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. పంచాయతీలకు విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు, కార్యాలయానికి మంజూరు చేసిన సాధారణ నిధులు వినియోగంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో సీఈవో నారాయణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో 39 మంది ఎంపీడీవో గాను 29 మంది మాత్రమే విధుల్లో ఉన్నట్లు తెలిపారు. 8 మండలాల్లో ఇన్చార్జిలతో నడుస్తున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు ఎంపీడీవోలు సెలవు ఉన్నట్లు సీఈఓ తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా మంగవరపు నర్సీపట్నం మాకవరపాలెం అనకాపల్లి మండల పరిషత్ కార్యాలయాలు రికార్డులు తనిఖీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి(ఏఓ) విజయ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కు ఉప్ప, ఒల్ల గ్రామస్తులు వినతి

పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త



హుకుంపేట మండలంలో మాజీ మంత్రి, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఉప్ప,ఒల్ల గ్రామాలలో పర్యటించారు ఈ సందర్భంగా ఉప్ప,ఒల్ల గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపట్టేలా చూడాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉప్ప,ఒల్ల గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు మంజూరు అయ్యేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి గ్రామాలలో సమస్యలు పరిష్కరించేలా చూస్తానని గ్రామస్తులకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మాజీ మంత్రి వెంట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం,దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,ఆంజోడ సర్పంచ్ సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ వంతాల శశి భూషణం నాయుడు,హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి,జనసేన మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పదాల్ మాజీ సర్పంచ్ అప్పలనాయుడు, అరకు అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంటి శంకర్ రావు, మాజీ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ టమికే నూకరాజు,క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, టీడీపీ నాయకులు వెంకట్, కృష్ణ కోటి తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు


పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త



నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అందరూ నైపుణ్యాలను పెంచుకొని ఉపాధి పొందాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డా.పి. రోహిణి పేర్కొన్నారు. నవంబర్ నెల నుండి నైపుణ్య సెన్సస్ తయారు చేయవలసి యున్నందున పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాల నుండి మండలానికి ఇద్దరు చొప్పున మాస్టర్ ట్రైనీలకు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రోహిణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్కిల్డెవలప్మెంట్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 15 నుండి 59 సంవత్సరాల మధ్య గల వ్యక్తులకు సంబంధించిన విద్యా అర్హతలు, ఉద్యోగ అనుభవం, వారి ఉద్యోగ ఆసక్తులను సేకరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ను నైపుణ్యాభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన బృహత్తర స్కిల్ సెన్సెస్ సర్వే ఇప్పటికే గుంటూరు జిల్లా మంగళగిరి, తాడికొండ నియోజక వర్గంలోని తుళ్ళూరు మండలం పరిధిలో స్కిల్ సెన్సెస్ సర్వేను పైలట్ ప్రాజెక్ట్ చేపట్టి పూర్తి చేయడం జరిగిందని వివరించారు. అందులో భాగంగా ఈ రోజు మన జిల్లాలో సర్వేచేపట్టబోయే ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సచివాలయాన్ని యూ నిట్గా తీసుకుని, సచివాలయ జనవాసాలను క్లస్టర్లుగా విభజించడం ఒక్కో క్లస్టర్కు ఒక ఎన్యుమరేటర్ను నియమించుట ద్వారా సర్వే నిర్వహించబడుతుందని, ప్రతి ఎన్యుమరేటర్కు నిర్దిష్ట కుటుంబాలను మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో యువతలోనున్న నైపుణ్యాలను గుర్తించి వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధిని అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లో అందుబాటులో ఉన్న మానవ వనరులకు మరియు పరిశ్రమలకు కావల్సిన అర్హత కలిగిన మానవవనరులను మధ్య అంతర్యాన్ని తగ్గించే బృహత్తర కార్యక్రమానికి ప్రజలు వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు సహకరించాలని ఆమె కోరారు.

## పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, విద్యా వసతి ఫీజులు చెల్లించాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

కసింకోట, అక్టోబర్ 29, ప్రభాతవార్త




కసింకోట మండలం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద పెండింగ్ ఉన్న విద్యా దీవెన విద్య వసతి విడుదల ఫీజులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మంగళవారం కసింకోట తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. రమణ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి డిగ్రీ, పీజీ బీటెక్, డిప్లమో, ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రావడం లేదని విద్యా దీవెన విద్యా వసతి ఇవ్వలేదని ఇవి రాకపోవడం వలన విద్యార్థులు ఫీజులు కట్టలేక తల్లిదండ్రుల పైన తీవ్రమైన భారం పడుతుందని కొంతమంది తల్లిదండ్రులు ఫీజులు కట్టడానికి అప్పులు బారిన మరియు సొంత భూములు నమ్ము కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం వచ్చి సుమారుగా 100 రోజులు పై దాటిన విద్యార్థుల పట్ల ఇటువంటి నిర్ణయం తీసుకోలేదని ఒకవైపు సెమిస్టర్ పరీక్షలు వస్తున్నాయి సెమిస్టర్ ఫీజులు కట్టించుకోవాలి అంటే కాలేజీకి ఫీజు చెల్లించాలని ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తూ ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విద్య దీవెన విద్యా వసతులను బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని ఎడల విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అర్జున్ తరుణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ-2024లో షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులన్నీ స్థానిక గిరిజన అభ్యర్థులచే భర్తీ చేయాలి

### లేదంటే ఆవేదన దీక్షలు చేపడతాం: గిరిజనఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం

పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త



.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించే మెగా డిఎస్సీ -2024లో షెడ్యూల్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టు లన్నీ స్థానిక గిరిజన అభ్యర్థులుచే మాత్రమే నియా మకాలు చేపట్టాలని అఖిల భారత గిరిజన ఉద్యో గుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఆది వాసీల జీవన స్థితిగతులు, విద్య, వైద్యం, ఆర్థిక, సామజిక రంగాల్లో వెనుకబాటుకు గురైన విషయాన్ని గ్రహించి నాటి టిడిపి ప్రభుత్వలో ముఖ్యమంత్రి కీ.శే ఎన్.టి.రామారావు జిఓ నెంబర్ 275 తీసుకు వచ్చి ఆదివాసీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులన్నీ 100శాతం స్థానిక ఆదివాదులకు కల్పిచడం ద్వారా ఆది వాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారు. తర్వాత దాన్ని హైకోర్టు కొట్టి వేయడంతో 2000సంవత్సరంలో అధికారంలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసు లకు అండగా జిఓ నెంబర్ 3 తీసుకొని వచ్చి డిఎస్సీ నియామకాల్లో స్థానిక ఆదివాసులకు 100శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొంది ఆదివాసీలు కొంత అభివృద్ధి వైపు సాగుతున్న తరుణంలో సుప్రీంకోర్టు జిఓ 3ని కొట్టి వేయడంతో డిఎస్సీ నియామకాల్లో, ప్రమోషన్లలో, 100శాతం రిజర్వేషన్ అవకాశం కోల్పోయి ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. డిఎస్సీకి అర్హులైన వేలాదిమంది ఆదివాసీ నిరుద్యోగులు 100శాతం రిజర్వేషన్ అవకాశం కోల్పోవడం వలన తీవ్ర మైన మనోవేదనకు ఆందోళనకు గురవుతున్నామన్నారు. జిఓ.3పునరుద్ధరణ చేయాలనీ, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలనీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి కలిసి గిరిజన ఉద్యోగుల సంఘం వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అరకువాలీ ఎన్నికల ప్రచార సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిఓ నెంబర్ 3పునరుద్ధరణ చేస్తామని, ఉద్యోగ నియామకాల్లో స్థానిక ఆదివాసీలకు 100శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, భరోసా కల్పిస్తూ హామీ ఇచ్చారనీ కావున నవంబర్ 6న జరిగే మంత్రివర్గసమావేశంలో జిఓ 3 పునరుద్దరణ, షెడ్యూల్డ్ ప్రాంతఉద్యోగనియామకచట్టం చేయడానికి ప్రభుత్వం సానుకూలనిర్ణయం తీసుకోవాలని బొయపల్లి సింహాచలం కోరారు. 3 పునరద్దారణ, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగానియామకాచట్టం ఏర్పాటు సాధన కోసం అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ నిరుద్యోగ, విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలు చర్చించి ఆదివాసీ ప్రాంతంలో రాష్ట్ర వ్యాప్తంగా "ఆదివాసీల ఆవేదన ద్దీక్ష "కు దిగుతామని ప్రభుత్వాన్ని సింహాచలం హెచ్చరించారు.

## ఆధార్ అప్డేట్లపై కార్యకర్తలు దృష్టి సాధించాలి

### అంగన్వాడీ కార్యకర్తలతో సిడిపిఓ విజయకుమారి

కొయ్యూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రీ స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికిగాను, అందుకు అవసరమైన పిల్లల ఆధార్ అప్డేట్‌లపై అంగన్వాడీ కార్యకర్తలు తగు దృష్టి సారించాలని సిడిపిఓ విజయకుమారి కోరారు. మంగళవారం రాజేంద్రపాలెం, కొయ్యూరు కార్యకర్తలకు సెక్టార్ పరిధి సమావేశం నిర్వహించారు. పిల్లల గ్రోత్ మానిటరింగ్ ఎలా చెయ్యాలి? అని డెమో ద్వారా వివరంగా తెలియజేశారు. తీసిన బరువులు, ఎత్తులు చార్ట్ లకు అను గుణంగా రికార్డులో ఎలా ఎంట్రీ చెయ్యాలో? వివరించారు. అలాగే ప్రీస్కూల్ చిల్డ్రన్ సంఖ్య పెరుగుటకు తగిన సూచనలు ఇచ్చారు. చాలా వరకు మారుమూల గ్రామాల లబ్ధిదారులు ఆధార్ కార్డులు అప్డేట్ చేసుకోక పోవటం వల్ల బెనిఫిట్ పొంద కుండా ఇబ్బంది పడతారని, కాబట్టి వారంతా ఆధార్ కార్డులు అప్డేట్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సూపర్వైజర్‌లు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు పరిశీలించిన పంచాయతీ రాజ్ ఎస్.ఈ

మాకవరపాలెం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో జరుగుతున్న రోడ్లపనులను పంచాయతీ రాజ్ ఎస్,ఈ వీరన్న నాయుడు పరిశీలించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని శెట్టిపాలెం పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు నేరుగా పరిశీలించారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి నివాస గృహాల వరకు చేస్తున్న రోడ్డు పనులు ఎస్ఈ వీరన్న నాయుడుపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేయడం జరుగుతుందన్నారు. పనులు జరుగుతున్న సమయంలో ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ వచ్చి పోతారు.. కొందరే నిలిచిపోతారు..!

### బదిలీ వీఆర్వో మంగ కుమారిని ఘనంగా సన్మానించిన రేవళ్ల ప్రజలు

కొయ్యూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త



ఉద్యోగ రీత్యా ఎంతోమంది అధికారులు వస్తుంటారు పోతుంటారని, కానీ కొంత మంది మాత్రమే స్థానికుల గుండెల్లో నిలిచి పోతారని, అలా స్థానికుల గుండెల్లో నిలిచి పోయిన వ్యక్తి వీఆర్వో మంగ కుమారి అంటూ పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ కాబడిన మండలంలోని రేవల్ల పంచాయితీ వీఆర్వో మంగ కుమారిని గ్రామ ప్రజలు, పెద్దలు దుశాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విఆర్ఓ మంగ కుమారి సేవలు మరువలేనివని కొడియారు. 5సం.ల నుండి పంచాయతీ ప్రజల్లో వీఆర్వో మంగ కుమారి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఎంతోమంది ఉద్యోగులు వచ్చి వెళ్ళినప్పటికి వీఆర్వో మంగ కుమారి లేని లోటు తీర్చలేనిదని, అందరితో ఇంట్లో మనిషిలా కలిసిపోయి ప్రతిరోజు అందరికి అందుబాటులో వుంటూ సేవలను అందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. బదిలీ పై చింతపల్లి మండలం అన్న వరం పంచాయతీకి వెళ్తున్న మంగ కుమారి ఇక్కడలాగే ఎక్కడికెళ్లినా మంచిపేరు తెచ్చుకొని ప్రమోషన్ పొంది, మళ్ళీ మండలానికి వచ్చి తనసేవలందించాలని కోరుతూ, రేవళ్లు పంచాయతీ ప్రజలు ఆత్మీయంగా విఆర్ఓ మంగకు దుస్సాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జన్ని నాగేంద్ర, గ్రామపెద్దలు కొండపల్లి దేముడు, కవిలి సూరిబాబు, లువ్వా వెంకటేశ్వర్లు, బూరుగు లవకుశల,వానపల్లి నాగరాజు పాగి రామారావు,అలాగే సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గృహనిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి : మండల ప్రత్యేకాధికారి ఇ.జాన్ రాజు

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త




ప్రభుత్వ గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఇ.జాన్ రాజు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు సూచించారు. రాజ వొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో మంగళవారం మధ్యాహ్నం సమావేశం జరిగింది. ఈసందర్భంగా ప్రత్యేకాధికారి జాన్ రాజు మాట్లాడుతూ అక్టోబరు నెలాఖరుకు 106 గృహనిర్మాణాలు పూర్తి కావాలన్నారు. ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధిహామీ వేతనదారులు సంఖ్యను పెంచుతూ కనీస వేతనం రూ.300లు వచ్చేలా పనిని కల్పించాలని తెలిపారు. వివిధ శాఖల ప్రగతితో బాటు సమస్యలను జాన్ రాజు సమీక్షించారు. ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వర రావు, ఏ.పి.ఓ సురేష్ కుమార్, సీడిపిఓ ఎల్.దేవ మణి, ఎం.ఇ.ఓ టి.సూరయ్యరెడ్డి, హౌసింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, సి.హెచ్.ఓలు దైవ కృపాచార్యులు, పద్మావతి, పశువైద్య లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మనరావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు

## డ్యూటీలో దిట్ట.. చెడు మార్గాలకు అడ్డుకట్ట..!

### బదిలీ సీఐ అశోక్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించిన సప్పర్ల గ్రామస్తులు

గూడెం కొత్త వీధి,అక్టోబర్ 29 ప్రభాతవార్త



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన ఎంతో దిట్ట అని, యువత చెడుమార్గాల బారిన పడకుండా ఆయన ఒక అడ్డుకట్ట అని బదిలీ కాబడిన సీఐ అశోక్ కుమార్‌ను ఉద్దేశించి పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం మొక్కు తీర్చుకోవడానికి దారకొండ వెళ్లిన బదిలీ సీఐ అశోక్‌కుమార్ దంపతులను సప్పర్ల గ్రామస్తులు పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సపర్ల గ్రామస్తులు మాట్లాడుతూ- ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపట్టి యువత చెడు మార్గన పోకుండా సీఐ అశోక్ కుమార్ నియంత్రించారన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ సహకారంతో వివిధ రంగాలలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతో కృషి చేశారన్నారు. నిత్యం గ్రామాలలో సమస్యలపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కారానికి చొరవ చూపిన సిఐ అశోక్ కుమార్ తమ ప్రాంతం నుండి బదిలీపై వెళ్ళటం ఎంతో బాధాకరమని గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

## నాగులాపల్లిలో ఆక్రమణల తొలగింపు

అనకాపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



నాగులాపల్లి పంచాయతీ రోడ్‌లో ఆక్రమణలు తొలగించినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చాలాకాలంగా ఈ రోడ్డు విస్తరణకు నోచుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో ఇన్నాళ్లకు ఇది సాకారమైందని అన్నారు. ఆక్రమణలు తొలగించి ఎంత విస్తీర్ణం ఉంటే అంత ప్రాతిపదిక న రోడ్ నిర్మాణం జరగాలని ఎమ్మెల్యే ఆదేశించారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి సాయిబాబా గుడి వరకూ సీసీ రోడ్డు మంజూరు చేసారని, ఎల్ అండ్ టి సంస్థ ద్వారా హైడ్రా లిక్ మిక్సర్ కంక్రీట్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. దీనికి పర్యవేక్షకులుగా మండల జే ఈ, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీ నివాసరావు, ఇతర ఇంజనీరింగ్ అధికా ర్లకు అప్పగించారని అన్నారు. కాగా రోడ్ విస్తరణపై సర్పంచ్ జామి చినమ్మలు, జనసేన నాయకురాలు కుర్రు సరోజిని, తదితర కూటమి నాయకులు ఎమ్మెల్యే సుందరపుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాల్గోతరగతి ఉద్యోగులు సమస్యలపై రాష్ట్ర గిరిజన సంచాలకులకు వినతులు

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పని చేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం విజయవాడలో అదనపు సంచాలకులు బి. మల్లికార్జున్ రెడ్డికి గౌరవ అధ్యక్షులు ఆర్.శివకుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు ఎస్.రామన్న దొర, ప్రధాన కార్యదర్శి పి.చిన్నారెడ్డిలు వినతిపత్రాన్ని ఇచ్చారు. రంపచోడవరం, సబ్ ప్లాన్ మండలాల్లో గల ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న కుక్, కమాటీ, వాచ్ మెన్, అటెండర్ల జాబ్ చార్ట్ విడుదల చేయాలని, వంట గ్యాస్ సరఫరా, వారంలో ఒక రోజు సెలవు, యూనిఫామ్, సీనియారిటీ జాబితా, ఏ.టి.డబ్ల్యు.ఓ కార్యాలయంలో పనిచేస్తున్న వాచ్మెన్, హెల్పర్ పోస్టులను అటెండర్ పోస్టుగా మార్పు చేయాలని కోరారు. వినతులపై అదనపు సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ వారు సానుకూలం గా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆర్.శివకుమార్, యూనియన్ అధ్యక్షులు ఎస్.రామన్నదొర, ఉపాధ్యక్షులు తాతాజీ, ప్రధాన కార్యదర్శి పి.చిన్నారెడ్డి, కోశాధికారి పి. నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

## పాడేరు జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో మందుగుండు విక్రయాలు వద్దు

### ప్రిన్సిపాల్ ఫిర్యాదు

పాడేరు,అక్టోబర్29,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉండే గ్రౌండ్‌లో దీపావళి మందుగుండు సామాగ్రి అమ్మకాలకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని దీని వలన కళాశాలలో జరిగే విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నందున మందుగుండు సామాగ్రి విక్రయించే స్టాల్స్ ను వేరే ప్రదేశానికి కళాశాలకు దూరంగా ఏర్పాటు చేయించాలని కోరుతూ అల్లూరి జిల్లా కలెక్టర్,తహశీల్దార్,పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్,పాడేరు డి ఇ ఓ లకు ఫిర్యాదులు చేసినట్టు పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలియజేసారు.

## మునగాకుతో బహుళ ప్రయోజనాలు..

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



మునగాకుతో బహుళ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంగన్వాడీ వర్కర్ చదల బుల్లమ్మ మహిళలకు అవగాహన కల్పించారు. మంగళవారం మారేడుబాక పంచాయితీ కోసూరి వారివీధి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో మునగాకు వల్ల ప్రయోజనాలపై పిల్లలు, బాలింతలు, తల్లులు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బుల్లమ్మ మాట్లాడుతూ ఉచితంగా లభించే మునగాకును ఆహారంలో వినియోగించడం వల్ల రక్తహీనత నివారణ జరుగుతుందని అన్నారు. పట్టణాల్లో డబ్బులు వెచ్చించి మునగాకును కొనుగోలు చేస్తారని, మనకు ఉచితంగా దొరికే వాటిని ఉపయోగించుకోవాలని వివరించారు. మునగాకుతో వివిధ రకాల పిండి వంటలను తయారు చేసుకోవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్లు కోసూరి భూలక్ష్మి, తల్లులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో ఇప్పటికి వ్యాధి నిరోధక టీకాలు వేయని వారి కోసం సర్వే చేశారు. ఈకార్యక్రమంలో యం.ఎల్.హెచ్.పి.సరస్వతి, ఏ. ఎన్. యం.కుమారి, అంగన్వాడీ వర్కర్ చదల బుల్లమ్మ, హెల్పర్ కోసూరి భూలక్ష్మి, ఆశ వర్కర్లు చంద్రకళ, రాజులమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి..!

### గొందిపల్లి గ్రామస్తుల పిలుపుమేరకు జనసేన నేతల పర్యటన

గూడెం కొత్తవీధి అక్టోబర్ 29 ప్రభాతవార్త



తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని గొందిపల్లి గ్రామస్తులకు పలువురు జనసేన నేతలు హామీ ఇచ్చారు. మండలంలోని గొందిపల్లి గ్రామస్తుల పిలుపు మేరకు మంగళవారం జనసేన నేతలు గడుతూరి పరమేశ్వరరావు, నాడెలి సత్యారావు ఆధ్వర్యంలో పలువు జనసైనికులు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలను గ్రామస్తులు నేతలకు వివరించారు. ముఖ్యంగా గ్రామానికి రోడ్డు లేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు న్నామని, నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్న చాలా ఇబ్బంది పడుతున్నామని, అనారోగ్యం బారిన పడిన వారిని, గర్భిణీ స్త్రీలను హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళాలి అంటే సరైన రోడ్డు లేక అంబులెన్స్ వాహనం రాలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. డోలీ మోతలతో సుమారుగా ఐదు కిలోమీటర్ల వరకు తీసుకొని వెళ్ళాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నామన్నారు. ఇక డ్రైనేజీ, త్రాగు నీటి సమస్యలతో పాటు కమ్యూనిటీ భవనంలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు.చివరికిహౌసింగ్ బిల్లులు కూడా సక్రమంగా అవకపోవడంతో అవస్థలు పడుతున్నామన్నారు. ఇంకా అనేక రకమైన సమస్యలను గ్రామస్తులు ఏ కరువు పెట్టారు. సమస్యలను గత ప్రభుత్వ వైసీపీ పార్టీ నాయకులకు విన్నవించినప్పటికీ, పరిష్కరించడంలో వైసిపి నాయకులు విఫలమయ్యారని గ్రామస్తులు తెలిపారు. ఓట్ల కోసం మాయ మాటలు చెప్పడం తప్ప, తమ గ్రామానికి వచ్చి అభివృద్ధి చేసిన నాయకుడే కనబడలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యలను కూటమి ప్రభుత్వమైనా పరిస్కారం చేయాలనీ జనసేనపార్టీ నాయకులకు విన్నవించారు. తమ సమస్యలను విన్నవించడానికి జనసేన నేతలను పిలిచావని, పిలిచిన వెంటనే వచ్చిన జనసేన నేతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన నేత గొర్లే వీర వెంకట్ మాట్లాడుతూ- గత ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించినందుకు కనీసం గ్రామాన్ని అభివృద్ధి చేయలేదని, గ్రామ సమస్యలను గత ప్రభుత్వం నాయకులకు విన్నవించుకున్న పరిష్కారం చేయలేని పరిస్థితి ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం ఆ నేతలు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గొందిపల్లి గ్రామ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలను ఆశయాలను నెరవేర్చడానికి జనసేన పార్టీ మండల నాయకులంతా కలిసి గ్రామ గ్రామానికి పర్యటన చేస్తున్నామని. గ్రామస్తులకు తెలిపారు. జనసేన పార్టీ అరకు పాడేరు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లే,వీర వెంకట్ జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్,కొయ్యం,ఇమ్మానుయేల్,(సిద్దు), బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరావు, నాడేలా.సత్యారావు. (ఆర్గనైజింగ్ కార్యదర్శి) మొట్టడంవెంకటేష్, యూత్ అధ్యక్షులు పాంగి చంటిబాబు, వంతలరాజు, మరియు గ్రామ పెద్దలు దేశగిరి పొట్టిపడాల్ కొడబల,బాలరాజు, బచ్చుల , పెద్దబ్బాయి, కె.రామకృష్ణ,కె వెంకటేష్, దేశగిరి సుభద్ర, సల్మితి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సీతంపాలెంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

నక్కపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని సీతంపాలెం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం జరిగింది. దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి అనే ఉద్దేశం తో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేస్తున్నట్లు ప్రచారకులు తెలిపారు. దీపావళి పండుగ ను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామన్నారు. గురువు తన జ్ఞానాగ్ని తో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపు గా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లు ను మానవ శరీరం తో పోలిస్తే , ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్ని కి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- రాజమండ్రి కమిటీ సభ్యులు నాగేశ్వరావు, సోమినాయుడు, శ్రీనివాస్, రమాదేవి , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణలతో రోడ్డు నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలి

వి.ఆర్.పురం,అక్టోబర్ 29, ప్రభాతవార్త



పటిష్టమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తు, రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపివి కారం లక్ష్మీ సూచించారు. రేఖపల్లి పంచాయతీలోని రేఖపల్లి లోని సాయిబాబా గుడి వద్ద నుండి రూ.5.లక్షల నిధులతో 143. మీటర్లు మేర నిర్మిస్తున్న, సిసి రోడ్డు పనులను మంగళవారం ఆమె, సిపిఎం బృందం సభ్యులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి. సంతోష్ కుమార్, సిపిఎం మండల నాయకులు పంకు.సత్తిబాబు సోడి.మల్లయ్య, పోడియం,శ్రీరామ్ మూర్తి, చల్లా హాజరత్, వడ్లాది.రమేష్ కారం.సుందరయ్య, సిపిఎం సీనియర్ నాయకులు వీర్ల.నాగేశ్వరరావు, లక్ష్మణరావు, ప్రకాష్ రావు, గ్రామ ప్రజలు గంగాభవాని, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుంచి మినహాయించాలి

మాకవరపాలెం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



ఉపాధ్యాయులను విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించేందుకు మాత్రమే ఉపయోగించాలని యునైటెడ్ టీచర్ ఫెడరేషన్(యు.టి.యఫ్) అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీమతి వత్సవాయి శ్రీలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఉపాధ్యాయ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గిడుతూరు, భూరుగుపాలెం, జి.కోడూరు మాకవరపాలెం ఉన్నత పాఠశాలలోని జాయులను కలుసుకొని సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. బోధనకు ఆటకంగా ఉన్న యాప్ల భారాన్ని ఉపాధ్యాయులకు తగ్గించాలని, స్వరమే డీఈవో పూల్ ఉన్న పండితులకు అప్ గ్రేడ్ చేయాలని మండలంలోని పలువురు భాషా పండితులు దృష్టికి తీసుకురాగా రాష్ట్ర కమిటీకి సమస్య తీసుకెళ్లనున్నట్లు శ్రీలక్ష్మి తెలిపారు. యుటిఎఫ్ ఉద్యమాలకు ఆకర్షితులైన ఉపాధ్యాయులు సంఘ సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గంటేడ అప్పలరాజు మచిలీపట్నం డివిజన్ సీనియర్ నాయకులు ఎం చిట్టియ్య శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ తేదీ నుంచి పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు

పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామివారి సమేత పై రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం కార్తీకమాస ఉత్సవాలు 2024 ప్రచార కరపత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా దేవాలయంలో వచ్చే నెల నవంబర్ 2 నుంచి, డిసెంబర్ 2 వరకు 30 రోజులపాటు అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు.అతి పురాతన శైవ క్షేత్రం కావడంతో నెల రోజులపాటు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు త్రాగునీరు అన్నప్రసాద పంపిణీ ఆలయాల ఆధ్యాత్మిక శోభతో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోస్టర్ కరపత్రాలకు ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు రామం,ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, కొట్టగుల్లి రామారావు, దేశీది బాబురావు, సిద్ధనాతి కొండలరావు, కిముడు ప్రభాకర్, చిన్న బాలన్న, నాగు, పొట్నూరి రవిశంకర్, కొట్టగుల్లి పోతురాజు, మడగల ధర్మారావు, సత్యవరపు సోమరాజు, కోనే శివ, వంతినిభ రాజుబాబు, వెంకటరమణ, కిల్లు కోటిబాబు, బోనంగి వెంకటరమణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ధన్వంతరి స్వామి జయంతోత్సవం..

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త




శ్రీ ధన్వంతరి స్వామి జయంతోత్సవం రాజవొమ్మంగిలో ఘనంగా మంగళ వారం నిర్వహించారు. నూకాలమ్మ గుడి దగ్గర నుండి నాయి బ్రాహ్మణ సంఘం భవనం వరకు ధన్వంతరి స్వామి ఫోటోతో నాయి బ్రాహ్మణులు భారీ ర్యాలీని నిర్వహించారు నాయి బ్రాహ్మణ రాజకీయ శిక్షణ తరగతులు సంఘం భవనంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సూరిబాబు మాట్లాడుతూ జన కులగణన చేయాలన్నారు. నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన జీవోలను అమలు చేయాలని, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని, నాయి బ్రాహ్మణ నిర్వహించే సెలూన్స్ కు 300 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఉద్యోగ, సాంస్కృతిక సంక్షేమ సంఘం స్టేట్ కోఆర్డినేటర్ పాతూరి సత్య కృష్ణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని అన్నారు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూరు ప్రభాకర్ రావు ఆర్థికంగా నాయి బ్రాహ్మణ అభివృద్ధి అనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి టౌన్ ప్రెసిడెంట్ కె త్రిమూర్తులు, కొరువాడ బాబూరావు, కాంపాటి బాబురావు, కరాసు అప్పారావు, శ్రీనివాస్ లోవరాజు నాగేశ్వరావు తాటితూరి అప్పారావు, చిన్న చంద్రరావు, తేజ, శ్రీను, సతీష్ గంగరాజు, జీవ రాంబాబు 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే సమస్యల పరిష్కారం

### సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బోయిన కుమారి

గూడెం కొత్త వీధి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సాగితేనే సమస్యల పరిష్కారం వీలవుతుందని ఎంపీపీ బోయిన కుమారి అభిప్రాయపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ- మండలంలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి పథకాల అమలుపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని పలు ప్రాంతాలలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు జరిగే విధంగా అధికారులు ప్రణాళిక రూపొందించాలని ఆమె కోరారు.జరుగుతున్న పనులను వేగవంతంగా చేపట్టే విధంగా ప్రతి అధికారి ప్రత్యేక కృషితో కార్యక్రమాలు అమలు చేయాలని, మండలంలో ఇటీవల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయడం జరిగిందని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే మండలంలోని వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టే పనుల వివరాలను ఎంపీటీసీ సర్పంచుల దృష్టికి తీసుకువచ్చారు.వీటిపై గాలికొండ ఎంపీటీసీ బుజ్జిబాబు మాట్లాడుతూ మండల పరిషత్తు సర్వసభ సమావేశం ప్రతిసారి తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ప్రజలు అనేక సమస్యలపై సతమతమవుతుంటే వాటిని పరిష్కరించాల్సిన సర్వసభ సమావేశాల్లో తీసుకుంటున్న పనులు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు స్పష్టంగా తెలియజేయడం లేదన్నారు.మండలంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చాలా ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. అలాగే విద్య వ్యవస్థ ద్వారా విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ముందుకు వస్తున్న చాలా ప్రాంతాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్య అంధక ఇబ్బందులు పడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మండల ప్రజా పరిషత్ కు గత మూడు సంవత్సరాలుగా వస్తున్న నిధులు వివరాలను వాటి పనుల వివరాలను ఎంపీటీసీ సభ్యులకు తప్పనిసరిగా తెలియజేయాల్సిన బాధ్యత మండల ప్రజా పరిషత్తు అధికారులకు ఎంపీపీకి ఉందని వాటిని తప్పనిసరిగా తెలియజేయాలని ఆయన కోరారు.అలాగే వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపడుతున్న పనులను ఎంపీటీసీలకు సర్పంచ్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేవుడు, ఈవో పి ఆర్ డి పాపారావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు, కో ఆప్షన్స్ సభ్యులు పాల్గొన్నారు.



## తహసీల్దార్‌కు వినతి పత్రం ...

ఎటపాక, అక్టోబర్ 29( ప్రభాతవార్త)



అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కి రైతుల సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంద డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ.... రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని పాత రుణాలు మాఫీ చేయాలని రైతులకు పూర్తి సబ్సిడీకి వ్యవసాయ పరికరాలు అందించాలని చెరువులు కుంటలు ఐ టి డి ద్వారా పూడిక తీయాలని తెగిపోయిన వాటిని రిపేర్ చేయించాలని వ్యవసాయం చేసే ప్రతి రైతుకు ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని అలాగే రైతు భరోసా ఇవ్వాలని రైతు పంటల బీమా నే అమలు చేయాలని కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లయ్య రాజు వెంకటేష్ నాగేశ్వరావు నాగమణి రూపిని నరసింహారావు రాజమ్మ పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలు బేగతారు

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్29 ప్రభాతవార్త



పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతంలో పంచాయితీ కార్యదర్శి ప్రొద్బలంతోనే పార్కింగ్ టికెట్ వసూళ్ళు చేస్తున్నారని మాజీ జడ్పీటీసీ, వైకాపా సినియర్ నాయకుడు మండ్యగుగు శ్రీరాములు ఆరోపించారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా బేఖాతరు చేసి ఇక్కడ పంచాయితీ అధికారలు, పాలక వర్గం సభ్యులు పార్కింగ్ టికేట్లు అక్రమంగా బైక్కు రూ, 20 రూపాయిలు, బస్సుకు రూ, 100 రూపాయిలు వసూళ్ళు చేస్తు పంచాయితీకి డబ్బులు జమ్మ చేయ్యకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చాపరాయిలో ఐటీడీఏ 70 లక్షలతో అభివృద్ధి చేసి ప్రవేశ రూసుములకు టికెట్లు తీసుకుంటు గిరిజనులకు ఉద్యోగలు కల్పించి ఉందని, అలాంటిది పార్కింగ్ మాత్రం

## రాజవొమ్మంగి తహసీల్దారు గా సత్యనారాయణ

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



పరిపాలనా సౌలభ్యంలో భాగంగా రాజవొమ్మంగి తహసీల్దారు గా అల్లు సత్యనారాయణను( ఎఫ్.ఏ. సి) నియమిస్తూ రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ ఆదేశాలను జారీ చేశారు. రాజవొమ్మంగి డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తూ రంపచోడవరం ఇంఛార్జి తహశీల్దారు అల్లు సత్యనారాయణ ఈనెలలో వెళ్లారు. ప్రస్తుత తహసీల్దారు కె.సూర్యారావు అడ్డతీగల బదిలీ అయ్యారు. తహసీల్దారుగా సత్యనారాయణ విధుల్లోకి చేరాల్సి ఉంది.

## ప్రశాంతంగా గొడ్డిచెర్ల రెవిన్యూ గ్రామసభ- పలు వినతుల స్వీకరణ..

నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని గొడ్డి చెర్ల గ్రామంలో సర్పంచ్ అల్లు పార్వతి ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి సారథ్యంలో రెవెన్యూ గ్రామసభను ప్రశాంతంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సర్వే వివరాలను సర్వేర్ సత్తిబాబు, ఉప తాసిల్దార్ అన్నాజీ రావు ఆధ్వర్యంలో పాములు రీ సర్వే వివరాలను వివరించారు. అనంతరం పలు సర్వే అభ్యంతరాలు తదితర రెవిన్యూ పరమైన వివరాలపై సర్పంచ్ భర్త అల్లు రమణ, ఎంపీటీసీ రాము, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణల ఆధ్వర్యంలో పలు వినతి పత్రాలను అందజేశారు. గ్రామ రెవెన్యూ కార్యదర్శి తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసిన హెూంమంత్రి అనిత

### రాష్ట్రంలో శాంతిభద్రతలు, దీపావళి ముందస్తు భద్రతా ఏర్పాట్లపై చర్చ -పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి పనులపై చొరవ చూపాలని హెూంమంత్రి వినతి

విశాఖపట్నం, అక్టోబర్, 29, ప్రభాతవార్త



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో హెూంమంత్రి వంగల పూడి అనిత మంగళవారం సమావేశమయ్యారు. మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని శాంతిభద్రతలు, దీపావళి ముందస్తు భద్రతా ఏర్పాట్లపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదం జరిగినా అప్రమత్తంగా ఉండేలా 185 అగ్నిమాపక స్టేషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా.. సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు వెల్లడించారు. 100 లేదా 101 నంబర్లకు ఫోన్ లు చేసి టపాకాయల అక్రమ తయారీపై పోలీస్, ఫైర్ వ్యవస్థలకు ఫిర్యాదు చేసే సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామం తరహా దీపావళి టపాకాయల పేలుడు ఘటనలు జరగకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించినట్లు తెలిపారు. వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో ఏపీలో దీపావళిలో గ్రీన్ క్రాకర్స్ వినియోగించేలా అవగాహన కలిగించాలని ఉపముఖ్యమంత్రి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర పర్యావరణ మంత్రి ప్రకటించిన 'దియాజలావ్' కార్యక్రమం తరహాలో ఏపీలోనూ ప్రజలను చైతన్యపరచాలని చెప్పినట్లు హెూంమంత్రి తెలిపారు. విజయనగరం జిల్లా గుర్లలో డయేరియాకు సంబంధించి తాజా పరిస్థితులపై ఉపముఖ్యమంత్రి ఆరా తీశారన్నారు. ప్రస్తుతం డయేరియా కేసుల నమోదు తగ్గిందని పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు హెూంమంత్రి ఆయనకు వివరించారు. ఇటీవల రాష్ట్రంలో తిరుపతి, విశాఖ విమానాశ్రయాలలో బాంబు బెదిరింపుల నేపథ్యంలో పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశించినట్లు తెలిపారు. వైఎస్ఆర్సీపీ హయాంలో జరిగిన రాష్ట్రంలోని అరాచక పరిస్థితులు ఇటీవల బయటికి వస్తున్న దుర్మార్గాలపై చట్టప్రకారం వేగంగా దర్యాప్తు చేసి, నిందితులను శిక్షించేలా చూడాలని పవన్ కళ్యాణ్ మార్గనిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహించిన తీరు పట్ల డిప్యూటీ సీఎం హెూంశాఖను ప్రశంసించారు. నేరాల నియంత్రణలో మొబైల్ ఫోన్ వినియోగించాలంటూ హెూంమంత్రి ప్రజల భాగస్వామ్యం కోరడాన్ని ఆయన అభినందించారు. డ్రగ్స్, గంజాయి,సైబర్ నేరాల పట్ల గతంలో లేని విధంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు హెూం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

**పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి పనులపై చొరవ చూపాలని హెూంమంత్రి వినతి**

హెూం మంత్రి సొంత నియోజకవర్గం పాయకరావుపేట అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి హెూంమంత్రి వంగలపూడి అనిత తీసుకెళ్లారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో లింగాపురం నుంచి కొడవటిపూడి కట్ట వరకు సుమారు కి.మీ మేర నిర్మించనున్న ఆర్ అండ్ బీ రోడ్డుకు అటవీ శాఖ అనుమతులు ఇప్పించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. పాయకరావుపేటలోని వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తికి చొరవ చూపాలని డిప్యూటీ సీఎంకు వినతి పత్రం సమర్పించారు. తన నియోజకవర్గంలోని పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం సహా ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రాధాన్యతను పవన్ కళ్యాణ్ కు వివరించి వాటి సత్వర పూర్తికి సహకరించాలని హెూం మంత్రి విజ్ఞప్తి చేశారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారుని అభినందించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం , అక్టోబర్ 29, ప్రభాతవార్త



చెన్నైలో జరిగిన ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ అండర్ 17 కేటగిరిలో ద్వితీయస్థాయి స్థానంతో పాటు అల్ ఇండియా ర్యాంకింగ్‌లో మెదటిస్థానం పొందిన మహారాణి పేటకు చెందిన ప్రగడ బాల ప్రణాయ్‌ను విశాఖ జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు దక్షిణ నియోజక వర్గంఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెం కార్యాలయంలో అభినందించారు ఈసందర్భంగా మరిన్ని విజయాలు సాదించాలని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషనం సహకారం వుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఎసిపి చుక్కా శ్రీనివాస్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ని కలిసిన కేజీహెచ్ నూతన నర్సుల కార్యవర్గం

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నర్సుల అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన గంగాభవాని ప్యానెల్ నూతన కార్యవర్గం మంగళవారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీహెచ్ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు త్వరలో చేపడతారని, త్వరలో 3ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మద్దిరాల ఇందిర, కార్యదర్శి వరలక్ష్మీ, కోశాధికారి బుద్ధరాజు వంశీ, పాలకవర్గ సభ్యులు మెహర్ శాంతి, వియ్యపు వినీల, దాసరి లిల్లీ గౌడ్, గంగా గౌరి, పద్మజ పాల్గొన్నారు.

## సదరన్ ఎడ్యుకేషన్ ఇన్సిస్ట్యూషన్స్ ఆద్వర్యంలో దీపావళి వేడుకలు

### సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



దేశమంతా జరుపుకునే పండుగలలో దీపావళి ఎంతో ప్రత్యేకమైనదని చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి జరుపుకుంటారని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సంప్రదాయ అలంకరణ వంటకాలతో యువతీ యువకులు ఆనందోత్సాహాల తో వేడుకల్లో పాల్గొన్నారు. వళి అంటే వరుస దీపావళి అంటే దీపాల వరుస చీకట్లను పారద్రోలే వెలుగు ఉత్సవం లాంటి వెలుగు ఉత్సహన్ని కాలుష్యరహితంగా ప్రకృతికి హాని కలుగ కుండా పర్యావరణ హిత దీపావళి ప్రజలందరూ జరుపుకోవాలని సదరన్ ఎడ్యుకేషన్ ఇన్సిస్ట్యూషన్స్ పిలుపునిచ్చారు ఈసందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన దీపాల అలంకరణలు సాం ప్రదాయాన్ని ప్రతిబింబించే వంటలు అందరినీ ఆశ్చర్యపరి చాయి. సదరన్ సిఎండి సతీష్ పొన్నం మాట్లాడుతూ ( ప్రకృతికి విఘాతం కలిగించని ధ్వని పర్యావరణ కాలుష్యం లేని దీపావళి పండుగ జరుపుకోవడం స్ఫూర్తిదాయకం అన్నారు. కళాశాల విద్యార్దిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో ఆహుతులను అలరించారు.సదరన్ ఎడ్యుకేషన్ ఇన్సిస్ట్యూషన్స్ విద్యార్థులు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## సింహాద్రినాథుని దర్శించుకున్న రాష్ట్ర ఎక్సైజ్ మరియు మైనింగ్ మంత్రి కోల్లు రవీంద్ర

సింహాచలం అక్టోబర్ 29 ప్రబాతవార్త



శ్రీవరాహాలక్ష్మినృసింహా స్వామివారి ఆలయంకు రాష్ట్ర ఎక్సైజ్ మరియు మైనింగ్ మరియు అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు కోల్లు రవీంద్ర ఎమ్మెల్యే గణబాబు ,పంచకర్ల రమేష్‌బాబు ,ఎంఎల్‌సి దువ్వారపు రామారావు శ్రీవరాహాలక్ష్మినరసింహా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎన్ ఆనంద్‌కుమార్ ప్రోటోకాల్ ఏఈఓ వి.రాంబాబు ,ఆలయ ప్రధాన అర్చకులు రమణాచార్యులు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామివారి కప్పస్థంబం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం నాదస్వర వేదమంత్రాలతో బేడా మండపము ప్రదక్షిణ కావించి స్వామివారి అంతరాలయ దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇచ్చి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి చిత్రపటం ,స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 98వార్డు ,జిల్లా టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఓమ్ని ఛానల్ పండుగ వ్యూహాన్ని ఆవిష్కరించిన ప్రీతి

విశాఖపట్నం అక్టోబర్ 29, ప్రభాతవార్త

అసమానమైన పెర్ఫార్మెన్స్ బ్రాండ్ గ్యారెంటీలతో తన ఓమి ్న అత్యంత శక్తివంతమైన మిక్సర్ గ్రైండర్‌గా గుర్తింపు పొందిన ప్రీతి జోడియాక్‌కు వెరు ్సనీ ఇండియాకు చెందిన ఒక ప్రముఖ మిక్సర్ గ్రైండర్ బ్రాండ్ ప్రీతి కిచెన్అప్లయెన్సెస్ ప్రీతి కి నేను గ్యారెంటీ అనే భరోసాతో ఒక అదు ్భతమైన నూతన టీవీ వాణిజ్య ప్రకటనను విడుదల చేసింది తన వినియోగదారులతో మరింత దృఢమైన సంబంధాన్ని ఏర్పరచుకునేందుకు ఈ ప్రకటనద్వారా ప్రీతి జోడియాక్ వంటగదిలోనిరోజువారి చర్యలను ఎంతో సులభంగానూ ఆహ్లాదకరంగా నూ మారుస్తుంది అని చెబుతుంది. ప్రీతి క్యాంపెయిన్ ద్వారా తమదైన శైలిలో వంట ఎనిని మెరుగుపరిచే విధంగా మిక్సర్ గ్రైండర్ కేటగిరిలో ఒక ఉత్సు కతను సృష్టించింది మల్టిపుల్ టచ్ పాయింట్లలో తమ బ్రాండ్ ఉత్పత్తులను లభించేలా చేయడమే తమ ధ్యేయంగా చేసుకుంది. మా వినియోగదారులు పెరుగుతున్న అవసరాలను వినూత్నమైన శక్తివంతమైన మన్నికౌన పరిష్కారాలతో తీర్చుతున్నందుకు గర్విస్తున్నాము అంతరాయం లేని అర్థవంతమైన ఎంగేజ్‌మెంట్ ను వినియోగదారునికి అందించేందుకు మేము ప్రతి టచ్ పాయింట్‌లో ఉన్నాము. కోమ్ని-ఛానల్ పండుగ క్యాంపెయన్ ప్రతీ కి నేను గ్యారెంటీ , పండుగ సీజన్ వేడుకల్లో భాగంగా ప్రతీ వినియోగదారులకు పలు ఆఫర్‌లను పరిచయం చేస్తోంది. గ్యాస్ స్టవ్ మోడళ్లను కొనుగోలు చేయడం ద్వారా 1,099విలువైన మిల్టన్ ఎసెన్జా గిఫ్ట్ సెట్‌ను కూడా పొందవచ్చు బ్లేజ్2బర్నర్ స్ట్రీక్ 2 బర్నర్ ప్లస్ గ్రీమ్ 2వంటివి లక్స్ ప్రో 2 బర్నర్ కొనుగోలు చేయడం వల్ల మిల్టన్ ఎసెన్జా గిఫ్ట్ సెట్ ను పొందవచ్చు.

## అమేజాన్ ఫ్రెష్ సూపర్ వేల్యూ డేస్‌తో భారీ ఆదాలు


విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

దీపాల పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో అమేజాన్ ఫ్రెష్ 1 నుంచి 7నవంబర్ వరకు ఫశ్రీస్టివ్ సూపర్ వేల్యూ డేస్‌ని అందించనుంది. ఈసందర్భంగాపలు ఉత్పత్తులపై భారీ ఆదాలు గొప ్ప డీల్స్ అందిస్తోంది పెద్ద విందు అందిస్తున్నా లేదా సంప్రదాయబద్ధమైన మిఠాయిలు తయారు చేస్తున్నా తాజా పండ్లు కూరగాయలు, స్నాక్స్ పానియాలు మిఠాయిలు నిత్యావసరాలు సహా విస్తృ ్త శ్రేణి ఉత్పత్తులపై 45శాతం వరకు తగ్గింపును అమేజాన్ డాట్ ఇన్ అందిస్తోంది. ఈ దీపావళి కి మీరు ప్రాధాన్యత నిచ్చిన సమయానికి సౌకర్యవంతమైన ఇంట ముంగిట డెలివరీలతో ఆశ్వీర్వాద్ బికాజీ, పార్లే దావత్, టాటా సంపన్, డెట్టాల్ వంటి నమ్మకమైన బ్రాండ్స్ కొంస అమేజాన్ ఫ్రెష్ పైషాపింగ్ చేసుకొచవ్చని ఆ సంస్థ ప్రతినిది చెప్పారు. ఇప్పటికే కస్టమర్లుగా ఉన్నవారు కొత్త కస్టమర్ల కూడా అమేజాన్ ఫ్రెష్ ఫిస్టెవ్ సూపర్ వేల్యూడేస్‌తో అతులమైన ఆదాల ప్రయోజనాలను అత్యధికంగా పొందవచ్చు ఇప్పటికే ప్రైమ్ కస్టమర్లగా ఉన్నవారు 45శాతం తగ్గింపును ఫ్లాట్ రూ.300క్ష్ బాక్ ను ఉచిత డెలివరీలు పండుల కూరగాయలపై అదనంగా రూ.50కా ్యష్ బాక్‌తో 1నుంచి 3నవంబర్ వరకు పొందవచ్చు అన్నారు.

## బ్యాడ్మింటన్ అకాడమీ స్ధలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చెయ్యాలి

### జూనియర్ కళాశాలకు మూడు ఎకరాలు స్ధలాన్ని కేటాయించాలి -నిరసనలు చేపట్టిన అఖిలపక్ష పార్టీలు

ఆరిలోవ, అక్టోబర్ 29, ప్రభాతవార్త




తోటగరువు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలను ఆనుకొని ఉన్న ఖాళీ స్ధలాన్ని జూనియర్ కళాశాలకు కేటాయించాలని, ప్రముఖ క్రీడాకారిణి పి.వి. సింధుకు ప్రభుత్వం కేటాయించిన బ్యాడ్మింటన్ అకాడమీ స్ధలాన్ని రద్దు చేసి జూనియర్ కళాశాలకు కేటాయించాలని అఖిలపక్ష పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ మేరకు మంగళవారం తోటగరువు ఎర్నిదుర్గామాంబ కళ్యాణ వేదిక ఎదురుగా ఉన్న ఖాళీ స్ధలంలో తెలుగు దేశం పార్టీ ఆర్గనేజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రెండు లక్షల జనాభా కలిగి ఉన్న ఆరిలోవ ప్రాంతంలో జూనియర్ కళాశాలకు స్ధలం కేటాయించాలని, తోటగరువు ప్రభుత్వ పాఠశాలలో 2వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిందరూ పేద కుటుంబం వారన్నారు. పాఠశాలకు ఆనుకొని ఉన్న మూడు ఎకరాల ఖాళీ స్ధలంలో కళాశాల నిర్మించాలన్నారు. ఈ మూడు ఎకరాల భూమిని ప్రముఖ క్రీడాకారిణి పి.వి సింధుకు ప్రభుత్వం ఇచ్చినట్లు అలస్యంగా తెలిసిందని, ఈ విషయంపై రాష్ట్ర విద్య, ఐటిశాఖమంత్రివర్యులు నారా లోకేష్‌కు, జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యశాఖ అధికారికి, స్ధానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబుకు తెలియజేయడం జరిగిందన్నారు. జూనియర్ కళాశాలకు స్ధలం కేటాయించిన యోడల నిరసనలు మరింత ఉద్ధిక్తం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి పోలరావు, ఎస్.కె. కాలేషా తో పాటు అఖిలపక్షల పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో తెదేపా సభ్యుత్వ నమోదు కార్యక్రమం

### ముఖ్యఅతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, అక్టోబర్ 29, ప్రభాతవార్త



స్ధానిక 11వ వార్డు బాలాజీనగర్ లో మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యుత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతులు మీదుగా సభ్యుత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. సభ్యుత్వ నమోదు కార్యక్రమంలో తూర్పులో విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జు రాగతి అచ్యుతరావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, పేవర్ నాయుడు, మూది అప్పారావు, లింగం సత్యనారాయణ, రంగాల మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత సాధించడమే ప్రభుత్వలక్ష్యం



బొబ్బిలి:అక్టోబర్29ప్రభాతవార్త:

మహిళా సాధికారత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగారావు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ అఫీసు ఎదురుగా పట్టణ పేదరిక నిర్మాలనా సంస్థ ఆద్వర్యంలో మహిలలచే మహిళా బజారు ఏర్పాటు చేసారు, ఈబజారును స్థానిక ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. వారు పెట్టిన స్టాల్స్‌లో అన్ని వస్తువులు పరిశీలించారు. అనంతరం మాటా ్లడుతూ మహిళా సాధికారత సాధించాలంటే మహిళలు మెప్మాందించే రుణ సదుపాయంతో ఈలాంటి మార్కెట్లు పెట్టడం జరిగిందని అన్నారు.జాతీయ పట్టణ ఉపాధి పధకంద్వారా ప్రతీ మెప్మాసంఘాలు అభివృద్ధి దిశలో పయనించి ఇంటికి పట్టాణాకి రాస్ట్రానికి మంచి పేరు తేవాలని ఉద్దేశంతో ఈకార్యక్రమాలు రెంటు రోజులు పాటు నిర్వహిస్థారని అన్నారు. అనంతరం వారి వీధిలో ప్రదర్శిరని అన్నారు. మహిళలో భర్త తెచ్చే ఆధాయంకాకుండా సొంత కృషితో సంపాందించన నాడు ఆకుటుంబం బాగుపడతుందని అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, మున్సిపల్ కమీషనర్ రామలక్ష్మి ,టిపి ఎం జగన్‌మోహనరావు,వేనుగోపాల్: హించలం అరుణ కుమారి పాల్గొన్నారు.

## పట్టణ సుందరీకరణ పరిశీలించన ఎమ్మెల్యే

బొబ్బిలి:అక్టోబర్29ప్రభాతవార్త



బొబ్బిలి పట్టణ సుందరీకరణ కోసం ఎమ్మెల్యే బేబినాయన మున్సిపల్ అధికార్లు, విద్యుత్‌శాఖ అధికార్లు మంగళవారం స్థానిక తాడ్రపాపారాయిడు విగ్రహం వద్ద్వఇద్యుథ్ ట్రాన్సి పార్మర్ లోఓల్టేజితో సమస్యవస్తుందని విద్యుత్‌శాఖ సరిచేయాలని ఆదేశించారు. అక్కడ ఉన్న చెత్తా చెదారం లేకుండా సుబ్రం చేయాలని మున్సిపల్ శాఖకు ఆదేశించారు.ఈప్రాంతిన్న అన్నివిధాలుగా సుందరీకరణ చేయాలని అన్నారు. ప్రభుత్వ గ్రందాలయం నిర్మాణ పరిశీలించారు.సౌకార్యలు కూడాకల్పించాని అధికార్లు తెయజేసారు.

## దుకాణదారులు నిబంధనలు పాటించాలి : సిఐ



చీపురుపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

బాణ సంచాలు అమ్మకాలు జరిపి దుకాణదారులు ప్రతి ఒక్కరూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావు అన్నారు. మంగళవారం నాడు చీపురుపల్లి గరివిడి పట్టణాల మధ్య బాణసంచా సామాగ్రి అమ్మకాలు జరుపుట కోసం ఏర్పాటు చేసిన దుకణాలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావుతో పాటు ఎస్.ఐ ఎల్.దామోదర్‌రావు సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణదారులందరితోను సిఐ మాట్లాడుతూ దుకాణాలకు పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా బాణ సంచాను అక్రమ నిలువలు జరిపిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## రసాబాసగా సర్వసభ్య సమావేశం

బలిజిపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర పాల్గొన్నారు. అనంతరం వివిధ శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా వ్యవసాయశాఖతో మాట్లాడుతూ నేరుగా రైతుసేవా కేంద్రానికి కొన్ని కొనుగలు చేస్తుందని నేరుగా బ్యాంకు అకౌంట్‌లోనే జమం చేస్తారని వివరించారు. విద్యాశాఖ మన జిల్లా ప్రధమ స్థానంలో ఉండేటట్లు మా వంతు కృషి చేస్తామని ఎంఇఒ సింహాచలం మాటాల్డఆరు. అలాగే ఎన్,ఆర్.జి.ఎస్. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన బిల్లులు వచ్చాయని ఉపాధి హామీ ఎపిఒ కేశ్వరరావు తెలిపారు. జడ్పీటీసీ రవికుమార్ ఉపాధి హామీ మంజూరైన పనులను నేరుగా సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగేందుకు ఎటువంటి సూచనలు ఉన్నాయి సర్పంచ్‌లకు సమావేశంలో తెలియజేయాలని కోరగా వెండర్ కోడ్ ఉండటం వలన ఎవరు ముందుగా చేస్తే ఎవరు వేస్తే వారి అకౌంట్‌లోకి జమ అవుతాయని తెలియజేశారు. ఈ కోడ్ రద్దు చేయాలని సర్పంచ్ అడుగుగా బయట నుంచి వచ్చిన తెలుగుదేశం కార్యకర్త ఇది ఎవరైనా చేయవచ్చనని అడుగుగా జడ్పీటీసీ దీనిని ఖండిస్తూ ఇది సర్వసభ్య సమావేశం కానీ పార్టీ సమావేశం కాదని చెప్పి సభ మధ్యలో జడ్పీటీసీ కొంతమంది సర్పంచ్‌లను బయటకి వచ్చి వెళ్ళిపోయారు. మళ్ళీ ఎంపిపి గుడివాడ నాగమణి కూడా సభ మధ్యలో నుంచి వెళ్ళి పోయారు. ఎమ్మెల్యే చంద్ర మాట్లాడుతూ సభ సజావుగా జరగాలంటే ఉండండి లేదంటే వెళ్ళకండని అనగా తరువాత ఎమ్మెల్యే సభను కొనసాగించి గ్రామ అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ విజయలక్ష్మి, ఇన్‌చార్జి తహశీల్దార్ రత్నకుమారి, వివిధ శాఖల పని చేస్తున్న అధికారులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


## రీ సర్వేలో జరిగిన తప్పులను సరి చేస్తాం

మక్కువ, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



మార్కొండ పుట్టి పంచాయతీ పెదఘూశీల గ్రామంలో రీ సర్వేలో జరిగిన తప్పులను పరిష్కరించే విధంగా గ్రామసభ రెవెన్యూ సిబ్బంది నిర్వహించారు. రీ సర్వేలో మండలంలో మొదటగా చేసిన గ్రామాలలో పెదఘూశీల రెవెన్యూ గ్రామం కూడా ఉంది ఈ రెవెన్యూ గ్రామంలో రీ సర్వే మొదలైన వెంటనే సర్వే చేయడం వల్ల పొరపాటుగా తప్పుగా నమోదైన వాటిని పరిష్కరించడానికి గ్రామ సభ ఉద్దేశ్యమని సిబ్బంది తెలిపారు. తప్పులను గ్రీవెన్స్‌గా స్వీకరిస్తూ వాటిని పరిష్కారం చేస్తామని మండల సర్వేయర్ లింగమూర్తి తెలిపారు. గ్రామస్తులు నుంచి గ్రామ సర్వే అసిస్టెంట్ పువ్వల మనిషా, గ్రామ రెవెన్యూ అధికారి ఆర్.తిరుపతిరావుతో సహా మరికొంతమంఇ గ్రామ సర్వే అసిస్టెంట్లు గణేష్, సురేష్, నాగరాజు, అరుణ్ రైతల వద్ద నుంచి ఫిర్యాదు స్వీకరించారు.

## పోలీసులకు మెగా మెడికల్ క్యాంపు



పార్వతీపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

రక్తదానం విషయంలో అపోహాలు వద్దు.. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదాతలు అవుతారని ఎస్పీ మాధవరెడ్డి, ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ప్రారంభించిన మెడికల్ క్యాంపును మంగవారం కూడా కొనసాగించారు. సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శాసనసభ్యులు బోనెల విజయ్‌చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని వైద్యప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్పీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ అనునిత్యం శాంతి భద్రతల పరిరక్షణకు అంతర్గత భద్రతు, ప్రజాసేవకు అంకితమైన పోలీసుశాఖ శక్తి వంచన లేకుండా పని చేస్తూ, తమ ఆరోగ్యాలపైఔ ప్రత్యేక దృష్టి వహించకపోవడం వల్ల అనారోగ్యం పాలువుతున్నారన్నారు. అంతేకాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ విధి నిర్వహణలో ప్రాణాలను సైతం కోలో ్ర తున్నారన్నారు. మావోయిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు వృదా కారాదని, వారి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. వైద్య సిబ్బంది సహకారంతో యువత, పోలీస్ సిబ్బంది సుమారు 167 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి 125 యూనిట్స్‌ని సేకరించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ ఓ దిలీప్ కిరణ్, పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, ఏఆర్ డిఎస్పీ ఎస్.వి అప్పారావు, పార్వతీపురం టౌన్ సిఐ నారాయణరావు, ఎస్.ఐ గోవింద్, ఏఆర్ ఆర్‌ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నందమ్మ నిమజ్జనం

రామభద్రపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



రామభద్రపురం మండల పరిఇలో కొత్తరేగ గ్రామంలో నందమ్మ నిమజ్జనం జరిపారు. ప్రతి సంవత్సరం ఆశ్వీజమాసం గౌరి పౌర్ణమి రోజు నందమ్మ ఘనంగా తీసుకొచ్చి తొమ్మిదిరోజుల పాటు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు తప్పెడు గుళ్ళు, కోలాటం మందుగుండు సామాగ్రి అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార క్రమంలో మామిడి డాలిఆ, మామిడిప ఒల్య, మామిడి చంద్ర్య బొద్దాన అప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లారీ చక్రం విరిగి రోడ్డుకు అడ్డంగా లారీ



లక్కవరపుకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

మండలంలోని జమ్మాదేవిపేట పంచాయతీ పరిధి విశాఖ అరుకు ప్రధాన రహదారిపై గల గోల్డ్‌స్టార్ జంక్షన్ వద్ద స్టీ ఎక్స్ఛేంజ్ ఇండియా కంపెనీకి లోడ్‌తో వెళుతున్న లారీ చక్రం జంక్షన్ వద్ద గల పెద్ద గోతులలో దిగిపోయి కట్టర్లు విరిగిపోవడంతో మధ్యాహ్నం 12.20 ప్రాంతంలో లారీ రోడ్డుకి అడ్డుగా నిలిచిపోయింది. ఈంతో మద్యాహ ఒనం రెండు గంటల వరకు ట్రాఫిక్ జామ్ అయిపో వాహనారులు నానా ఇబ్బందులు పడ్డారు. ఎల్.కోట ఎస్.ఐ నవీన్ పడార్ ఎ.ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర సిబ్బందదితో వచ్చి ట్రాఫిక్ జామ్ క్లియర్ చేసేందుకు కృషి చేస్తారు. మొత్తం గ్రాఫిక్ క్లియర్ అయ్యే సరికి రెండు గంటల సమయం పట్టింది. దీంతో ప్రయాణీకులు వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు. ఇక్కడ జంక్షన్‌లో ఉన్న ఆర్‌వో రోడ్డు పొడై పెద్ద పెద్ద గోతులు ఏర్పడినప్పటికీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదని అనే వాహనాలు నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణం చేస్తుంటాయని రోడ్డు గోతులు మాయం కావడంతో ధూళి దుమ్ము వ్యాపించడంతో చుట్టూ పక్కల వారు ఇబ్బంది పడుతున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ రోడ్డును మరమ్మతుకు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## పంటలకు పోటాష్ ఎరువులు తప్పక వినియోగించాలి

పాచిపెంట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



రైతులు అన్ని పంటలలో పోటాష్ ఎరువులు తప్పనిసరిగా వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతుకు సూచించారు. నత్రజని ఇచ్చే యూరియా బాస్వరానిన ఇచ్చే డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులు వాడటం వల్ల పోటాష్ ఎరువులు వినియోగించడం లేదని అన్నారు. పంటలలో చీడ పీడలు తట్టుకోవాడానికి మాత్రమే కాకుండా నాణ్యతకు సంబందించిన గుణాలను పంటల దిగుబడి ఎరువును పెంచడమే కాకుండా ఇతర మూలకాలు పంటకు అందేటట్లు చేస్తుంది. కాబట్టి రైతులు ఏ పంటకైనా సరే దుక్కిలో ఒకసారి పొట్ట లేదా పూత దశలో ఒకసారి తప్పనిసరిగా పోటాస్ ఎరువులు వేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలో మంగళవారం ఆజురు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింవి. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భూమిలో కొన్ని ఎరువులు ఎక్కువగా వినియోగించడం వలన సమతుల్యత దెబ్బతినే పంటలను కావాల్సిన కొన్ని పోషకాలు మాత్రమే అందుతాయి బాస్వరం ఎరువు ఎక్కువ అయినప్పుడే జింకు లోపం కనిపించడానిఇక ఆధారంగా ఎరువులు వేసుకోవాలి. గిరిజన రైతులు చిరుదాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని చిరు ధాన్యాలకు మద్దతు ధర ప్రకటించిందని తెలిపారున. సర్పంచ్ సుందరరావు గ్రా వ్యవసాయ సహాయకులు నాగమణి పశుసంవర్ధశాఖ అసిస్టెంట్ శంకరరావు ప్రకృతి సేద్య ఎల్‌టు విజయ్ పాల్గొన్నారు.

## చంద్ర మౌళిని పరామర్శించిన ఆర్టీసీ రాష్ట్ర నాయకులు



గరివిడి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విజయనగరం ఆర్కేటసీ ఎస్.ఎంయు డిపో కార్యదర్శి కుప్పిలి చంద్రమౌళిక యూనియన్ రాష్ట్ర నాయకులు వై.శ్రీనివాస్, ప్రదీప్‌కుమార్ సూర్యం, రాములు, శేఖర్‌లు మంగళశారం గరివిడిలో గల చంద్రమౌళి ఇంట్లో పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరగడం పట్ల వారు దిగులు చెందారు. ఈ సందర్భంగా ఆరోగ్యపరమైన సూచనలు చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలోనే టీచర్‌కు గుండెపోటుతో మృతి

సాలూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మ బంగారమ్మ (55) హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలం ఖరాసవలస పంచాయతీ దత్తివలస గ్రామంలో అంగన్వాడీ వర్కర్ మంగళశారం ఉదయం అంగన్వాడీ కేంద్రంలో ఉండగా గుండెపోటు వచ్చి వెంటనే అక్కడికక్కడే మృతి చెందారు. తమకు ఇద్దరు కుమారుడు, కుమార్తె కలరు. అంగన్వాడీ బంగారమ్మ మరణ వార్తతో దత్తివలస గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఐసిడిఎస్ అధికారులు సాలూరు అర్బన్ అండ్ రూరల్ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలని గిరిజనులు వినతి



శృంగవరపుకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

ఎస్.కోట శివారు పుణ్యగిరి శివాలయం నుంచి రేగపుణ్యగిరి వరకు రోడ్డు నిర్మాణం పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేగపుణ్యగిరి గిరిజనులు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు వబ్బిన సన్యాసినాయుడు, టిడిపి నాయకుడు సాయిరాం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్.కోలోని ఎమ్మెల్యే నివాసంలో ఆమెకు వినతి పత్రం అందజేశారు. అలాగే తమకు పోడు పట్టాలు ఇప్పించాలని హౌసింగ్ స్కీం మంజూరు చేయాలని ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు పక్కదారి పట్టించి నేతలకు అన్యాయం చేయోద్దు

గుర్ల, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



గుర్ల పంచాయతీ నిధులు పక్కదారి పట్టించి స్థానిక నేతలకు అన్యాయం చేయవద్దని మండలంలో గల వైసిపి ప్రజాప్రతినిధులు కోరారు. ఈ మేరకు మండల అధికారులకు మండలంలో గల పలువురు ఎంపిటిసిలు సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు కలిసి మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ అప్పలనాయుడుతదితరులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు చట్టం ప్రకారం ప్రభుత్వ జివోలను లోబడి అన్ని గ్రామ పంచాయతీలకు మంజూరు కాబడిన మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా ప్రతిపాదించబడిన ప్రతి పనులు కార్యరూపం దాల్చుటకు సభలు తీర్మానాలను అనుసరించి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. తీర్మానం సిఫార్స్ లేకుండా ఇతరులతో పనులు చేపట్టి గ్రామ పంచాయతీల నిధులు పక్కదారి పట్టించోద్దన్నారు. ఈ సందర్భంగా సమస్యలపై వైసిపి నేతుల అతా మండల పరిపాలన అధికారి వరప్రసా , మండల పంచాయతీ విస్తరణ అధికారి అన్నపూర్ణదేవికి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దవోలు గ్రామంలో చురుకుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

గరుగుబిల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



మంలంలోని ఉద్దవోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ఆక్కేన మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తోయక జగేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేసి ఎక్కువ మంఇని పార్టీ సభ్యులుగా నమోదు చేయించి రాష్ట్రంలోనే మన నియోజకవర్గం ముందంజలో ఉండేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఎప్పుడూ అండగా ఉంటుందనడానికి పార్టీ సభ్యత్వం పొందిన వారికి ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించడమే నిదర్శమని పార్టీ కార్యకర్తలను ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించిన పార్టీ దేశంలోనే ఒక్క తెలుగుదేశంపార్టీయేనని ఇంకా ఏ పార్టీ కూడా ఇలాంటి అవకాశం కల్పించలేదని కాబట్టి పార్టీ సభ్యత్వం పొంది ఉంటే కలిగే ఉపయోగాలపై గ్రామాల్లో ప్రజలకు తెలియజేసి పెద్ద సంఖ్యలో పార్టీ సభత్వం నమోదు చేయడానికి కృషి చేయండని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గులిపల్లి సుదర్శనరావు, దత్తి లక్ష్మణరావు, వాలిలపల్లి దివాకర్, మరడాన తవిటినాయుడు, మర్రాపు పురుషోత్తంనాయుడు, అంబటి రాంబాబు, కోట సమేష్, డొంకాడ రామకృష్ణ, సంగిరెడ్డి మధుసూదనర్రావు, పొట్నూరు వెంకట్నాఆయుడు, బొంగు సురేష్, దీపకోటి వెంకటనాయుడు, సింహచలం, అక్కేన శంకరరావు, జగదీష్, లంక గోపాలం, పట్టా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## పోక్సో కేసులో ఉపాధ్యాయుడు అరెస్టు

### కొండవెలగాడ పాఠశాలలో ఘటన

నెల్లిమర్ల, అక్టోబరు 29 ప్రభాతవార్త :

నెల్లిమర్ల మండలం కొండవెలగాడ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయుడు ఎం.వెంకటరావుపై నెల్లిమర్ల పోలీసులు పోక్సో కేసు నమోదుచేసి ఆయనను మంగళవారం అరెస్టు చేశారు. ఆ పాఠశాలలోని ఆరో తరగతి బాలిక పట్ల ఆయన అసభ్యకర ంగా ప్రవర్తిస్తున్నటు సదరు బాలిక తల్లి నెల్లిమర్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోనికి దిగారు. బాధిత బాలిక గత మూడు రోజుల నుంచి ఇంటిలో మౌనంగా ఉండడంతో తల్లిదండ్రులు ఆరా తీశారు. ఉపాధ్యాయుడు తన పట్ల అసబ్యకరంగా ప్రవరిస్తున్నారని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు మంగళవారం ఉదయం పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయుడ్ని నిలదీశారు. అలాగే నెల్లిమర్ల పోలీస్‌లకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ బి.గణేష్ తన సిబ్బందిని వెంటబెట్టుకుని పాఠశాలకు చేరుకుని వాస్తవ విషయాలపై ఆరా తీశారు. నిందిత ఉపాధ్యాయుడు వెంకటరావును అదుపులోనికి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఆయనపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి.గణేష్ వివరించారు. సదరు ఉపాధ్యాయుడు ఎప్పటికప్పుడు మద్యం సేవించి పాఠశాల విధులకు హాజరవుతారని, పిల్లలను ఉద్దేశ పూర్వకంగా క్రమశిక్షణ పేరుతో గట్టిగా కొడుతుంటారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.

## సర్వసభ్య సమావేశమా..! పార్టీ సమావేశమా...!! ఎంపిపి

బలిజిపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర హాజరయ్యారు. ఉపాధి హామీ సమస్యపై చర్చ జరుగుతుండగా జడ్పీటీసీ రవికుమార్ మాట్లాడుతూ బిల్లు చెల్లించే విషయంలో తప్పనిసరిగా సర్పంచ్ అకౌంట్‌లో జమ చేయాలని అడుగుగా బయట నుంచి వచ్చి కొంతమంది టీడీపీ కార్యకర్తలు సభా ప్రాంగణంలో వారు మాట్లాడాల్సిన పనేంటని అడుగుగా ఆ విషయం కనీసం ఎమ్మెల్యే గాని, అధికారులు గాని మాట్లాడకుండా ఉండటంతో ఎంపిపి, జడ్పీటీసీ మండిపడ్డారు. దీంతో వారు బయట విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇలా బయట టీడీపీ కార్యకర్తలు వచ్చి మాట్లాడటం తప్పుకదా అని వారన్నారు. ఈ సమావేశంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడుగా తౌడు



నెల్లిమర్ల, అక్టోబరు 29 ప్రభాతవార్త :

గ్రామ పంచాయితీ కార్యదర్శుల సంఘం నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడుగా లెంక తౌడు (కొండగుంపాం) ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శిగా కాసిన బంగార్రాజు (సీతారామునిపేట) ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇఓపిఆర్‌డి జి,శంకర్ జగన్నాధం ఆద్వర్యంలో ఈ కార్యవర్గ ఎన్నిక జరిగింది. సంఘం ఉపాధ్యక్షురాలిగా పి.శ్రీదేవి, కోశాధికారిగా ఆర్.సురేష్, సంయుక్త కార్యదర్శిగా ఎ.సంతోష్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా ఎన్.మోహనరావు, ఎం,సత్యం, ఎం.వెంకటరావు,డి.శ్రీనివాసరావు తదితరులు ఎన్నికయ్యారు

## పోలమాంబకు నేడు కుంకుమ పూజ



మక్కువ, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

శంబర గ్రామంలో వెంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో నేడు సాయంత్రం ఆరు గంటలకు శ్రీ దనలక్ష్మి కుంకుమపూజ ప్రముఖ రుత్విక్‌లచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. కాబట్టి భక్తులు యావన్మంది ఈ కార క్రమంలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాల్సిందిగా ఆలయ కార్యనిర్వాహక అధికారి వివిఎస్ నారాయణరావు కోరారు. అమ్మవారికి నిర్వహించే పూజ కార క్రమం అంతా పూర్తిగా ఉచితమని ఆన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు శివరాం విద్యార్థులు ఎంపిక




గరివిడి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

మంలంలోని శివరాం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆటల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారు. రోప్ స్కిప్పింగ్ పోటీల్లో ఆర .సృజన, మహంతి రమణ, ఎం.మహలక్ష్మి, గుణశేఖర్, జ.ప్రకాష్, ఎం.చంద్రశేఖర్, వాలీబాల్ పోటీకలు జానకి, త్రోబాల్ విభాగంలో ఎం.హరిక, దిలిప్, క్రికెటలో ఎస్.యమున ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు వ్యాయామ ఉపాధ్యాయిని వి.ఉషారాణి, విద్యా కమటీ చైర్మన్ ఎం.రామునాయుడు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. నవంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఆశయ రమణ సేవలు చిరస్మరణీయం

చీపురుపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చీపురుపల్లి పట్టణానికి చెందిన రెడ్డి రమణ చీపురుపల్లితో పాటు జిల్లాలో పలు ప్రాంతాల్లో చేసిన సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని మండలంలోని మెట్టపల్లి గ్రామానికి చెందిన పలువురు సామాజిక వాదులు అభిప్రాయపడ్డారు. మంగళవారం నాడు మెట్టపల్లిలోని పంచాయతీ యువజన సేవా సంఘం గ్రామ పెద్దలు సంయుక్తంగా రెడ్డిరమణ మృతి పట్ల సంతాప సభ నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెడ్డి రమణ ఆకస్మిక మృతి సమాజ సేవకులకు ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. అతి చిన్న వయస్సులోనే గత 19 ఏళ్లుగా సామాజిక సేవలు అందజేస్తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ అనాథ మృతదేహాలకు సైతం అంత్యక్రియలు జరిపన రెడ్డి రమణ నేటి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా రెడ్డి రమణ చిత్రపటం వద్ద విద్యార్థులు గ్రామస్తులు కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు.



## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, అక్టోబర్ 29 ప్రభాతవార్త



గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలంలో శ్రీనివాసాచార్యులపేట, అక్కులపేట గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 60.02 లక్షల రూపాయలతో నిర్మించనున్న పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల స్థాపన జరగాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగ నిర్మూలనకు పరిశ్రమలు పెడితే పెట్టుబడులు వస్తాయని అందుకు ముందుగా విద్యుత్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత టీడీపీ పాలనలో నదులు అనుసంధానం చేసి ప్రతి గ్రామానికి తాగునీటిని అందించేందుకు పనులు పూర్తి చేసే తరుణంలో పనులను సకాలంలో గడచిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేయలేక అభివృద్ధికి దూరం చేసిందని విమర్శించారు. గ్రామాల్లో వచ్చే నెల నుంచి గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, అమర్నాథ్, నూకరాజు, ససపల డిల్లేశ్వరరావు, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, ఎంపీటీసీ సుగుణ, లక్ష్మీనారాయణ, ఎంద అప్పలనాయుడు, పొట్నూరు కొండయ్య, శెట్టి పద్మ, బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, పేడాడ ప్రకాశరావు, ఎంపీడీఓ రోణంకి వెంకటరావు, కార్యదర్శి బగాది నాగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా జరిగిన తీర్మానాలను రద్దు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు తొగరాం గ్రామ సర్పంచ్ వాణి సీతారాం ఫిర్యాదు



ఆమదాలవలస, అక్టోబర్ 29 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం తొగరాం గ్రామంలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, వాటిని రద్దు చేసి గ్రామ పంచాయతీ ప్రథమ పౌరులకు తగు ప్రాధాన్యత కల్పించాలని తొగరాం గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆమదాలవలస మండల ఎంపీటీసీలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆదేరోజు లైన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అధికారులు ఎవరూ హాజరు కానందున మరో రోజు గ్రామసభ నిర్వహించాలని, గ్రామ సర్పంచ్‌గా తాను సంబంధిత అధికారులను కోరానన్నారు. అయినప్పటికీ గ్రామసభతో సంబంధం లేకుండా నేరుగా పనులకు తీర్మానాలుగామోదించారన్నారు. ఇటువంటి చర్యలు గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అన్నారు. ఇటువంటి చర్యలను నివారించాలని, గెలిచిన ప్రజాప్రతినిధులే మండల సమావేశాల్లో లేదా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా వెండర్ కోడ్ ద్వారా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులు మంజూరు చేయడం దారుణమన్నారు. గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఇటువంటి చర్యలను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్, వైస్ ఎంపీపీలు సోమరాజు జగన్నాథం, మానుకొండ ధనలక్ష్మి, కూటికుప్పల నన్నాసీరావు, తాండ్ర లక్ష్మి, దామోదరరావు, చల్లా సింహాచలం, గురుగుబెల్లి ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద, పర్యావరణ పరిరక్షణ రహిత దీపావళి జరుపుకోవడమే లక్ష్యం

### జిల్లా అగ్నిమాపక అధికారి జె.మోహనరావు

శ్రీకాకుళం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ దీపావళి అని ఈ పండుగను ఆనందంగా ఆహ్లాదకరంగా సంతోషంగా జరుపుకోవాలని శ్రీకాకుళం జిల్లా అగ్నిమాపక శాఖ ప్రధాన అధికారి జె.మోహనరావు అన్నారు. మంగళవారం శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పిల్లలు బాణాసంచా కాల్చిన సమయంలో పెద్దలు పక్కనే ఉండాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా 30మండలాల పరిధిలో 94 బాణాసంచా దుకాణాలకు తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందని, అనధికారికంగా మందుగుండు అమ్మే వారిపై పోలీస్ శాఖతో కలిసి దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాటన్ దుస్తులు ధరించి నీటి నిల్వలు సిద్ధంచేసుకుని బాణాసంచా కాల్చాలని మోహనరావు సూచించారు.

## కొత్తమ్మతల్లి సన్నిధిలో అన్నదానం



కోటబొమ్మాళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయంలో మంగళవారం సుమారు 300 మందికి ఆలయ కార్య నిర్వాహాధికారి వాకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దీపావళి అమావాస్య ముందు మంగళవారం కావడంతో కొత్తమ్మతల్లిని వేలసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దర్శించుకునే భక్తులకు ఉచిత ప్రసాదం అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భోజన సమయంలో అమ్మవారిని దర్శించుకునే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కార్తీకమాసంలో పంచరామ క్షేత్రాల దర్శనం

కంచిలి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



పలాస ఆర్టీసీ డిపో నుంచి పంచరామ క్షేత్రాలు శ్రీఅమరేశ్వరస్వామి, అమరావతి, శ్రీసోమేశ్వరస్వామి-భీమవరం, శ్రీక్షీర రామలింగేశ్వరస్వామి-పాలకొల్లు, శ్రీభీమేశ్వరస్వామి-ద్రాక్షారామం మరియు శ్రీకుమార రామ భీమేశ్వరస్వామి-సామర్లకోట క్షేత్రాలకు కార్తీకమాసంలో ప్రతి కార్తీక సోమవారం ముందురోజు ఆదివారం పలాసలో 2.00 గంటలకు బయలుదేరి వెళ్లి పై క్షేత్రాలు అన్ని దర్శనం అయిన తర్వాత మరల మంగళవారం ఉదయం 8 గంటలకు పలాస కాంప్లెక్స్‌లో క్షేమంగా చేర్చబడును. బస్సును పూర్తిగా బుక్ చేసుకున్న వారి ఇంటి వద్దకే బస్సును పంపబడును. ఈ యొక్క పంచరామ బస్సులు నవంబర్ 3, 10, 17, 24 తేదీల్లో నడపబడును. కావున భక్తులు యావన్మంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. బస్సు చార్జీలు మనిషి ఒక్కింటికి పలాస నుంచి సూపర్ లగ్జరీ 2700, అల్ట్రా డీలక్స్ 2650, ఎక్స్‌ప్రెస్ 2250 రూపాయలు. వివరాలకు పలాస డిపో మేనేజర్ 9959225610, అసిస్టెంట్ మేనేజర్ 7382924758 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## బౌద్ధ మార్గ్ లైఫ్లీ హుడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనభోజనాలు



సంతకవిటి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలం గరికిపాడు గ్రామం బౌద్ధ మార్గ్ లైఫ్లీ హుడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనభోజనాలు కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని 500 కుటుంబాలకు కమ్యూనిటీ మిత్రలను నియమించడం జరిగింది. ప్రతి గ్రామ పంచాయతీకి పబ్లిక్ హెల్త్ డెస్క్ జరిగింది. ప్రతి గ్రామ పంచాయతీకి పబ్లిక్ హెల్త్ డెస్క్ 24 గంటలు ప్రజల శ్రేయస్సు గురించి పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు లాబాలన జనార్ధనరావు, వావిలపల్లి అచ్యుతరావు, యడ్ల ధనలక్ష్మి, వావిలపల్లి చక్రపాణి, బౌద్ధ మార్గ్ లైఫ్లీ హుడ్ ఫౌండేషన్ తరపున పీడీ గొర్లె శ్రీనివాసరావు, పీఐఓ రవితేజ, విజయ్‌కుమార్ ప్రోజెక్ట్ కోఆర్డినేటర్, ఎఫ్ఈఓలు కృష్ణారావు, సురేష్, శ్రీనివాసరావు, నారాయణరావు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజియం ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి



సీతంపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం నిర్మాణంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని ఇప్పటి వరకు మ్యూజియం కింద ఖర్చు చేసిన వాటికి శ్వేతపత్రం విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం సీనియర్ నాయకులు బి.అప్పారావు, పి.సాంబయ్య డిమాండ్ చేశారు. వారు మంగళవారం ప్రకటన విడుల చేస్తూ 2017లో పనులు ప్రారంభించిన అధికారులు నేటికి ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. 8 సంవత్సరాల నుంచి మ్యూజియం కింద ఎంత ఖర్చు పెట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొంత మంది అధికారులను కేటాయించి లక్షలు రూపాయలు ఖర్చు పెట్టి ఇతర ప్రాంతాలకు వెళ్లి సేకరించిన వస్తువులు దొంగలు దోచుకుపోతుంటే ఐటీడీఏ యంత్రాంగం ఏమి చేస్తుందన్నారు. పర్యాటక శాఖకు బాధ్యత వహిస్తున్న డిప్యూటీ సీఎం ఈ విషయంపై జోక్యం చేసుకుని విచారణకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. గిరిజన రైతాంగ పోరాటంకు పురిటి గడ్డ అయిన సీతంపేటలో ప్రముఖుల విగ్రహాలు, గిరిజన సాంప్రదాయంకు సంబంధించిన వస్తువులతో వెంటనే మ్యూజియం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

కోటబొమ్మాళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలం జాతీయ రహదారిలో గల వాండ్రాడ గ్రామ సమీపంలో సర్వీస్ రోడ్డులో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిమ్మాడ జంక్షన్‌కు చెందిన జాగర్ల మీనాక్షి తీవ్రంగా గాయపడింది. మీనాక్షి నిమ్మాడ జంక్షన్ నుంచి తన ద్విచక్ర వాహనంపై నరసన్నపేట వెళ్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తన ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జు కాగా ఆమె తీవ్రంగా గాయపడింది. గాయపడిన మీనాక్షిని 108 సహాయంతో చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మీనాక్షి నిమ్మాడ జంక్షన్‌లో పూజా సామాగ్రి విక్రయిస్తూ జీవనం సాగిస్తుందని స్థానికులు తెలిపారు.

## వివక్ష లేకుండా అభివృద్ధే అజెండా

వీరఘట్టం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలో తమ అజెండా అభివృద్ధేనని తోటపలి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ అన్నారు. మంగళవారం మండలంలోని చిదిమి రహదారికి భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ రహదారి గతంలో మంజూరైనప్పటికీ గత వైకాపా ప్రభుత్వంలోనే అర్ధాంతరంగా ఆగిపోయిందని ఆయన చెబుతూ నేడు ఈ రహదారికి మోక్షం కలిగేలా కూటమి ప్రభుత్వం ముందుకు సాగిందని ఆయన అన్నారు. ఈ రహదారికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి ఒక కోటి 20లక్షల రూపాయలతో అభివృద్ధి జరుగుతుందని ఆయన చెబుతూ తక్షణమే ఈ రహదారి నిర్మాణం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఆయన అన్నారు. అలాగేమండలంలోని పలు రహదారులు అభివృద్ధి చేయాల్సి ఉందని త్వరలో వాటికి కూడా మహర్దశ పట్టనుందని ఆయన అన్నారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు పారిచర్ల వెంకటరమణ, భౌరోతు నీలకంఠంనాయుడుతో పాటు కూటమి నాయకులు కుమారస్వామి, రౌతు నవీన్‌కుమార్, ముద్ద వెంకటరమణ, తూముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టివానిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



కవిటి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలం బట్టివానిపాలెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పంట పరిశీలించడం జరిగింది. వ్యవసాయ అధికారి బడగల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో దోమ ఉండడం వలన పంట చేలు మొదటిలో పసుపుగా మారి గుండ్రంగా సుడులు సుడులుగా మారిపోతుందని కనుక రైతులు నివారణలో భాగంగా దోమ తీవ్రతను బట్టి పైమిత్రోజైన్+డైనోఫ్యురెన్ 130 గ్రాములు ఎకరానికి మరియు పొడతెగులు నివారణకు హెక్సకోనజోల్ 400 మిల్లీ లీటర్లు ఎకరానికి పురుగు మందులను పిచికారి చేయవల్సిందిగా కోరడం జరిగింది. మరియు రెండవ పంటకు అనుకూలమైన నువ్వులు, రాగులు, విత్తనాలు సబ్సిడీ ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు వివరాలు రాగానే రైతులకు తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు బెందాళం కళ్యాణ్, వెటర్నరీ అసిస్టెంట్ నీలవేణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ కోసం స్థల పరిశీలన

ఇచ్ఛాపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నవంబర్ 1న ఈదుపురం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సభాస్థలాన్ని పరిశీలించారు. గ్రామంలో ఏడుగురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలన చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా ఉచిత గ్యాస్ సిలెండర్‌ను మొదటి విడతగా దీపావళి కానుకగా ఇవ్వనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లబ్ధిదారులతో సమావేశమై గ్రామసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఎమ్మెల్యే బెందాళం అశోక్ 2సార్లు ఈదుపురం గ్రామంలో పర్యటించారు. కలెక్టర్ సచివాలయంలో మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నదీ పరిసరాల్లో చెత్త పోగులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

బాహుదానది పరిసరాల్లో చెత్త పోగులు దర్శనమిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణకు నదిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. మున్సిపాలిటీలో డంపింగ్‌యార్డు ఉన్నప్పటికి కొంత మంది చెత్తను నది వద్దకు తీసుకు వెళ్లి పారబోస్తున్నారు. దీంతో నదీ తీరం కలుషితమవుతుంది. ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. మరోవైను కార్తీక సోమవారాలు సందర్భంగా నదీ స్నానాలకు వెళ్లే భక్తులు పాతాళీశ్వరాలయానికి వెళ్లే భక్తులు చెత్తపోగులను చూసి ఆందోళన చెందుతున్నారు. నది వద్ద పరిశుభ్రత పాటించి చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించి స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

శ్రీకాకుళం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం పూర్వ విద్యార్థి దుంప గణేష్ మరియు గెస్ట్ ఫ్యాకల్టీ వితరణతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.సంతోషి, అధ్యాపకులు, పి.రాజసురేష్, ఎం.సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఒకేషనల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగింది.

## శ్రీనవ దుర్గమ్మ అమ్మవారి ఆలయ ఈఓ శ్యామలరావు చేతివాటం

రాజాం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



రాజాం కాంప్లెక్స్ ఆవరణలో శ్రీనవదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో ఈవోగా పని చేస్తున్న శ్యామలరావు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మంగళవారం అమ్మవారి హుండీ లెక్కింపు విషయాన్ని బయటకు తెలియకుండా వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా లెక్కిస్తుండడంపై అతనిపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీనవదుర్గమ్మ అమ్మవారి హుండీని లెక్కించేటప్పుడు ముందుగా సమాచారం ఇవ్వడం ఆనవాయితీ. ఇవేమీ లేకుండా అతను ఇష్టం వచ్చినట్లుగా చేస్తుండడంపై అతను చేతివాటం ప్రదర్శించడం అర్థమవుతుంది. ఎవరికో తెలిసి వెళ్తే తప్ప మరొకరికి తెలియడం లేదు. ఈ విషయంపై ఈఓను వివరణ కోరగా ఈ దేవాలయంకు ఆదాయం తక్కువగా వస్తుందని అందువలన సమాచారం ఇవ్వలేదని సమాధానం చెప్పి చేతులు దులుపుకున్నారు. ఈ విషయంపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఈఓపై ఎటువంటి చర్యలు చేపడతారో చూడాలి.

# శ్రీకాకుళం వార్త



## వీరుల త్యాగాలు ప్రతి పౌరునికి స్ఫూర్తిదాయకం కావాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల త్యాగాలు దేశంలో ఉండే ప్రతి పౌరుడు ముఖ్యంగా విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావలని వంశధార విద్యాసంస్థల వ్యవస్థాపకులు చింతాడ అనిరుద్రుడు అన్నారు. ఈ నెల 21 నుంచి 31 వరకు జరుగుతున్న అమరవీరుల వారోత్సవాలలో భాగంగా కోటబొమ్మాళిలలో వంశధార విద్యాసంస్థల ప్రాంగణంలో మంగళవారం కోటబొమ్మాళి ఎస్సై వి.సత్యన్నారాయణ అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిరంతరం ప్రజల ప్రాణాల రక్షణ ధ్యేయంగా తమ ప్రాణాలను పోగొట్టుకున్న అమరవీరులను స్మరించుకోవడం దేశంలో గల ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి విశ్వేశ్వరరావు, పిసి సీహెచ్ దుర్గారావు, ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విభిన్న జాతుల చేపల పెంపకంతో రైతులకు ఆదాయం

ఆముదాలవలస, అక్టోబర్ 29 ప్రభాతవార్త




జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్, కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస సంయుక్తంగా నిర్వహించిన వృత్తి విద్య శిక్షణ మంగళవారం ముగింపు కార్యక్రమంలో రైతులకు శిక్షణ పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన పద్ధతులను అవలంభించడం, శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవడం ద్వారా ఆదాయ మార్గాలను పెంచుకోవాలని తెలిపారు. శిక్షణలో భాగంగా చేపలకు తరచూ వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ప్రస్తుతం వస్తున్న నూతన విధానాలను అవలంభించడం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవడం, దిగుబడులను పెంచుకోవచ్చని మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిఈడీఏ విశాఖపట్నం డైరెక్టర్ ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ చెరువుల్లో విభిన్న జాతుల పెంపకంపై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వినియోగం చేసుకోవాలని విభిన్న జాతుల పెంపకంపై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాక్సా కోఆర్డినేటర్ బాలాజీ, మత్స్యశాఖ సహాయ సంచాలకులు సంతోష్, అధికారులు, రైతులు, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## శ్రీవెంకటసాయి కళాశాలలో 'నేటి సమాజంలో పోలీస్ పాత్ర'పై విద్యార్థులకు అవగాహన

కొత్తూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామ పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో గల శ్రీ వెంకటసాయి జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మంగళవారం ఆధునిక సమాజంలో పోలీస్‌పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీసులు వివిధ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను ఘనంగా చేపడుతున్న సంగతి అందరికీ తెల్సిందే. ఈ మేరకు మంగళవారం నేతాజీ నగర్ కాలనీలోని శ్రీ వెంకటసాయి జూనియర్ కళాశాల విద్యార్థులతో జరిగిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ చట్టాలు, వాటి అమలు విధానం తదితర అంశాలపై విద్యార్థులకు కొత్తూరు స్టేషన్ ఎఎస్సై బి.గోవిందరావు, హెడ్ కానిస్టేబుల్ కె.ధర్మారావులు పూర్తి స్థాయి సమాచారం అందిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎస్సై బి.గోవిందరావు, హెడ్ కానిస్టేబుల్ కె.ధర్మారావులతో పాటు సుమారు 80మంది ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## భావనపాడు తీరాన్ని పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్



సంతబొమ్మాళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం భావనపాడు తీర ప్రాంతాన్ని బెంగుళూరుకు చెందిన కేంద్ర ప్రభుత్వ తీర ప్రాంత ఇంజనీర్ సంస్థ (సిఐసిఈఎఫ్) డిప్యూటీ డైరెక్టర్ ఎం.బి.బెలియప్ప మంగళవారం పరిశీలించారు. మత్స్యకారుల బోటులో ప్రయాణించి ఫిషింగ్ హార్బర్ ప్రతిపాదిత స్థలాన్ని సముద్ర ముఖద్వారా వద్ద మేటలు వేసిన ఇసుక దిబ్బలను, ముఖద్వారానికి ఇరువైపులా ఉన్న క్రిక్ వాల్‌ను పరిశీలించారు. త్వరలోనే భావనాపడు జెట్టికి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. మత్స్యశాఖ జేడి పివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాధ్యసాధ్యాలపై పరిశీలనకు బెంగుళూరు నుంచి సిఐసిఈఎఫ్ సంస్థ వచ్చిందని అన్నారు. అంతకు ముందు మత్స్యకార నాయకులు మాట్లాడుతూ సముద్ర ముఖ ద్వారం వద్ద ఇసుక మేటలు వేయడం వల్ల వేట నిషేదిత కాలం నుంచి ఇప్పటి వరకు వేట సాగక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. వెంటనే ఇసుక మేటలు తొలగించి సమస్య పరిష్కరించాలని, మత్స్యకారులకు శాశ్వతంగా జీవనోపాధి దొరికే ఫిషింగ్ హార్బర్ నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి సత్యనారాయణ, టెక్కలి ఎఫ్‌డిఓ ధర్మరాజుపాత్రో, స్థానిక సర్పంచ్ బుద్దా మోహన్‌రెడ్డి, మత్స్యకార సొసైటీ సంఘ అధ్యక్షుడు గొరకల ఆదినారాయణ, మత్స్యకార నాయకులు సైన గురువులు, కారాడ పోతయ్య, కారాడ చిన్నబాబు, కారాడ మురళి, తులసీదాస్, అడ్ల రాజేష్, సూరాడ రాజారావు, అప్పాజీ తదితరులు ఉన్నారు.

## మై స్కూల్ మూ ఫ్రెండ్ కార్యక్రమంలో ఎంపీడీఓ

సీతంపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త

హడ్డుబంగి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన హైస్కూల్ మై ఫ్రెండ్ కార్యక్రమంలో పాఠశాల దత్తత అధికారైన ఎంపీడీఓ గీతాంజలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఆదర్శవంతంగా ఉండటానికి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వాటికి ఆదర్శవంతమైన వ్యక్తుల యొక్క పేర్లు పెట్టి పిల్లలను ఆదర్శంగా ఉండాలని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఉమావాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో తరచూ మంచినీటి సమస్య!

### కనీసం సమాచారం ఇవ్వని మున్సిపల్ అధికారులు

రాజాం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ప్రతిరోజు పంపిణీ చేసే మంచినీటి సరఫరాకు అంతరాయం వాటిల్లుతుంది. ఏదో ఒక సమస్యతో ప్రతిరోజు మంచినీటి సరఫరా జరగడం లేదు. దీనికి తోడు ప్రతిరోజు మంచినీటి సరఫరా జరుగుతుందో, జరగదో తెలియని పరిస్థితిలో స్థానికులు ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. కనీసం మున్సిపల్ అధికారులు సమాచారం కూడా ఇవ్వకపోవడంతో అధికారులు తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. అలాగే సమస్య తీరిన వెంటనే ఈను సరఫరా చేస్తే ఆ నీరు బురదతో వస్తుండడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించకపోవడం అయోమయానికి గురి చేస్తుందని స్థానికులు మున్సిపల్ తీరుపై మండిపడుతున్నారు.

## కర్లెమ్మ ఆర్ ఆర్ కాలనీ క్షేత్రసహాయకుడు మిన్నారావుకు అదనపు బాధ్యతలు



కొత్తూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త

జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు (డ్వామా పీడీ) ఆదేశాల మేరకు కొత్తూరు మండలం పారాపురం ఉపాధిహామీ క్షేత్రసహాయకునిగా కర్లెమ్మ ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన క్షేత్ర సహాయకుడు గుల్లపాటి మిన్నారావుకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి వి.నీరజ తెలిపారు. ఇదే విషయమై జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు (డ్వామా పీడీ) కార్యాలయం నుంచి కొత్తూరు మండల పరిషత్ కార్యాలయానికి మౌఖిక ఆదేశాలు అందినట్లు తెలిసింది. గత కొంత కాలంగా పారాపురం ఉపాధిహామీ క్షేత్రసహాయకులు పోస్ట్ 'డి' గ్రేడ్ అయి ఖాళీగా ఉన్న సంగతి పాఠకులకు తెల్సిందే. కావున 2025-26 ప్లానింగ్, వంద రోజుల ఆక్షన్ ప్లానింగ్, సోప్ పిట్స్, వేతనదారులకు పని కల్పించుట కొరకు కర్లెమ్మ ఆర్అండ్ఆర్ కాలనీ క్షేత్రసహాయకులు గుల్లపాటి మిన్నారావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

30-10pg10.qxd:30-10pg10.qxd 1/1/02 6:40 AM Page 1



ఆట





## మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ..
# భారత్ జట్టు ఖరారు
### మలేసియాతో 11న తొలి మ్యాచ్

**ఢిల్లీ:** భారత్ వేదికగా జరగనున్న మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ హాకీ జట్టు ఖరారైంది. నవంబరు 11వ తేదీ నుండి 20వ తేదీ వరకూ బీహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియం వేదికగా ఈ ఛాంపియన్స్ టోర్నమెంట్ జరగనుంది. నవంబరు 11వ తేదీన భారత్ జట్టు తమ తొలి మ్యాచ్‌లో మలేషియాతో తలపడనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి హాకీ ఇండియా భారత్ మహిళల జట్టును ప్రకటించింది. సలీమా టెటే నాయకత్వంలో 18 మంది సభ్యులతో కూడిన జట్టును ఆసియా సమరానికి ఎంపిక చేసింది. నవనీత్ కర్ డిప్యూటీగా వ్యవహరించనున్నారు. గోల్ కీపర్లుగా సవిత, బిచు దేవి ఖరీబామ్ ఎంపికయ్యారు. గత ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా అవతరించిన భారత్, భారీ అంచనాలతో బరిలోకి దిగనుంది. ఒలింపిక్ రజత పతక విజేతలైన చైనా, జపాన్, కొరియా, మలేషియా, థాయ్‌లాండ్ జట్ల నుండి భారత్ మహిళా జట్టు గట్టి పోటీని ఎదుర్కోనుంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ హాకీ జట్టులో మిడ్ ఫీల్డర్లుగా సలీమా టెటే (కెప్టెన్), నేహా, షర్మిలా దేవి, మనీషా చౌహాన్, సునేలితా టోప్పో, లాల్ రెమ్సియామి, గోల్ కీపర్లుగా సవిత, బిచ్చు దేవి ఖరీబామ్, డిఫెండర్లుగా ఉదిత, జ్యోతి, వైష్ణవి విఠల్ ఫాల్కే, సుశీల చాను పుఖ్రంబం, ఇషికా చౌదరి, ఫార్వర్డ్లుగా నవనీత్ కౌర్, ప్రీతి దూబే, సంగీత కుమారి, దీపిక, బ్యూటీ డంగ్‌డంగ్ వ్యవహరించనున్నారు.



## వరల్డ్ టెన్నిస్‌లో ముగిసిన
# మనిక పోరాటం

**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) ఛాంపియన్స్ టోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. ఫ్రాన్స్‌లోని మాంటెపెరియర్‌లో జరిగిన ఈ ఛాంపియన్స్ టోర్నీలో భారత్ స్టార్ ప్యాడ్లర్ మనిక బత్రా పోరాటం క్వార్టర్స్‌లోనే బ్రేక్ పడింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో మనిక 8-11, 8-11, 10-12తో చైనాకు చెందిన క్వియాన్ టియాన్యి చేతిలో అపజయం పాలైంది. 25 నిముషాల్లోనే ముగిసిన ఈ పోరులో టియాన్యి జోరు ముందు మనికా నిలువలేకపోయింది. ఈ టోర్నీలో క్వార్టర్స్ చేసిన తొలి భారత్ ప్యాడ్లర్‌గా రికార్డుల కెక్కిన ఆమె ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ 14వ ర్యాంకర్, రొమేనియాకు చెందిన బెర్నాడట్టెను ఓడించినా కీలక మ్యాచ్‌లో మనిక ఓటమి పాలైంది.





# దక్షిణాఫ్రికాతో భారత్ మరో పోరు
### నవంబరు 8 నుండి టి- 20 సిరీస్

**ఢిల్లీ:** ప్రస్తుతం న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఆడుతున్న టీమిండియా ఆ తర్వాత దక్షిణాఫ్రికాతో మరో పోరుకు సిద్ధమవుతోంది. తొలుత నవంబరు 8వ తేదీ నుండి 15 వరకూ భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య 4 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. దర్బన్, గెకెబెర్హా సెంచూరియన్, జోహన్నెస్‌బర్గ్ నాలుగు ఆఫ్రికన్ నగరాల్లో ఈ మ్యాచ్‌లు జరగుతాయి. ఈ మ్యాచ్‌లన్నీ రాత్రి 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. రాత్రి 9 గంటలకు టాస్ జరగనుంది. ఇరు జట్ల మధ్య సిరీస్‌లో మొదటి మ్యాచ్ 8వ తేదీన ప్రారంభం కానుంది. మొదటి టి20 మ్యాచ్ నవంబరు 8వ తేదీన దర్బన్ స్టేడియంలోను, రెండో టీ20 10వ తేదీన గెకెబెర్హా స్టేడియంలోను, 3వ టీ20 మ్యాచ్ 13వ తేదీన సూపర్ స్పోర్ట్ పార్క్, సెంచూరియన్ మైదానంలోను, నాలుగో టి20 మ్యాచ్ 15న జోహన్నెస్‌బర్గ్‌నూ జరుగుతాయి. దక్షిణాఫ్రికాతో తలపడే టీమిండియా జట్లును భారత్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో సూర్యకుమార్‌యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెటన కీపర్), రింకు సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్) హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, వైశాఖ్ విజయకుమార్, అవేశ్ ఖాన్, యష్‌దయాల్ ఉన్నారు. దక్షిణాఫ్రికాతో టీ20 తర్వాత మరోసారి ఆస్ట్రేలియా టూరుకు సన్నాహాలు ప్రారంభించనుంది.



## ఎటిపి ఫైనల్స్‌కు బోపన్న

**ఢిల్లీ:** భారత్ స్టార్ టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న ప్రతిష్టాత్మక అసోసియేషన్ ఆఫ్‌టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ)ఫైనల్స్‌కు అర్హతసాధించాడు. దాంతో ఈ టోర్నీలో ఆడుతున్న నాలుగో భారతీయుడిగా బపన్న రికార్డు సృష్టించాడు. డబుల్స్ భాగస్వామి, ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి బోపన్న ఈ ఏడాది చివర్లో ఏటీపీ ఫైనల్స్ బరిలోకి దిగనున్నాడు. రొలెక్స్ పారిస్ మాస్టర్స్ టోర్నీ నుండి నాథనీల్ లామ్మన్స్-జాక్సన్ విత్రోల జోడీ నిష్క్రమించడంతో బోపన్న ద్వయానికి అవకాశం వచ్చింది. గత ఏడాది ఏటీపీ సెమీ ఫైనల్స్‌లోనే ఇంటిదారి పట్టిన బోపన్న-ఎబ్డెన్ జంట ఈసారి టైటిల్ సాధించాలనే పట్టుదలతో ఉంది. నవంబరు 10న ఇటలీ వేదికగా ఏటీపీ ఫైనల్స్ ప్రారంభం కానున్నాయి. 8 రోజుల పాటు సాగే ఈ టోర్నీలో బోపన్న జోడీ ఎలైట్ గ్రూప్‌లో ఉంది. ఈ ఏడాది బోపన్న-ఎబ్డెన్‌లు ఆస్ట్రేలియా ఓపెన్ డబుల్స్ టైటిల్ కొల్లగొట్టారు. అంతే కాకుండా వరల్డ్ నంబర్ 1 ర్యాంక్ కూడా ఈ జోడీ సొంతమైంది.

# ఈ స్టార్ ప్లేయర్లే టార్గెట్



## వదులుకునేందుకు ఇష్టపడని ఫ్రాంచైజీలు
## రిటైనర్ల జాబితాలకు 36 గంటలే గడువు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో మెగా వేలం జరగనుంది. వచ్చే నెలలో ఆటగాళ్ల వేలం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వేలానికి ముందు రిటైన్షన్స్‌కు సమయం దగ్గరపడింది. ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటలకు వరకూ అన్ని ఫ్రాంచైజీలు వాళ్లున అట్టిపెట్టుకునే ప్లేయర్‌రిటైనర్ల జాబితాలను సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో దాదాపు అన్ని జట్లు రిటెన్షన్స్‌పై ఓ స్పష్టతకు వచ్చాయి. ఇప్పటికే రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను కూడా సిద్ధం చేసుకున్నాయి. ఇదే సమయంలో పలువురు స్టార్ ప్లేయర్లను వదులుకునేందుకు వివిధ ఫ్రాంచైజీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. మరోపక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం మాత్రమే కాదు, ఈ రిటైన్షన్ కూడా లైవ్‌లో ప్రసారం కానున్నాయి. రిటెన్షన్ పేరిట ఐపీఎల్ నిర్వహకులు స్పెషల్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అన్ని జట్లు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను లైవ్‌లో చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశాన్ని ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు కల్పించనున్నారు. కాగా ఆయా ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకునే ప్లేయర్ల జాబితాలు ఈవిధంగా ఉన్నాయి. ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ జాబితాలో రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యను రిటైన్ చేసుకోనుంది. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ రిటైన్ జాబితాలో రవీంద్ర జడేజా, రుతురాజ్ గైక్వాడ్, శివం దూబే, ఎంఎస్ ధోనీ, డెవాన్ కాన్వే, మతీషా పతిరన, సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ రిటైన్ చేసుకునే జాబితాలో హెన్రిచ్ క్లాసెన్, పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్‌రెడ్డి, రాయల్స్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ రిటైన్ జాబితాలో విరాల్ కోహ్లి, మహ్మద్ సిరాజ్, కోల్‌కత్తా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ రిటైన్ ప్లేయర్ల జాబితాలో రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, హర్షిత్ రానా, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ జాబితాలో రిటైన్షన్స్ కింద సంజూ శాంసన్, యశస్వీ జైస్వాల్, రియాన్ పరాగ్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రిటైనర్ల లిస్ట్‌లో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అభిషేక్ పోరెల్, గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ జాబితాలో శుభమన్‌గిల్, రషీద్‌ఖాన్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ సిద్ధం చేసిన ఆటగాళ్ల రిటైనర్ల జాబితాలో శశాంక్ సింగ్, అశుతోష్ శర్మ ఉన్నారు.

# వాణిజ్యం

# ఐఫోన్ల ఎగుమతుల్లో భారత్ దూకుడు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** భారత్‌లో ఆపిల్ ఐఫోన్ల తయారీ కేంద్రం వేగంగా ఎదుగుతోంది. ఈ యేడాది తొలి ఆరు నెలల్లో దాదాపు 6 బిలియన్ డాలర్లు అంటే రూ.50వేల కోట్లకుపైగా విలువైన ఐఫోన్లను ఎగుమతి చేసినట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. మొత్తంగా 2024 ఆర్థిక సంవత్సరంలో ఈ ఎగుమతులు దాదాపు 10బిలియన్ డాలర్లను దాటేయొచ్చని అంచనా. గతేడాది విక్రయాలతో పోలిస్తే ఇది మూడోవంతు వృద్ధి సాధించినట్లే. స్థానిక సబ్సిడీలు, నైపుణ్యం ఉన్న ఉద్యోగులను వినియోగించుకొని ఆపిల్ భారత్‌లో ఐఫోన్ల తయారీ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తోంది. ఇటీవలకాలంలో అమెరికా-చైనా మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దీంతో బీజింగ్‌పై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలన్న ఐఫోన్ లక్ష్యాలను సాధించడంలో న్యూఢిల్లీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే ఆపిల్‌కు ప్రధాన సరఫరాదారులుగా ఉన్న ఫాక్స్‌కాన్, పెగట్రాన్ సంస్థలు టాటా ఎలక్ట్రానిక్స్‌తో జట్టు కట్టాయి. ఫాక్స్‌కాన్ చెన్నై శివార్లలో అసెంబ్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ఇక కర్ణాటకలోని టాటా గ్రూప్ ఫ్యాక్టరీ నుంచి ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యలో 1.7 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను ఎగుమతి చేశారు. ఈ ఫ్యాక్టరీని విస్ట్రాన్ నుంచి టాటాలు కొనుగోలు చేశారు. భారత్ నుంచి అమెరికాకు అత్యధికంగా ఎగుమతి అయ్యే రెండో సరకుగా ఐఫోన్ నిలిచింది. తొలి ఐదు నెలల్లో వీటి విలువ 2.88 బిలియన్ డాలర్లని ఫెడరల్ ట్రేడ్ మినిస్ట్రీ డేటా చెబుతోంది. మరోవైపు భారత్ మార్కెట్లో మాత్రం ఆపిల్ ఫోన్లు 7శాతం వాటాను మాత్రమే దక్కించుకుంది. ఇక్కడ కొత్తగా రిటైల్ స్టోర్లను ప్రారంభించింది.



తొలి స్టోర్‌ను న్యూఢిల్లీలో ఆ సంస్థ ఇసిఒ టిమ్‌కుక్ స్వయంగా ప్రారంభించారు. భారత్‌లో ఐఫోన్ల విక్రయాలు 2030 నాటికి 33 బిలియన్ డాలర్లకు చేరొచ్చని కూడా అంచనా వేసింది. భారత్‌లో ఆపిల్ వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొంది.

# ఫైనాన్షియల్ యాప్‌లో రూ.10కే డిజిటల్ గోల్డ్




**ముంబై, అక్టోబరు 29:** జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన జియో పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఆన్‌లైన్ పేమెంట్స్ అగ్రిగేటర్‌గా కొనసాగేందుకు ఆర్‌బిఐ నుంచి అనుమతి లభించింది. ఈ విషయాన్ని కంపెనీ మంగళవారం స్టాక్ ఎక్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది. అక్టోబరు 28 నుంచి సర్టిఫికేషన్ చెల్లుబాటు అవుతుందని కంపెనీ పేర్కొంది. ఈ నేపథ్యంలో జియో ఫైనాన్షియల్ షేరు మంగళవారం రాణించింది. ఎన్‌ఎస్‌ఇలో స్వల్పంగాలాభపడి రూ.323 వద్ద కొనసాగింది. మరోవైపు దన్‌తేరస్ సందర్భంగా జియో ఫైనాన్షియల్ సంస్థ కొత్త సేవలకు శ్రీకారం చుట్టింది. జియో ఫైనాన్షియల్ యాప్ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేసేందుకు స్మార్ట్ గోల్డ్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. తమ యాప్ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేయొచ్చని తెలిపింది. రూ.10 నుంచి పెట్టుబడి పెట్టొచ్చని పేర్కొంది. కావాలంటే డిజిటల్ గోల్డ్‌ను క్యాష్ రూపంలో గానీ, ఫిజికల్ గోల్డ్‌లోనూ పొందొచ్చని తెలిపింది. జియో ఫైనాన్షియల్, బ్లాక్‌రాక్ కలిసి రెండుజాయింట్ వెంచర్ కంపెనీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాయి. జియో బ్లాక్‌రాక్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, జియో బ్లాక్‌రాక్ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటు చేశాయి. ఈ మేరకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి సర్టిఫికెట్ అందుకున్నట్లు ఇరు కంపెనీలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి మ్యూచువల్ ఫండ్ కార్య కలాపాలను త్వరలో ప్రారంభించనున్నాయి.




# సుజ్లాన్ ఎనర్జీ నికర లాభం 96% వృద్ధి

**ముంబై, అక్టోబరు 29:** సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ తన రెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈక్రమంలో సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 96శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఫలితాల ప్రకటన తర్వాత ఇంట్రాడేలో కంపెనీ షేర్లు దాదాపు 4 శాతం పెరుగుదలను నమోదుచేశాయి. జులై-సెప్టెంబరు మధ్య త్రైమాసిక కాలంలో కంపెనీ లాభం రూ.200.20 కోట్లకు చేరుకుంది. అలాగే సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.2092.99 కోట్లుగా ఉంది. గడచిన యేడాది ఇదే త్రైమాసిక కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.102.29 కోట్లుగా ఉన్న విషయం విదితమే. అలాగే గత యేడాది ఆదాయం రూ.417.21 కోట్లుగా ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన కంపెనీ లాభాల్లో దాదాపు 96శాతంవృద్ధిని సాధించడంతో పాటు ఆదాయం 47.68 శాతం పెరగడంపై ఇన్వెస్టర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే త్రైమాసిక ప్రాతిపదికన మాత్రం కంపెనీ నికర లాభం త్రైమాసికంలో పోలిస్తే 34శాతం క్షీణతను చూసింది. ఇక కంపెనీ మంచి ఆర్డర్ పైప్ లైన్ కలిగి ఉండడం భవిష్యత్తు గ్రోత్‌పై ఆశావాదాన్ని క్రియేట్ చేస్తోంది. రెండవ త్రైమాసికంలో సుజ్లాన్ ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్‌టిపిసి సబ్సిడరీ కంపెనీ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీతో 1166 ఎండబ్ల్యూ విండ్ ఎనర్జీ ప్రాజెక్ట్‌పై సంతకం చేసింది. వాస్తవానికి దేశంలో జరిగిన విండ్ ఎనర్జీ డీల్స్‌లో ఇది అతిపెద్దది కావడంవిశేషం. ఈఒప్పందంలో ఎన్‌టిపిసి రెన్యూవబుల్ ఎనర్జీ కోసం 2 ప్రాజెక్టులు, ఇండియన్ ఆయిల్ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కోసం ఒక ప్రాజెక్ట్ ఉన్నాయి.

# ఎన్‌టిపిసి గ్రీన్ ఐపిఒకు సెబి ఓకే




**ముంబై, అక్టోబరు 29:** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు మార్గం సుగమమైంది. ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.10వేల కోట్లు సమీకరిం చాలనే లక్ష్యంతో ఐపిఒకు రానుంది. ఐపిఒ కోసం సెబీకి ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఈ యేడాది సెప్టెంబరు 18న దరఖాస్తు చేసుకోగా, తాజాగా ఆమోదం లభించింది. ఈ ఐపిఒ ద్వారా రూ.10 ముఖ విలువ కలిగిన కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలు స్తోంది. సబ్‌స్క్రిప్షన్‌లో ఉద్యోగులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని కంపెనీ తెలిపింది. రిజర్వేషన్ పోర్షన్‌లో భాగంగా అర్హులైన ఉద్యోగులకు డిస్కౌంట్ అందిస్తున్నట్లు పేర్కొంది. ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీలో షేర్ హోల్డర్ల కోటా ఉందని వెల్లడించింది. ఎవరి వద్ద అయితే ఎన్‌టిపిసి షేర్లు ఉంటాయో వాళ్లు ఈ కోటా ద్వారా ఐపిఒకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపిఒ ద్వారా వచ్చిన మొత్తంలో రూ.7,500 కోట్లను అనుబంధ సంస్థకు, రుణాలను చెల్లించడానికి కొంత మొత్తాన్ని, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం మిగిలిన డబ్బును ఉపయోగించనుంది. మొత్తం రూ.10 వేల కోట్లు సమీకరించాలకుంటున్న ఈ ఐపిఒ నవంబరు మొదటి వారంలో రానున్నట్లు తెలిసింది. అయితే ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ఎప్పుడు ప్రారంభం కానుందనే విషయాన్ని సంస్థ ఇంకా వెల్లడించలేదు. ఎన్‌టి పిసి గ్రీన్‌ఎనర్జీ, అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ప్రభుత్వ రంగ సంస్థ. జూన్‌లో ముగిసిన త్రైమాసికంలో సంస్థ కార్య కలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ.578.44 కోట్లుగాఉంది. ఐడిబిఐ కేపిటల్‌మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా ఉన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 29:** దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. కొనుగోళ్ల అండతో లాభాల బాటపట్టాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 363 పాయింట్లు లాభపడి 80,369 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా 127 పాయింట్లు పెరిగి 24,466 పాయింట్ల వద్ద నిలిచింది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రాఅండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడాయిల్ బ్యారెల్‌ధర 71.95 డాలర్ల వద్దట్రేడయింది.




# క్షీణించిన మారుతి సుజుకీ లాభం

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** దేశీయ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకీ త్రైమాసిక ఫలితాల్లో లాభాల్లో క్షీణత నమోదు చేసుకుంది. సెప్టెంబరుతో ముగిసిన రెండవ త్రైమాసికంలో రూ.3,102 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.3,786 కోట్లతో పోలిస్తే 18శాతం క్షీణించింది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం రూ.37,339 కోట్ల నుంచి రూ.37,449 కోట్లకు పెరిగిందని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో మొత్తం విక్రయాలు 5,41,550 యూనిట్లకుచేరాయి. ఇక దేశీయ విక్రయాలు 4,63834 యూనిట్లకు, ఎగుమతులు 77,716 యూనిట్లకు చేరాయని పేర్కొంది. దేశీయ విక్రయాలు తగ్గుముఖం పట్టగా, ఎగుమతుల్లో మాత్రం 12.1 శాతం వృద్ధి నమోదైంది. ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేర్లు 6శాతం మేర క్షీణించాయి. ప్రస్తుతం 2.62 శాతం క్షీణించి రూ.11,184 వద్ద ట్రేడయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.